PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 332 | విజయవాడ, శుక్రవారం 4 జులై 2025 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 4 July 2025 | Rs

వారెవ్వా.. శుభ్‌మన్

- ఇంగ్లండ్ గడ్డపై డబుల్ సెంచరీ కొట్టిన తొలి కెప్టెన్
- ఇండియా తొలి ఇన్నింగ్స్ 587 ఆలౌట్

10

పట్టిసీమ ఎత్తిపోతల పథకం మోటారును ఆన్ చేస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

సాగునీటికి ప్రాధాన్యం : మంత్రి నిమ్మల

2

- పట్టిసీమ, పురుషోత్తపట్నం, తాడిపూడి నుండి నీటి విడుదల

మహోద్యమంగా సార్వత్రిక సమ్మె

- శ్రమజీవుల పోరాట చరిత్రలో జులై 9 నిలవాలి
- సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ పిలుపు
- ఘజియాబాద్ పారిశ్రామిక వాడలో సమ్మె ప్రచారం

ఘజియాబాద్ : దేశవ్యాప్తంగా ఈ నెల 9న చేపట్టబోయే సార్వత్రిక సమ్మె మహోద్యమంగా నిర్వహించాలని శ్రమజీవులకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రధానకార్యదర్శి ఎంఎ బేబీ పిలుపునిచ్చారు. కార్మిక, కర్షక పోరాటాల చరిత్రలో 2025 జులై 9 నిలిచేలా సమ్మెను దిగ్విజయం చేయాలని ఆయన కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, వివిధ రాష్ట్రాల్లోని బిజెపి, దాని భాగస్వామ్యపక్షాల ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, కార్మిక, కర్షక హక్కుల అణిచివేత చర్యలను ప్రతిఘటించాలని పిలుపునిస్తూ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా సార్వత్రిక సమ్మెకు సన్నద్ధత అవుతున్న తరుణంలో వారికి సంఘీభావంగా వామపక్షాలు వివిధ రూపాల్లో సమ్మె ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లోని ఒక పారిశ్రామిక వాడలో నిర్వహించిన ఫ్యాక్టరీ గేటు మీటింగ్‌లో సిపిఎం ప్రధానకార్యదర్శి ఎంఎ బేబీ పాల్గొన్నారు. అనంతరం సిపిఎం ఘజియాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు బ్రిజేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సభకు పరిసర ప్రాంతాల నుంచి మహిళా కార్మికులు సైతం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎంఎ బేబీతో పాటు పొలిట్‌బ్యూరో సభ్యులు అరుణ్ కుమార్, ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి అనురాగ్ సక్సేనా తదితరులు ప్రసంగించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే దేశంలోని కార్మికవర్గం మొత్తం బానిసత్వంలో కూరుకుపోతుందని ఎంఎ బేబీ ఆందోళన వ్యక్తం చేశారు.మోడీ సర్కార్ అండదండలతో క్రోనీ కేపటలిస్టులు శ్రమదోపిడిని మరింత తీవ్రతరం చేస్తారని తెలిపారు. రోజుకు 8 గంటలు మాత్రమే పనిచేస్తామంటూ దానిని ఒక హక్కుగా ప్రపంచ ప్రజలకు అందించిన చికాగో కార్మికుల ప్రాణత్యాగాలను ఈ సందర్భంగా బేబీ గుర్తు చేశారు. అలాగే శ్రామిక వర్గం పోరాటాలకు మద్దతుగా తన కళను అంకింతం చేసి వీధి నాటకాన్ని ప్రదర్శిస్తూనే పాలకుల తూటాలకు బలైపోయిన ప్రజా కళాకారుడు సఫ్దర్ హష్మీ, నాటి ఘటనలోనే మరణించిన కార్మిక నేత రామ్ బహదూర్ త్యాగాలను ఆయన స్మరించుకున్నారు. ఘజియాబాద్ సైట్ 4లో జరిగిన ఈ సమావేశానికి వివిధ ఫ్యాక్టరీల నుంచి వందలాది కార్మికులు హాజరయ్యారు. ఈ సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఉధృత పోరాటం నిర్వహించాలన్నారు. శ్రమజీవుల పక్షాన పోరునౌకగా ఉన్న పార్టీ యంత్రాంగం మొత్తం వీధుల్లోకి వచ్చి పోరాడాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. సంపదసృష్టిలో పెట్టుబడిదారుల భాగస్వామ్యాన్నే చూస్తున్న ప్రధాని మోడీకి సార్వత్రిక సమ్మె కనువిప్పు కలిగించాలని పిలుపునిచ్చారు.

ఘజియాబాద్ వద్ద ఫ్యాక్టరీ గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ

'పోలవరం' నిర్వాసితుల్లో వరద భయం!

- గోదావరికి పెరుగుతున్న వరద పోటు
- కొండలు, గుట్టలపై రోజులు గడపాల్సిందేనా?

5

నేటి ధర్నా యథాతథం

- సమ్మె ఆగదు
- నిర్దిష్టమైన జీతం ప్రకటిస్తేనే పునరాలోచన
- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

6

పురిటి బిడ్డల పాలిట ప్రాణ సంకటం

- పెను ముప్పుగా వాయు కాలుష్యం
- తక్కువ బరువుతో 17%, నెలలు నిండకుండానే 13 శాతం పిల్లల జననం
- ఐఐటి-ఢిల్లీ, అంతర్జాతీయ జనగణన శాస్త్ర సంస్థ అధ్యయనంలో వెల్లడి

6

మామిడి రైతులను ఆదుకుంటాం

- పల్ప్ కంపెనీల సిండికేట్‌ను సరిచేస్తాం
- 'బనకచర్ల'తో తెలంగాణకు ఎలాంటి నష్టమూ లేదు
- మీడియాతో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

మామిడి రైతులను ఆదుకుంటామని, పల్ప్ కంపెనీల సిండికేట్‌ను సరిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా రెండో రోజు శాంతిపురంలో మీడియాతో ఆయన మాట్లాడారు. ఈసారి మామిడి దిగుబడి బాగా వచ్చిందన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో సమస్య ఏర్పడిందని తెలిపారు. పండించిన పంటకు విలువ జోడింపు, ఫుడ్ ప్రాసెసింగ్ చేయాల్సి ఉందన్నారు. పల్ప్ కంపెనీలు సిండికేట్ అయ్యాయని అంటున్నారని, దీన్ని సరిజేస్తామని తెలిపారు. శవ రాజకీయాలు చేసిన వారు ఇప్పుడు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారని విమర్శించారు. మామిడి రైతులకు మాపై నమ్మకం ఉందన్నారు. బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టంలేదని తెలిపారు. తెలంగాణలో చాలా ప్రాజెక్టుకు తానే శంకుస్థాపనలు చేశానని, గోదావరిలో నీళ్ల ఎగువన ఉన్న రాష్ట్రాలు, దిగువన ఉన్న రాష్ట్రాలు వినియోగించుకోవచ్చని తెలిపారు. గోదావరిపై తెలంగాణ కట్టిన ప్రాజెక్టులను తాను వ్యతిరేకరిం చలేదని తెలిపారు. ఏడుగురు పిల్లలున్న వారికీ తల్లికి వందనం పథకం అమలు చేశామని తెలిపారు. సామాజిక పింఛన్లు 64 లక్షల మందికి ఇస్తున్నామన్నారు. ప్రజల నుంచి వస్తోన్న ఫిర్యాదుల్లో 80 శాతం భూవివాదాలకు సంబంధించినవే ఉంటున్నాయన్నారు. బ్లాక్ చెయిన్ విధానం ద్వారా భూ సమస్యలను సరిచేస్తామని తెలిపారు.

చిల్లిగవ్వ ఇవ్వని వారు 'పి-4'ని విమర్శిస్తున్నారు

చిల్లిగవ్వ ఇవ్వని వారు 'పి-4' విధానాన్ని విమర్శిస్తున్నారని, పేదలను ఆదుకునేందుకు మార్గదర్శకులను అన్వేషిస్తుంటే ఆరోపణలు చేస్తున్నారని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ వనరులను దోచుకోవడం తప్ప చిల్లిగవ్వ ఖర్చు పెట్టని వాళ్ల రాజకీయాలు చేస్తున్నారని విమర్శిం చారు. గతంలో జన్మభూమికి పిలుపునిచ్చానని, ఇప్పుడు పి-4 కార్యక్రమాన్ని చేపట్టానని అన్నారు. కుప్పం నియోజకవర్గంలోని తిమ్మరాజుపల్లి గ్రామ పేదలను పి-4 ద్వారా ఆదుకుంటామని ఓ కుటుంబం ముందుకొచ్చిందన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో అతిపెద్ద సవాలు ఆరోగ్యమేనని, కుప్పంలో టాటా భాగస్వామ్యంతో డిజి నెర్వ్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. నెలరోజుల పాటు ఇంటింటికీ టిడిపి కార్యక్రమం జరుగుతుందని, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తారని తెలిపారు. లోటుపాట్లు ఉంటే తెలుసుకుంటారన్నారు. ఈ సమావేశం అనంతరం రైతులు, పల్ప్, ప్రాసెసింగ్ ప్రతినిధులతో చంద్రబాబు సమావేశమయ్యారు.



యూనివర్సిటీల్లో ఆర్‌ఎస్‌ఎస్ పెత్తనం!

- యుజిసి ద్వారా రుద్దడానికి కేంద్రం ప్రయత్నం
- రాష్ట్రంలో విసిల నియామకాలకు కొర్రీలు
- పాత కమిటీల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసిన రాష్ట్రం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యను కాషాయీకరణ చేసేందుకు గట్టిగా ప్రయత్నం చేస్తోంది. రాష్ట్రప్రభుత్వాల ఆధ్వర్యంలో నడిచే యూనివర్సిటీల్లో ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం కలిగిన వ్యక్తులను నియమించాలని చూస్తోంది. ఇందులో భాగంగానే యూనివర్సిటీల్లోని ఉప కులపతుల(విసి) నియామించే అధికారాన్ని రాష్ట్రగవర్నర్లకు అప్పగించేందుకు వీలుగా చట్టాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తోంది. మరోవైపు యుజిసి ద్వారా కూడా ఈ ప్రయత్నాలను చేస్తోంది. ఇందులో భాగంగానే రాష్ట్రంలో గత ఆరు నెలల నుంచి 8 యూనివర్సిటీల విసిల నియామకాలు జరగకుండా అడ్డుకుంటున్నట్లు సమాచారం. విసి నియామకానికి రాష్ట్రప్రభుత్వం ముగ్గురితో కూడిన సెర్చ్ కమిటీని ఏర్పాటు చేయాలి. ఈ కమిటీలో రాష్ట్రప్రభుత్వం నుంచి ఒకరు, ఆయా యూనివర్సిటీ నుంచి ఒకరు, యుజిసి నుంచి మరోకరు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ విసి పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వారి అర్హతలు, తదితర అంశాలను పరిశీలించి ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఈ ఏడాది జనవరి 8వ తేదిన 17 యూనివర్సిటీల విసిల నియామకానికి సెర్చ్ కమిటీలను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసింది. వీటిల్లో 9 యూనివర్సిటీలకు విసిలను నియమిస్తూ ఫిబ్రవరి 18వ తేదిన రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇంకా 8 యూనివర్సిటీల్లో నియామకాలు పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం, యూనివర్శిటీ కలిసి ఎంపిక చేసిన వారికి యుజిసి అభ్యంతరం చెప్పడమే దీనికి కారణం. ఈ యూనివర్శిటీల్లో తమ భావజాలంతో ఉన్న వ్యక్తులనే నింపాలని బిజెపి భావిస్తున్నట్లు సమాచారం, దీంతో సెర్చ్ కమిటీల్లో ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఆరు నెలల నుంచి 8 విసిల నియామకం నిలిచిపోయింది. ఇదే విషయాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జూన్ 13వ తేదిన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. దీంతో పెండింగ్‌లో ఉన్న 8 యూనివర్సిటీల సెర్చ్ కమిటీలను రద్దు చేసిన రాష్ట్ర ప్రభుత్వం కొత్త కమిటీలను నియమించింది.

అనంతపురం జిల్లాలో ఉన్న శ్రీకృష్ణ దేవరాయ, విజయనగరంలో ఉన్న జెఎన్‌టియు గురజాడ, కుప్పంలోని ద్రవిడన్, గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలకు ఈ కమిటీలను ఏర్పాటు చేస్తూ ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరిలో యోగి వేమన యూనివర్సిటీకి ప్రభుత్వం విసిగా హైదరాబాద్ యూనివర్సిటీకి చెందిన సీనియర్ ప్రొఫెసర్ ఫణితి ప్రకాష్‌బాబును నియమించింది. ఆ పోస్టుకు అతను రాజీనామా చేశారు. యోగి వేమనతో పాటు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర, కడపలోని వైఎస్ఆర్ అగ్రికల్చర్, కర్నూలులోని ఉర్దూ యూనివర్సిటీ, ఒంగోలులోని ఆంధ్రకేసరిల సెర్చ్ కమిటీలను ప్రభుత్వం నియమించాల్సి ఉంది. ఈ ఫైల్ ప్రస్తుతం ముఖ్యమంత్రి కార్యాలయంలో ఉనట్లు సమాచారం.

వైద్య విద్యార్థుల అరెస్టు

విదేశాల్లో వైద్య విద్య పూర్తిచేసి వైద్యులుగా తిరిగి వచ్చిన తమకు శాశ్వత రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో ఆందోళన నిర్వహించిన వైద్య విద్యార్థులను, వారికి మద్దతుగా నిలిచిన విద్యార్థి నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

2

రచయిత శాంతినారాయణకు ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి - అనంతపురం

ప్రముఖ నవలా కథా రచయిత, కవి, కాలమిస్టు, సాహిత్య సేవకుడు డాక్టర్ శాంతి నారాయణకు ప్రతిభా పురస్కారం లభించింది. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం 2023వ సంవత్సరానికి నవలా, కథా విభాగంలో ఈ పురస్కారం ప్రకటించింది. ఈ సందర్భంగా డాక్టర్ శాంతి నారాయణకు పలు సాహితీ సంస్థలు శుభాకాంక్షలు తెలిపాయి. ఆయన దాదాపు 70 కథానికలు, నాలుగు నవలలు రచించారు. రెండు సంపుటాల కవిత్వం రాశారు. 'నాగలకట్ట సుద్దులు' అనే పేరుతో రెండు సంపుటాలు ప్రచురించారు. అనంతపురం జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. విమలాశాంతి సాహితీ సామాజిక సేవాసమితి ద్వారా రచయితలకు పురస్కారాలను, సీనియర్ రచయితలకు జీవిత సాఫల్య పురస్కారాలను ప్రదానం చేస్తున్నారు.

జల పంపిణీ మీరే చేసుకోండి

- రెండు రాష్ట్రాల సిఎంలకు కేంద్ర జలశక్తిశాఖ సూచన
- ఉద్దేశపూర్వక జాప్యానికే బనకచర్ల ఫైల్ వెనక్కి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రెండు రాష్ట్రాల మధ్య సాగుతున్న జల వివాదాన్ని ఇంకా సాగతీసేందుకే కేంద్రం పావులు కదుపుతోంది. ఇప్పటికే వివాదాస్పదంగా ఉన్న గోదావరి, కృష్ణా జలాల పంపిణీ విషయంలో కేంద్ర జలశక్తిశాఖ తాజాగా చేసిన సూచన అలా ఉంది. గోదావరి జలాల విషయంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుని పంపిణీ అంశంపై ఒక నిర్ణయానికి రావాలని జలశక్తి శాఖ ఉన్నతాధికారులు మౌఖికంగా సూచించినట్లు తెలిసింది. గోదావరిలో 75 శాతం గ్యారంటీ మీద నికర జలాలు, అదనంగా వచ్చే వరద జలాలు, వాటి వినియోగం, ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులపై పరస్పరం కూర్చుని ఒక అంగీకారానికి రావాలని, అలా వచ్చినట్లు నివేదిక ఇస్తే తాము స్పష్టమైన ప్రకటన చేస్తామని సిడబ్ల్యుసి రెండు రాష్ట్రాల ఇఎన్‌సిలకు లేఖ రాసిన సంగతి తెలిసిందే. గత రెండు రోజులుగా ఇదే అంశంపై రాష్ట్ర జలవనరులశాఖ అధికారులు తర్జన భర్జన పడుతున్నారు. బనకచర్లపై ఎపి ప్రభుత్వం ప్రతిపాదించిన ఫైలును తిప్పి పంపడం ద్వారా ఈ ప్రాజెక్టును కేంద్రం వివాదానికి కేంద్ర బిందువుగా మార్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సిడబ్ల్యుసికి మే నెలలో రాసిన లేఖకు కొనసాగింపుగా మరోలేఖ రాయాలని రాష్ట్ర అధికారులతో గురువారం జరిగిన సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది. పోలవరం బనకచర్ల ప్రాజెక్టులో పర్యావరణ అంశంపై క్లారిటీ ఇవ్వాలని, మిగులు జలాలపై సిడబ్ల్యుసితో తేల్చుకుని రావాలని పర్యావరణ ప్రభావ అంచనా కమిటీ రాష్ట్రానికి సూచిస్తూ మినిట్స్ కాపీని గతనెల 30వ తేదీన విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనిపై రెండు రోజులుగా తర్జన భర్జన పడుతున్న అధికారులు గురువారం కూడా వెలగపూడి సచివాలయంలో సమావేశమయ్యారు. సాంకేతికంగా నీటి పంపిణీ విషయం రెండు రాష్ట్రాల సిఎంలు కూర్చుని మాట్లాడాల్సిన అంశమని, ప్రస్తుతం వివాదం ముదురుపాకాన పడటంతో తీరేదిగా కనిపించడం లేదని జలవనరులశాఖ ఉన్నతాధికారి ఒకరు వ్యాఖ్యానించారు. తెలంగాణా సిఎం చేస్తున్న వాదనతో ఏకీభవించడం అంత తేలికైన విషయం కాదని, అదే అంశాలపై భేటీ అసాధ్యమని చెబుతున్నారు. గోదావరి జలాల్లో వాటాపై తెలంగాణా చెబుతున్న లెక్కలు సుమారు 968 టిఎంసిలకు సమానంగా ఉన్నాయని, ప్రస్తుతం వారు కట్టిన ప్రాజెక్టులకు నీటిని వాడుకోకపోవడంతో దిగువకు మిగులు జలాలు వస్తున్నాయని, రేపు వాటిని వినియోగించుకుంటే నీటి లభ్యత కష్టమవుతుందనీ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణాలో ఉన్న ప్రాజెక్టుల సామర్థ్యం, ప్రతిపాదించిన ప్రాజెక్టులు, కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు అమల్లోకి వస్తే రాష్ట్రానికి వచ్చే నీరు మరింత తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ఇలాంటి సమయంలో సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించాల్సిన కేంద్రం రెండు రాష్ట్రాలు తేల్చుకుని రావాలని సూచన చేయడం సరైనది కాదనే నిర్ణయం అధికారుల్లో వ్యక్తమవు తోంది. కేంద్రం ఇప్పటి వరకూ తెలంగాణాకు అనుకూలంగానే వ్యవహరిస్తోందని, ఇఐఎ నివేదిక రిటన్ చేసే సమయంలో చేసిన సూచనలను బట్టి అర్థమవుతోందనీ అధికారులు అంటున్నారు.కేంద్రం ఉద్దేశపూర్వకంగానే బనకచర్ల ఫైలును తిప్పి పంపిందనే అనుమానాలూ ప్రభుత్వంలో వ్యక్తమవుతున్నాయి.

త్వరలో సిఎంల భేటీ!

జల వివాదంపై కేంద్ర జలశక్తి శాఖ చేసిన సూచన మేరకు త్వరలో రెండు రాష్ట్రాల సిఎంలు కూర్చుని చర్చిస్తారని తెలిసింది. అయితే ఈ భేటీ వల్ల ప్రయోజనం వుందో లేదోకాని కేంద్రం సూచన మేరకు భేటీ జగరాల్సిందేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

కొల్లేరుకు శాశ్వత పరిష్కారం

- జిఓ 120 రద్దు
- 3వ కాంటూరుకు కుదింపు
- రౌండ్ టేబుల్‌లో వక్తల డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కొల్లేరు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, కొల్లేరును 3 వ కాంటూరుకు కుదించాలని, ప్రభుత్వం జారీ చేసిన జిఓ 120 రద్దు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతుల సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో కొల్లేరు సమస్యలపై గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలకు వినతి పత్రాలు ఇవ్వడం, కొల్లేరు ప్రజల సమస్యలపై దశలవారీ కార్యాచరణ సిద్ధం చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు అధ్యక్షత వహించారు, రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ పలు తీర్మానాలను ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించారు. జిఓ 120 రద్దు చేయాలని, కొల్లేరును 5 నుంచి 3వ కాంటూరుకు కుదించడం, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు, కొల్లేరు ప్రజలకు జీవనోపాధి కల్పించడం, 146 సొసైటీల పునరుద్ధరణ, 14,800 ఎకరాల జితాయితీ భూమి హక్కుదార్లకు అప్పగించాలని తీర్మానించారు. కొల్లేరు ప్రజల సమస్య శాశ్వతి పరిష్కారానికి చర్యలు, అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి, సుప్రీం కోర్టుకు అందించడం, కొల్లేరులో కలుస్తున్న పరిశ్రమల వ్యర్థాల కట్టడికి చర్యలు, ప్రతిపాదిత రెగ్యులేటర్లు నిర్మించడం, 3వ కాంటూరు పరిధిలో సరస్సు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలనే తీర్మానాలను ఆమోదించారు. కొల్లేరులో ఉన్న వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు పేదలకు పంచడం, అటవీ అధికారుల వేధింపులు, అవినీతి అరికట్టడం, 5వ కాంటూరుపైన కొల్లేరు ఆపరేషన్ పేరుతో ధ్వంసం చేసిన 9 వేల ఎకరాలను తిరిగి అప్పగించడం, ఉపాధి హామీ పథకంలో ఆ ప్రాంత ప్రజలకు పని కల్పించడం, ఆపరేషన్ కొల్లేరు సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చిన నష్టపరిహారం, ఉపాధి కల్పనను చేపట్టడం, కొల్లేరు గ్రామాలకు రోడ్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని కూడా రౌండ్‌టేబుల్ తీర్మానించింది.

ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న కొల్లేరు సమస్యకు మిగతా 6లో

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు

పనితీరు ఆధారంగా కొనసాగింపు

- రిసోర్స్ పర్సన్లపై పట్టణాభివృద్ధిశాఖ ఆదేశాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మెప్మా పరిధిలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్లను వారి పనితీరు ఆధారంగానే కొనసాగిస్తామని, మూడేళ్ల గడువు ప్రాతిపదిక కాదని పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ బుధవారం ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు మెమో నెంబరు 2822995/ యుబిఎస్/ 2025 జారీచేశారు. మూడేళ్ల కాలపరిమితి వరకే రిసోర్స్ పర్సన్లు ఉంటారని, అనంతరం వారి పోస్టులు రద్దవుతాయని గతంలో ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ మూడేళ్ల కాలపరిమితి ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతూ పట్టణాభివృద్ధిశాఖకు ఈ ఏడాది ఏప్రిల్ 14న లేఖ రాశారు. దీనిపై పట్టణాభివృద్ధిశాఖ గత నెల 12న మెప్మాను వివరణ కోరుతూ మరో లేఖ రాసింది. దీనిపై వివరణ అనంతరం పరిశీలించిన ప్రభుత్వం 2019 నవంబరు 7వ తేదీన ఇచ్చిన మెమోనూ అబయన్స్‌లో పెట్టింది. ఇక ముందు పనితీరు ఆధారంగానే రిసోర్స్ పర్సన్లు కొనసాగుతారని, వారికి కాలపరిమితి లేదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వైద్య విద్యార్థులకు న్యాయం చేయాలి

- శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైద్య విద్యను అభ్యసించిన వారిపై పోలీసులు దాడి చేయడం దారుణమని వైసిపి శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. అన్ని అర్హతలూ ఉన్నవారికి పీజీ నెంబరు ఇస్తే తప్పేంటని ప్రశ్నించారు. వారి స్వలాభం కోసం వైద్య విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటోందని ప్రశ్నించారు. వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో వారి పోరాటాల్లో తాము భాగస్వాములం అవుతామని హెచ్చరించారు.

ప్రజాప్రతినిధులకు రక్షణ లేదు : అంబటి

రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ క్షీణించిందని, వైసిపి ప్రజాప్రతినిధులకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. పొన్నూరు నియోజకవర్గంలోని మన్నవ గ్రామానికి చెందిన దళిత సర్పంచ్ బొనిగల నాగమల్లేశ్వరరావును పట్టపగలే టిడిపి వాళ్లు కొట్టి చంపేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. బొనిగల పరిస్థితి విషమంగా ఉందని, ప్రశ్నిస్తే చంపేస్తామనే ధోరణి రాష్ట్రంలో పెరిగిందని తెలిపారు.

కెసిఆర్‌కు అస్వస్థత

- యశోద ఆస్పత్రిలో చేరిక

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ అనారోగ్యంతో గురువారం సాయంత్రం హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరారు. దీంతో డాక్టర్లు ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కాగా, వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు సీజనల్ జర్వం ఆయన్ని ఇబ్బంది పెడుతున్నట్టు సమాచారం. గురువారం ఆస్పత్రిలో ఆయన చేరగా, ఆయన వెంట సతీమణి శోభ, మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్ ఉన్నారు. సోమాజిగూడకు భారీఎత్తున బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు చేరుకుంటున్నారు. కాగా, యశోద ఆస్పత్రి పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు.

త్వరగా కోలుకోవాలి : సిఎం రేవంత్ రెడ్డి

కెసిఆర్ త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని సిఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. హాస్పిటల్ డాక్టర్లు, అధికారులతో ఆయన మాట్లాడారు. కెసిఆర్‌కు ఉత్తమమైన చికిత్స అందించాలని కోరారు.

పనితీరు ఆధారంగా కొనసాగింపు

- రిసోర్స్ పర్సన్లపై పట్టణాభివృద్ధిశాఖ ఆదేశాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మెప్మా పరిధిలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్లను వారి పనితీరు ఆధారంగానే కొనసాగిస్తామని, మూడేళ్ల గడువు ప్రాతిపదిక కాదని పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ బుధవారం ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు మెమో నెంబరు 2822995/ యుబిఎస్/ 2025 జారీచేశారు. మూడేళ్ల కాలపరిమితి వరకే రిసోర్స్ పర్సన్లు ఉంటారని, అనంతరం వారి పోస్టులు రద్దవుతాయని గతంలో ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ మూడేళ్ల కాలపరిమితి ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతూ పట్టణాభివృద్ధిశాఖకు ఈ ఏడాది ఏప్రిల్ 14న లేఖ రాశారు. దీనిపై పట్టణాభివృద్ధిశాఖ గత నెల 12న మెప్మాను వివరణ కోరుతూ మరో లేఖ రాసింది. దీనిపై వివరణ అనంతరం పరిశీలించిన ప్రభుత్వం 2019 నవంబరు 7వ తేదీన ఇచ్చిన మెమోనూ అబయన్స్‌లో పెట్టింది. ఇక ముందు పనితీరు ఆధారంగానే రిపోర్స్ పర్సన్లు కొనసాగుతారని, వారికి కాలపరిమితి లేదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

విద్యుత్ ఒప్పందాలపై పునః సమీక్షించాల్సిందే

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

మాట్లాడుతున్న బాబూరావు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రంలో అధికార పార్టీలు అదానీ, షిర్డీ సాయి లాంటి కంపెనీలతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను పునఃసమీక్షించాలని, అవినీతికి పాల్పడిన సంస్థలు, అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు డిమాండ్ చేశారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో గుంటూరులోని ఆ సంస్థ కార్యాలయంలో 'విద్యుత్ కుంభకోణాలు -వినియోగదారులపై భారాలు' అనే అంశంపై గురువారం చర్చాగోష్ఠి నిర్వహించారు. జనచైతన్య వేదిక అధ్యక్షులు వి లక్ష్మణరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ గోష్ఠిలో ముఖ్యవక్తగా బాబూరావు మాట్లాడుతూ అదానీతో చేసుకున్న సెకీ ఒప్పందం ద్వారా రాష్ట్రంలోని వినియోగదారులపై రాబోయే 25 ఏళ్లలో రూ.1.20 లక్షల కోట్ల భారం పడుతుందన్నారు. షిర్డీ సాయి ఎలక్ట్రికల్ కంపెనీతో ఒప్పందం వల్ల వేల కోట్లు ప్రజాధనం వృధ అయ్యిందన్నారు. ఈ అవకతవకలపై టిడిపి, వైసిపి రెండు పార్టీలు మౌనంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రెండు కోట్ల మంది విద్యుత్ వినియోగదారులకు దశల వారీగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధమవ్వడం శోచనీయమని తెలిపారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను కూడా ప్రయివేటుపరం చేయడానికి స్మార్ట్ మీటర్ల నిర్వహణను పదేళ్లపాటు అదానీ కంపెనీకి ఇచ్చారన్నారు. సౌర విద్యుత్, విండ్ పవర్ పేరుతో 8500 ఎకరాలు ప్రయివేటు వారి కోసం సేకరించడం సరికాదన్నారు. బిజెపి, టిడిపి, వైసిపి, ఇతర ప్రధాన పార్టీలు అందిన ఎలక్టోరల్ బాండ్లలో దాదాపు 30 శాతం విద్యుత్ రంగానికి సంబంధించిన సంస్థల నుండే ఉన్నాయని వివరించారు. ఆయా కంపెనీలతో ప్రభుత్వాలు కుదుర్చుకున్న ఒప్పందాల ఫలితంగానే కంపెనీలు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో రిటర్న్ గిఫ్టులుగా ఇచ్చాయన్నారు. గత ప్రభుత్వం బాటలోనే టిడిపి కూటమి ప్రభుత్వమూ విద్యుత్ భారాలు మోపుతోందన్నారు. వైసిపి ఐదేళ్లలో రూ.32 వేల కోట్ల భారం మోపితే, ప్రస్తుత ప్రభుత్వం ఏడాది కాకుండానే రూ.15,485 కోట్లు మోపిందన్నారు. గుంటూరు జిల్లాలో విద్యుత్ ఛార్జీల భారాన్ని మోయలేక 50 శాతం స్పిన్నింగ్ మిల్లులు మూతపడ్డాయన్నారు. స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని, సర్దుబాటు ఛార్జీలు, సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్కరణలను పౌర సమాజం తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సామాజిక విశ్లేషకులు టి ధనుంజయరెడ్డి, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఒ నారాయణరెడ్డి, రిటైర్డ్ అడిషనల్ ఎస్పి చలపతిరావు, డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫేస్ యాప్‌లను రద్దు చేయాలి

- ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్వాడీ వర్కర్లకు, హెల్పర్లకు, మినీ వర్కర్లకు, లబ్ధిదారులకు ఫేస్ రికగ్నైజేషన్ యాప్‌ను ఉపసంహరించుకోవాలని, సెంటర్ల నిర్వహణకు ఒక్క యాప్ మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మహిళా, శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి సూర్యకుమారికి, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ నేతృత్వంలో పలువురు నాయకులు వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు పని చేయడం లేదని, కొన్నిచోట్ల పని చేసినా మొబైల్లో 2 జిబి రీఛార్జ్ ప్రస్తుతం ఉన్న యాప్‌ల్లో వర్క్‌కు సరిపోవడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. మూరుమూల ప్రాంతాల్లో సిగ్నల్స్ సమస్య ఉందని, సర్వర్ సమస్య ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. గుడ్లు మాత్రమే ముందుగా అందుతున్నాయని, ఇతర రేషన్ సకాలంలో అందడం లేదని చెప్పారు. అందువల్ల లబ్ధిదారులకు రేషన్ పంపిణీలో అనేక సాంకేతిక సమస్యలు ఉత్పన్నమవుతున్నట్లు తెలిపారు. వర్కర్స్, హెల్పర్స్ ఫేస్ రికగ్నైజేషన్ యాప్ వల్ల సమయానికి సెంటర్‌కు చేరుకున్నా సిగ్నల్స్ లేకపోవడంతో ఫేస్ రికగ్నైజేషన్ పూర్తయ్యేసరికి ఆలస్యం అవుతుందన్నారు. ఎఫ్ఆర్ఎస్ వల్ల ప్రీ స్కూల్ కుంటుపడి సెంటర్‌లో పిల్లలు తగ్గిపోవడానికి ఈ యాప్‌లే కారణమవుతున్నాయని స్పష్టం చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో యూనియన్ నాయకులు సుప్రజ, ఎస్‌జె రతన్ కుమారి, ఎ.రమాదేవి, కెవి రామలక్ష్మి తదితరులు ఉన్నారు.

ఉగ్రవాదుల నివాసంలో భారీ పేలుడు పదార్థాలు

- అల్ ఉమ్మా తీవ్రవాద సంస్థతో అనుబంధం
- వారి భార్యలపై కేసు నమోదు : కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్

అబూబకర్ సిద్ధిక్

మహమ్మద్ అలీ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అన్నమయ్య జిల్లా రాయచోటిలో దొరికిన ఇద్దరు ఉగ్రవాదుల నివాసంలో భారీగా పేలుడు పదార్థాలు లభించినట్లు కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ తెలిపారు. గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అన్నమయ్య జిల్లా ఎస్పి విద్యాసాగర్ నాయుడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడి ఇందుకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... ఇద్దరు ఉగ్రవాదులు 1999 నుంచి పరారీలో ఉన్నారు. 20 సంవత్సరాలుగా రాయచోటి పట్టణంలో తప్పుడు పేర్లతో అబూబకర్ సిద్ధిక్ అలియాస్ అమానుల్లా, మహమ్మద్ అలీ అలియాస్ మంసూర్ పేరుతో నివసిస్తున్నారని సమాచారంతో రాయచోటిలోని కొత్తపల్లి, మహబూబ్ బాషా వీధిలో ఉన్న నిందితుల ఇళ్లను పోలీసులు శోధించారు. ఇద్దరు ఉగ్రవాదులు అల్ ఉమ్మా అనే తీవ్రవాద సంస్థతో అనుబంధం కలిగినవారిగా గుర్తించారు. వారి వద్ద నుండి ఫ్యూయల్ ఆయిల్‌తో కలిపిన అమ్మోనియం నైట్రేట్, ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ స్లర్రీ ఎక్స్‌ప్లోసివ్, నైట్రో గ్లిసరిన్, 20 కిలోల సూట్ కేస్‌తో నిండి ఉండే బాంబు, మరొక సూట్ కేస్‌లో ఐఇడి, ఒక బాక్స్‌లో ఐఇడి, అనేక చెక్ పుస్తకాలు, ఆర్థిక లావాదేవీల సమాచారం, డిజిటల్ స్టోరేజ్ పరికరాలు, భారతదేశంలోని నగరాల మ్యాపులు, టైమింగ్ సర్క్యూట్లు, మాన్యువల్స్ కోడింగ్ బుక్స్, ఆస్తి, ప్రయాణ పత్రాలు, హ్యాకింగ్ సాఫ్ట్‌వేర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఇంటిని తనిఖీ చేయడానికి వెళ్లిన పోలీసులపై నిందితుల భార్యలు సైరా భాను, షేక్ షమీం దాడికి ప్రయత్నించడంతో వారిని అదుపులోకి తీసుకున్నామని, మహిళా పోలీసులపై దాడికి ప్రయత్నించినందుకు వారిని అరెస్టు చేసి,కడప సెంట్రల్ జైలుకు తరలించామని డిఐజి కోయ ప్రవీణ్ తెలిపారు.

రైవాడ ఉసురుతీసే అదాని ప్రాజెక్టు వద్దు

- దేవరాపల్లిలో జిఒ కాపీలను దగ్ధం చేస్తూ సిపిఎం నిరసన

దేవరాపల్లిలో జిఒ కాపీలను దగ్ధం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - దేవరాపల్లి (అనకాపల్లి)

రైవాడ జలాశయం ఉసురుతీసే అదాని హైడ్రో పవర్ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం అనకాపల్లి జిల్లా దేవరాపల్లిలో రాస్తారోకో నిర్వహించారు. ప్రాజెక్టుకు అనుమతులిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జిఒ కాపీని తగులబెట్టారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న మాట్లాడుతూ.. ఉమ్మడి విశాఖ జిల్లాలో రైవాడ ప్రాజెక్టు ఎంతో కీలకమైనదన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు ఉపయోగపడటంతోపాటు విశాఖ ప్రజల తాగునీటి అవసరాలను తీరుస్తోందని తెలిపారు. దేవరాపల్లి, కోటపాడు, చోడవరం, మునగపాక, యలమంచిలి, రాంబిల్లి మండలాల్లోని వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తోందన్నారు.

అటువంటి ప్రాజెక్టు క్యాచ్‌మెంట్ ఏరియాలో పెదకోట తముటపు గెడ్డ వద్ద 1800 మెగావాట్ల సామర్థ్యంతో, చింతలపూడి పంచాయతీ పరిధిలో శారదా నదిపై 900 మెగావాట్ల సామర్థ్యంతో అదానీ హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ఇటీవల జిఒ నెంబర్ 51ని విడుదల చేయడం అత్యంత దుర్మార్గమన్నారు. దీని వల్ల భవిష్యత్తులో రైవాడ ఆయకట్టు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుందని ఆందోళన వ్యక్తం చేశారు. అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్‌ను, గిరిజన చట్టాలను ఉల్లంఘించి అదాని ప్రాజెక్టుకు అనుమతులివ్వడం దారుణమన్నారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించకుండా మొండిగా ముందుకెళ్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

వైద్య విద్యార్థుల అరెస్టు

- శాశ్వత రిజిస్ట్రేషన్‌పై ఆందోళన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విదేశాల్లో వైద్య విద్య పూర్తిచేసి వైద్యులుగా తిరిగి వచ్చిన తమకు శాశ్వత రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించిన వైద్య విద్యార్థులను, వారికి మద్దతుగా నిలిచిన విద్యార్థి సంఘాలను పోలీసులు అరెస్టు చేశారు. శాశ్వత రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ విజయవాడలోని ఎన్‌టిఆర్ వైద్య విశ్వవిద్యాలయం వద్ద రెండు రోజుల నుంచి విద్యార్థులు ఆందోళన నిర్వహిస్తున్నారు. వీరికి ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఎఐఎస్ఎఫ్, వైఎస్ఆర్ఎస్‌యు, ఎబివిపి సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

గురువారం నిరసన సమయంలో అటుగా వెళ్తున్న మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ కారును యూనివర్సిటీ గేటు వద్ద విద్యార్థులు, నాయకులు అడ్డుకున్నారు. పోలీసులు వారిని బలవంతంగా అరెస్టు చేశారు. అంతకుముందు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె ప్రసన్నకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థుల బాధ్యత తమదేనని హామీ ఇచ్చి నేడు ఇబ్బందులు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ చేయకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న విశ్వవిద్యాలయం అధికారులపై చర్యలు తీసుకోకుండా శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులను నిర్బంధించడం దుర్మార్గమని అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు పెద్దఎత్తున పోరాడతామని హెచ్చరించారు. అరెస్టయిన వారిలోవైద్య విద్యార్థులతో పాటు ప్రసన్నకుమార్, పిడిఎస్‌యు కార్యదర్శి వినోద్, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, ఎఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు సాయి, వైఎస్ఆర్ఎస్‌యు వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర తదితరులు ఉన్నారు.

గరిష్ట స్థాయికి చేరువలో 'శ్రీశైలం' నీటి మట్టం

- జల విద్యుత్ కేంద్రాల్లో భారీగా విద్యుత్ ఉత్పత్తి

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

కృష్ణా ఎగువ పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి నీటి ప్రవాహం కొనసాగుతోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని జల విద్యుత్ కేంద్రాల్లో భారీ స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. గురువారం సాయంత్రం 6 గంటల సమయానికి ఎగువ జూరాల నుండి విద్యుత్ ఉత్పత్తి ద్వారా 32,034 క్యూసెక్కులు, గేట్ల ద్వారా 33,125 క్యూసెక్కులతో మొత్తం 65,159 క్యూసెక్కులు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతోంది. నీటి ప్రవాహం పెరుగుతుండడంతో జలాశయం నీటి మట్టం 885 అడుగులకుగాను ప్రస్తుతం 875.70 అడుగులకు చేరింది. నీటి నిలువ సామర్థ్యం 215 టిఎంసిలకుగాను ప్రస్తుతం 167.0956 టిఎంసిలుగా నమోదైంది. గడిచిన 24 గంటల్లో తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 17.357 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తితో 35.315 క్యూసెక్కుల నీటిని వినియోగించారు. కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రంలో 12.649 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని చేస్తూ 23,263 క్యూసెక్కుల నీటిని వినియోగించారు. రెండు జల విద్యుత్ కేంద్రాల నుండి దిగువ నాగార్జునసాగర్‌కు 58,578 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. జలాశయం నీటిమట్టం గరిష్ట స్థాయి చేరువలో ఉండడంతో గేట్లు ఎత్తడానికి అధికారుల అనుమతి కోసం జలవనరుల శాఖ అధికారులు ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతానికి శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి నీటి విడుదలను నిలిపివేశారు.

సాగునీటికి ప్రాధాన్యం

- మంత్రి నిమ్మల
- పట్టిసీమ, పురుషోత్తపట్నం, తాడిపూడి నుండి నీటి విడుదల

ప్రజాశక్తి- యంత్రాంగం

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సాగునీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. వైసిపి పాలనలో లిఫ్టులన్నీ మరుగున పడేసిందని, పోలవరం ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఖరీఫ్ పంటల సాగుకు గురువారం ఆయన ఉభయగోదావరి జిల్లాల్లోని పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం, తాడిపూడి ఎత్తిపోతల పథకం, పట్టిసీమ ఎత్తిపోతల పథకం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ రైతుల అభివృద్ధి, శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సకాలంలో ఎత్తిపోతల ద్వారా సాగునీరు విడుదల చేస్తోందన్నారు. తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లో 130 గ్రామాల పరిధిలో లక్షా 38 వేల ఎకరాలకు మొదటి దశలో, 38,600 ఎకరాలకు రెండో దశలో సాగునీరు అందనుందని తెలిపారు. 139 గ్రామాల్లోని ఐదు లక్షల 40 వేల మంది ప్రజలకు తాగునీరు అందిస్తున్నామన్నారు. తాటిపూడి పథకం ద్వారా రెండు లక్షల 6 వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా. లక్షా 57 వేల ఎకరాలకు నీరు సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. తమ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతోందన్నారు. ఇప్పటికే 65 మీటర్ల డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తయిందని తెలిపారు. 365 మీటర్ల పొడవు, 90 నుంచి 100 మీటర్ల లోతు ఉన్న అత్యంత క్లిష్టమైన డయాఫ్రం వాల్ నిర్మాణం వేసవి కాలంలోనే పూర్తి చేశామని, వర్షాకాలంలో, వరదలు వచ్చినా పనులకు ఆటంకం కలగకుండా ఉంటుందని వివరించారు.

'ఇండోసోల్' ఏర్పాటును విరమించుకోవాలి

- వామపక్ష పార్టీలు డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం కరేడు గ్రామ ప్రాంతంలో ఇండోసోల్ కంపెనీ ఏర్పాటు చేసే ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. గురువారం నెల్లూరులోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఐ (ఎంఎల్)నేత రాంబాబు, సిపిఐ నేత షాన్‌వాజ్, న్యూడెమొక్రసీ నాయకులు సాగర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. గత నెల 29న కరేడు ప్రాంతంలో ఇండోసోల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రైతులు జాతీయ రహదారిని దిగ్బంధం చేశారన్నారు. ఈ నేపథ్యంలో 39 మంది రైతులపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఈ ప్రాంతంలో ఇండో సోల్ కంపెనీ ఏర్పాటు ఆలోచనను విరమించుకోవడంతోపాటు, రైతులపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. రైతుల నుంచి తీవ్రమైన వ్యతిరేకత రావడంతో జిల్లా అధికార యంత్రాంగం దిగివచ్చి రైతుల అభిప్రాయ సేకరణకు ముందుకు వచ్చిందన్నారు. ఆ ప్రాంత రైతాంగం 'మా భూములు మాకు కావాలి.. మా ఊరు మాకు ఉండాలి' అన్న నినాదంతో ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. రాచర్లపాడు ప్రాంతంలో కిసాన్ సెజ్ ఏర్పాటుకు 2,500, ముత్తుకూరులో రిలయన్స్‌కు 2,500 ఎకరాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నప్పటికీ నేటికి పరిశ్రమలు స్థాపించిన దాఖలాలు లేవని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇండోసోల్ పరిశ్రమకు భూములిచ్చే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించండి : ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుతో ఆర్‌టిసిలో ఆక్యుపెన్సీ రేషియో వంద శాతం పెరుగుతుందని, ఇందుకు తగిన సంఖ్యలో శాశ్వత ప్రాతిపదికన సిబ్బంది నియామకాలు జరపాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణకు ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా, ప్రచార కార్యదర్శి టిఎ.ఆర్ దొర గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని నిర్ణయించడం హర్షనీయమని, ఇందుకు సంబంధించి ఆర్‌టిసిలోని అన్ని సంఘాలతో చర్చించేందుకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ పథకం విజయవంతానికి అదనపు బస్సులు అవసరమన్నారు. విద్యుత్ బస్సుల పేరుతో ఆర్‌టిసిని ప్రైవేటీకరించడం రాష్ట్ర ప్రజలకు ప్రయోజనకరం కాదని స్పష్టం చేశారు.

విద్యుత్ బస్సుల్లో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌ల సేవలు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన బస్ పాస్‌ను సూపర్ లగ్జరీ సర్వీసులకు వర్తింపజేయాలన్నారు. ఆర్‌టిసిలో 90 శాతం వరకూ ఉద్యోగ కార్మికులు ఇపిఎఫ్ పెన్షన్ పథకంలో ఉన్నారని, వీరందరికీ ఆర్టీసిలో ఉన్న గత సౌకర్యాలన్నీ కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. రూ.వేలల్లో పెనాల్టీల వసూలు చేసే చర్యలు నిలిపివేయాలన్నారు, ఇతర పలు డిమాండ్లను వినతి పత్రంలో పేర్కొన్నారు.

కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి స్వాధీనం

- పలు రైళ్లలో తనిఖీలు

స్వాధీనం చేసుకున్న గంజాయిని చూపుతున్న అధికారులు

ప్రజాశక్తి - విజయవాడ

జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్, లోకల్ పోలీస్, డాగ్‌స్క్వాడ్, ఈగల్, లా అండ్ ఆర్డర్ సంయుక్త ఆధ్వర్యాన మత్తుపదార్థాల నిరోధక చర్యలు తీసుకుంటున్నట్లు ఐజిపి రవికృష్ణ, డిసిపి కెజివి సరిత, రైల్వే ఎస్‌పి కె.నగేష్ బాబు తెలిపారు. విజయవాడ రైల్వేస్టేషన్లో వారు గురువారం మీడియాతో మాట్లాడుతూ "ఆపరేషన్ – ఈగల్ – స్టేట్ వైడ్ రైడ్స్ ఆన్ ఒరిస్సా బౌండ్ ట్రైన్స్'లో భాగంగా ఏలూరు జిల్లా పోలీసులు, జిఆర్‌పి డిఎస్‌పి, ఈగల్ అధికారులు టీమ్‌గా ఏర్పడి ఏలూరు నుండి విజయవాడ వచ్చిన కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు నిర్వహించి బీహారు నుండి చెన్నైకి చాక్లెట్ల రూపంలో రెండు కిలోల గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు. దీంతోపాటు తెనాలి రైల్వేస్టేషన్లో జసీదీహ్ – తాంబరాం వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి చాక్లెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. విజయనగరం రైల్వేస్టేషన్లో రాయఘడ ఎక్స్‌ప్రెస్ నుండి రెండుసార్లు 19 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 'డ్రగ్స్ రహిత రైల్వే రవాణా' ముఖ్య ఉద్దేశంతో "జాయింట్ రైల్ బేస్డ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఒడిశా నుండి ఎపి మీదుగా వెళ్లే ప్రధాన రైళ్లను ఎంచుకొని, సరిహద్దు స్టేషన్ నుండి రాష్ట్ర ముగింపు స్టేషన్ వరకు ఒకేసారి ఏకకాలంలో నిర్వహించిన తనిఖీల్లో నార్కోటిక్, డాగ్ స్క్వాడ్ల సహకారం తీసుకుంటున్నట్లు వివరించారు. ముందస్తు సమాచారం ఆధారంగా రాయగడ, విశాఖ తదితర ముఖ్యమైన రైళ్లపై ప్రత్యేక దష్టి పెటినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్ విజయవంతానికి మొత్తం 26 జిల్లాల్లో ప్రతి జిల్లాలో కనీసం రెండు టీమ్‌లను (ప్రతి టీంలో 12 మంది సభ్యులతోపాటు ఒక మహిళ పోలీసు ఉంటారు) ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి టీమ్ 30 నుండి 50 కిలోమీటర్ల పరిధిలో రైలు మార్గాలను తనిఖీ చేస్తుందన్నారు. ఈ జాయింట్ ఆపరేషన్లో సుమారు 400 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారని తెలిపారు. రైల్వే రవాణా ఆధారంగా ఏర్పడిన గంజాయి సరఫరా చైన్‌ను నిర్వీర్యం చేయడం, డ్రగ్స్‌పై పనిచేసే అన్ని వ్యవస్థలను సమన్వయం చేసి డ్రగ్స్ విస్తరణను నియంత్రించడం, డ్రగ్స్ నిర్మూలనకు విజిబుల్ యాక్షన్ చర్యల ద్వారా నిందితుల్లో భయాన్ని కలుగజేయడం ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశమన్నారు.

రుణపడి ఉంటాం : మెప్మా ఆర్‌పిలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మూడేళ్ల కాల పరిమితి రద్దు చేయడం ఆనందంగా ఉందని మెప్మా ఆర్‌పిలు తెలిపారు. గురువారం సాయంత్రం వారు విజయవాడ సిఆర్‌డిఏ కార్యాలయంలో మంత్రి నారాయణను కలిసి అభినందనలు తెలిపారు. మెప్మా రిసోర్స్ పర్సన్లకు మూడేళ్ల కాలపరిమితిని రద్దు చేస్తూ బుధవారం ప్రభుత్వం మెమో జారీచేసింది. కాలపరిమితి కాకుండా పని ఆధారంగా వారి పొడిగింపు ఉంటుందని అందులో పేర్కొన్నారు. దీంతో ఆర్‌పిలు గురువారం మంత్రిని కలిశారు. ఆదేశాలు ఇవ్వడంపై ఆనందం వ్యక్తం చేశారు.

'డిఎస్‌సి'లో పలు సబ్జెక్టుల ప్రాథమిక 'కీ' విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకోసం నిర్వహించిన డిఎస్‌సిలోని పలు సబ్జెక్టులకు ప్రాథమిక 'కీ'లు విడుదలయ్యాయి. జూన్ 6 నుంచి 28 వరకు నిర్వహించిన వివిధ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక 'కీ'లు, రెస్పాన్స్ షీట్లను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని మెగా డిఎస్‌సి కన్వీనర్ ఎంవి కృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ వ్యక్తిగత రెస్పాన్స్ షీట్లను పరిశీలించి, ప్రాథమిక కీపై అభ్యంతరాలను ఈ నెల 11వ తేదీలోపు https://apdsc.apcfss.in వెబ్‌సైట్ ద్వారా సమర్పించాలని వెల్లడించారు. జూన్ 29 నుంచి జులై 2 వరకు నిర్వహించిన పరీక్షల 'కీ', రెస్పాన్స్ షీట్లను కూడా త్వరలో విడుదల చేస్తామని తెలిపారు.

చిత్తశుద్ధితో వ్యవహరించండి

- ప్రభుత్వానికి ఆలోచనాపరుల వేదిక సూచన
- జలవనరుల్లో రాష్ట్రానికి నష్టం కలగనీయొద్దు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జలవనరుల విషయంలో రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఆలోచనాపరుల వేదిక నాయకులు తుంగా లక్ష్మీనారాయణ, అక్కినేని భవానీప్రసాద్ కోరారు. గురువారం విజయవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నికర జలాలపై స్పష్టత ఇవ్వకుండా కేంద్రం దోబూచులాడుతోందని అన్నారు. ఎగువన ఉన్న తెలంగాణా చెబుతున్న లెక్కల ప్రకారం ఎపికి గోదావరి జలాలు రావడం కష్టమని తెలిపారు. బనకచర్ల ప్రతిపాదన అనంతరం తెలంగాణా లేవనెత్తిన అంశాలు అన్నీ పచ్చి అబద్ధాలని, దీనిపై తాము ఎక్కడైనా చర్చకు సిద్ధమని, ఉమ్మడి రాష్ట్రాల్లో ఎక్కడ పెట్టినా తాము చర్చలో పాల్గొని జలవనరులపై అసలు విషయాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. కృష్ణా, గోదావరి ట్రిబ్యునల్స్ ద్వారా జల హక్కులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని, లేనిపక్షంలో రాష్ట్రం, ముఖ్యంగా రాయలసీమ లాంటి ప్రాంతాలకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. గోదావరి జలాలపై సిడబ్ల్యుసి ఇచ్చిన వార్షిక నివేదికలో 3993 టిఎంసిలు ఉన్నాయని, 75 శాతం గ్యారంటీమీద 3121 టిఎంసిలు వస్తున్నాయని తెలిపారు. 1980లో గోదావరి ట్రిబ్యునల్ బచావత్ ఇచ్చిన నివేదికకు ఇప్పటి నివేదికకూ పెద్దగా మార్పు లేదని పేర్కొన్నారు. వీటిల్లో 3035 టిఎంసిలను బచావత్ ట్రిబ్యునల్ ఐదు రాష్ట్రాలకు పంచిందని, అప్పట్లో సరిహద్దు రాష్ట్రాల పరస్పర అంగీకారంతో ప్రాజెక్టులు నిర్మించుకునేందుకు ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. దీనిలో ఉమ్మడి ఎపికి 1480 టిఎంసిలు వచ్చాయని పేర్కొన్నారు. అందులోనూ నికరంగా వచ్చే 1163 టిఎంసిలని, గోపాలపట్నం జలవిద్యుత్ కేంద్రం ద్వారా వచ్చే 148 టిఎంసిలు కూడా కలిపారని వివరించారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి 968 టిఎంసిలు కావాలని అడుగుతున్నారని, అంతకుముందు మంత్రిగా ఉన్న సమయంలో కెటిఆర్ 1000 టిఎంసిలు ఇస్తే గోదావరి జలాలపై తమకు అభ్యంతరం లేదని చెప్పారని పేర్కొన్నారు. అలాంటప్పుడు దిగువకు మిగులు జలాలు ఏమి వస్తాయని ప్రశ్నించారు.

ప్రకాశం బ్యారేజీ మూడు టిఎంసిల కెపాసిటీతో ఉందని, ప్రస్తుతం పూడుకుపోయి 2.5 టిఎంసిలకు మాత్రమే పరిమితం అయిందని, అలాంటప్పుడు 36 వేల క్యూసెక్కుల నీరు తీసుకొచ్చి ఎక్కడ పోస్తారని ప్రశ్నించారు. 2019లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేసిన వైకుంఠపురం రిజర్వాయర్ పూర్తిచేసి పోలవరం నీటిని అక్కడికి మళ్లించాలని సూచించారు. అక్కడ నుండి సోమశిలకు నీరు తరలిస్తే కేంద్రం తీసుకొచ్చిన నదుల అనుసంధాన ప్రాజెక్టు ద్వారా నిధులు వస్తాయని సూచించారు. గోదావరి జలాలపై రెండు రాష్ట్రాల మధ్య అస్పష్టత కొనసాగుతోందని అన్నారు. కృష్ణా జలాలపై ఎపికి 512 టిఎంసిలు, తెలంగాణాకు 299 టిఎంసిలకు అంగీకరిస్తూ అపెక్స్ కౌన్సిల్లో అప్పటి ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, కెసిఆర్ సంతకాలు చేశారని, దానికి ఎందుకు కట్టుబడి ఉండటం లేదని ప్రశ్నించారు. బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రాజకీయ వివాదాన్ని జలవనరులకు చుట్టి వివాదం చేస్తున్నారని అన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులను పూర్తి చేయకుండా వేలకోట్లతో ప్రతిపాదనలు పెట్టడం అంత శ్రేయస్కరం కాదని వారు పేర్కొన్నారు.

భారత్‌లో నథింగ్ ఫోన్ 3 విడుదల

న్యూఢిల్లీ : లండన్ టెక్ కంపెనీ నథింగ్ తన నథింగ్ ఫోన్3, హెడ్‌ఫోన్‌ను భారత మార్కెట్లోకి విడుదల చేసింది. ప్రారంభ వేరియంట్ 12జిబి, 256 జిబి ధరను రూ.62,999గా నిర్ణయించింది. ప్రీబుకింగ్స్‌ను తెరిచినట్లు పేర్కొంది. జులై 15 నుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో అమ్మకాలుంటాయని వెల్లడించింది. హెడ్‌ఫోన్ ధరను ప్రత్యేక ఆఫర్‌లో రూ.19,999గా నిర్ణయించింది.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No.31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

OA. NO. 640/2024
Between
Union Bank of India (Erstwhile, Andhra Bank), Governor pet Branch, beside: Congress Office, Congress Office Road, Governor pet, Vijayawada, Krishna District. Rep. by its Branch Manager.. Applicant Bank
And
Mrs. Pokuri Sujatha and an another....... Defendants
SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
D1: Mrs. Pokuri Sujatha, W/o. Ranga Rao, Plot No.56, New RTC Colony, Opp: Autonagar Gate, Patamata, Vijayawada-520007.
D2: Mr. Pokuri Vijay, S/o. Ranga Rao, Plot No. 56, New RTC Colony, Opp: Autonagar Gate, Patamata, Vijayawada-520007.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of debts due to banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1 & 2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on **15/09/2025** to answered the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this 16th day of June, 2025 at Visakhapatnam.

Signature of the Officer
Authorized to issue summons

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No.31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

OA. NO.783/2024
Between
Union Bank of India, Governorpet Branch, Beside: congress Office, Congress Office Road, Governorpet, Vijayawada, Krishna District, Rep. by its chief Manager.. ..Applicant Bank
And
Mr. Tanubhudhi Kanaka Venkata Durga Prasad and another...... Defendants
SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
D1: Mr. Tanubhudhi Kanaka Venkata Durga Prasad, S/o. Kanakaiah, H.No.9-41-13, Anjaneya Vagu Street, Kothapeta, One Town, Vijayawada, Krishna District, A.P-520001.
D2: Mrs. Tanubhudhi Lalitha, W/o. Tanubhudhi Kanaka Venkata Durga Prasad, H.No.9-41-13, Anjaneya Vagu Street, Kothapeta, One Town, Vijayawada, Krishna District, A.P-520001.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of debts due to banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1 & 2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on **28/08/2025** to answered the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this 16th day of June, 2025 at Visakhapatnam.

Signature of the Officer
Authorized to issue summons

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No.31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

OA. NO.861/2024
Between
Union Bank of India, Bharathinagar Branch, Vijayawada, Krishna District, Rep. by its Senior Branch Manager.....Applicant Bank
And
Mrs. Valiveti Rama Geetha Praveena and an another....... Defendants
SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
D1: Mrs. Valiveti Rama Geetha Praveena, W/o. Ashwini Kumar, D.No.5-6-5P, Tammina Street, Near: Sri Ram Theater, Vijayawada-520009.
D2: Mr. Valiveti Ashwini Kumar, S/o. Nataraj Gupta, D.No.5-6-5P, Tammina Street, near: Sri Ram Theater, Vijayawada-520009.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of debts due to banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1 & 2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on **21/08/2025** to answered the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this 16th day of June, 2025 at Visakhapatnam.

Signature of the Officer
Authorized to issue summons

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / భారత ప్రభుత్వ రంగ సంస్థ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయము, మచిలీపట్నం.

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంక్ ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించిచుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారు నగలు **ది.11.07.2025, శుక్రవారం, సాయంత్రం 04.00 గంIIలకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.11.07.2025 మధ్యాహ్నం 02.00 గంIIలలోపు తమ గుర్తింపు కార్డును చూపి రూ.5,000/-** లు ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంక్ వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయి రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చులు కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్రమ. సం	లోన్ ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	మొత్తం తూకం గ్రాముల్లో
		యు.ఎం.ఎఫ్.బి గుడివాడ బ్రాంచి, ఫోన్: 9405429713	
1.	014616540002288	పి. రాణి, భర్త: పి. సాంబశివరావు, 13-152, వెంకటేశ్వర స్వామి గుడి ప్రక్కన, పాటిమేడ, గుడివాడ-521301.	17.00
		పోరంకి బ్రాంచి, ఫోన్: 9542209384	
1.	330006540225017	పానుగంటి మాధురి భర్త: కిరణ్ బాబు ఈమని, 7-92, ఈమని, గుంటూరు-522308.	58.20
2.	330006540225016	పానుగంటి మాధురి భర్త: కిరణ్ బాబు ఈమని, 7-92, ఈమని, గుంటూరు-522308.	43.50
		కానూరు బ్రాంచి, ఫోన్: 7989272198	
1.	146216540002751	అడుసుమల్లి వీరాంజనేయులు తండ్రి: వెంకటప్పయ్య, హెచ్ నెం.6-28, మాటుకు మల్లి, శావల్యాపురం మండలం, ఆంధ్ర ప్రదేశ్-522646.	22.00
		కౌతారం బ్రాంచి, ఫోన్: 7416117270	
1.	031916540003006	తోలేటి విజయ లక్ష్మి భర్త: బంగారుగి శేష సాయి, 3-29, కోటపల్లి గ్రామం, తణకల్ మండలం, ఆంధ్ర ప్రదేశ్-521104.	67.00

తేదీ.03-07-2025, స్థలం: మచిలీపట్నం. అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,రీజనల్ ఆఫీస్, మచిలీపట్నం

ఉత్తరాంధ్ర నీటి సమస్యలను పరిష్కరిస్తాం

- సమీక్షా సమావేశంలో మంత్రి నిమ్మల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉత్తరాంధ్ర ప్రజలకు తాగు, సాగునీరు అందించే లక్ష్యంతో పెండింగ్ ప్రాజెక్టులను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. 2014-19 కాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రజల ప్రయోజనార్థం అనేక ప్రాజెక్టులు మంజూరు చేయడంతోపాటు చాలా వరకూ పూర్తి చేసిందని తెలిపారు. 2019లో వైసిపి ప్రభుత్వం పనులను గాలికి వదిలేసిందని పేర్కొన్నారు. ప్రస్తుతం వాటిని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఇవన్నీ పూర్తయితే ఉత్తరాంధ్ర ప్రజలకు తాగు, సాగునీరు సమస్య పూర్తిగా పరిష్కారం అవుతాయని వివరించారు. 90 శాతం పనులు పూర్తయిన వంశధార స్టేజ్-2, తోటపల్లి బ్యారేజీ పనులను గత ప్రభుత్వం గాలికొదిలేయడం దుర్మార్గమని వివరించారు. వైసిపి గత ఐదేళ్లలో ఉత్తరాంధ్రకు చేసిన ద్రోహం అంతా ఇంతకాదని వివరించారు. వంశధార నాగావళి, చంపావతి అనుసంధానం బ్యాలెన్స్ పనులపై మంత్రి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. హీరమండలం లిఫ్టు, మద్దులవలస స్టేజ్-2, జంజావతి రిజర్వాయర్ పనులపైనా వివరాలు తెలుసుకున్నారు. జైకా నిధులతో చేపట్టిన ఆంధ్ర రిజర్వాయర్, రైవాడ పెద్దంకలం, పెద్దగడ్డ, వట్టిగెడ్డ పూర్తి చేయడానికి ఉన్న అవాంతరాలపై వివరాలు ఇవ్వాలని అదేశించారు. మరో వారం రోజుల్లో ముఖ్యమంత్రి ఇదే విషయంపై సమీక్ష నిర్వహిస్తారని, ఆ సమయానికి పూర్తి వివరాలతో సిద్ధం కావాలని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జలవనరులశాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్‌సి నరసింహామూర్తి పాల్గొన్నారు.

వర్షంలో గొడుగులు వేసుకుని దీక్షలు కొనసాగిస్తున్న ఉక్కు కార్మికులు

వర్షంలోనూ కొనసాగిన 'ఉక్కు' దీక్షలు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

జోరువానలోనూ ఉక్కు దీక్షలు కొనసాగడం కార్మికుల పోరాట స్ఫూర్తికి నిదర్శనమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి 1603వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు, ఉక్కు కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి కమిటీ నాయకులు శ్రీనివాస్, కూంద్ర అప్పారావు మాట్లాడుతూ ప్లాంట్‌లో ఉత్పత్తికి సరిపడా ముడి సరుకును అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్లాంట్ రక్షణ కోసం సుదీర్ఘకాలంగా పోరాడుతున్నా.. మోడీ సర్కారుకు పట్టకపోవడం శోచనీయమన్నారు. రానున్న కాలంలో ఈ పోరాటం ఉధృతం కానుందని తెలిపారు. కార్మికుల సహనాన్ని పరీక్షించడం ఎంతమాత్రమూ తగదన్నారు. విశాఖ అభివృద్ధిలో స్టీల్‌ప్లాంట్ కీలకపాత్ర పోషించిన విషయాన్ని గుర్తుచేశారు.

ట్రస్ట్ ఎంఎఫ్ నుంచి మల్టీ క్యాప్ ఫండ్

ముంబయి : ట్రస్ట్ మ్యూచువల్ ఫండ్ తమ తాజా ఆఫర్ ట్రస్ట్ ఎంఎఫ్ మల్టీ క్యాప్ ఫండ్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఇది లార్జ్ క్యాప్, మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ స్టాక్‌లలో పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండ్ ఈక్విటీ పథకం. కొత్త ఫండ్ ఆఫర్ జులై 14 వరకు తెరిచి ఉంటుందని పేర్కొంది. "ట్రస్ట్ ఎంఎఫ్ మల్టీ క్యాప్ ఫండ్ క్రమశిక్షణతో కూడిన కేటాయింపుకు కట్టుబడి ఉండటం ద్వారా పెట్టుబడిదారులకు దీర్ఘకాలిక సంపద సృష్టికి బలమైన వేదికను అందిస్తుంది" అని ట్రస్ట్ మ్యూచువల్ ఫండ్ సిఇఒ సందీప్ బాగ్లా పేర్కొన్నారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No.31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

OA. NO.587/2024
Between
Union Bank of India, Gudivada Branch, Krishna District, Rep. by its Senior Branch Manager. ......Applicant Bank
And
Mr. Boddu Sri Naga Raja Sekhara Rao and another....... Defendants
SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
D1: Mr. Boddu Sri Naga Raja Sekhara Rao, S/o. B. Krishna Rao, D.No.5-77, Chinna Thadinada, Vibharam Puram, Kalidindi Mandal, Krishna Dist. AP-521333. And also, at: Mr. Boddu Sri Sri Naga Raja Sekhara Rao, S/o. B. Krishna Rao, D. No.7-28, Opp: Sai Baba Temple, Teliphone Nagar, Janardhana Puram, Nandivada Mandal, Krishna District, AP-521301. And also, at: Mr. Boddu Sri Sri Naga Raja Sekhara Rao, S/o. B. Krishna Rao, Flat No:411, Amma Apartments, Sri Nidhi Empaire, Pedaparupudi Village & Mandal, Krishna District, AP-521263.
D2: Mrs. Boddu Bala Bharathi, W/o. Mr. Boddu Sri Naga Raja Sekhara Rao, D. No.5-77, Chinna Thadinada, Vibharam Puram, Kalidindi Mandal, Krishna District, A.P-521333. And also, at: Mrs. Boddu Bala Bharathi, W/o. Mr. Boddu Sri Naga Raja Sekhara Rao, D. No.7-28, Opp: Sai Baba Temple, Teliphone Nagar, Janardhana Puram, Nandivada Mandal, Krishna District, Andhra Pradesh-521301. And also, at: Mrs. Boddu Bala Bharathi, W/o. Mr. Boddu Sri Naga Raja Sekhara Rao, Flat No: 411, Amma Apartments, Siri Nidhi Empaire, Pedaparupudi Village & Mandal, Krishna District, AP-521263.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of debts due to banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1 & 2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on 14/08/2025 to answered the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you may file the same with a list along with the written statement
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this 16th day of June, 2025 at Visakhapatnam.

Signature of the Officer
Authorized to issue summon

సిరీస్‌వైపు టీమిండియా మహిళల గురి

నేడు ఇంగ్లండ్‌తో మూడో టి20 • రాత్రి 11.00గంIIలకు

బ్రిస్టల్: తొలి రెండు టి20ల్లో నెగ్గిన టీమిండియా మహిళలు ఇక సిరీస్‌పై గురిపెట్టారు. తొలి టి20లో 97పరుగుల తేడాతో, రెండో టి20లో 24పరుగుల తేడాతో ఇంగ్లండ్ మహిళలపై ఘన విజయం సాధించిన భారత్.. నేటి మ్యాచ్‌లోనూ గెలిస్తే సిరీస్ చేజిక్కించుకుంటుంది. ఏమాత్రం అంచనాల్లేకుండా ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన హర్మన్‌ప్రీత్ సేన్ అంచనాలకు మించి రాణించింది. ఐదు టి20ల సిరీస్‌లో భాగంగా తొలి రెండు టి20లు నెగ్గిన భారత్ 2-0 ఆధిక్యతలో ఉంది. శుక్రవారం జరిగే మూడో టి20లోనూ గెలిస్తే హర్మన్‌ప్రీత్ సేన ఇంగ్లండ్‌పై చరిత్ర సృష్టించనుంది. 2006లో డెర్బీ వేదికపై తొలిసారి భారత మహిళలజట్టు ఇంగ్లండ్‌ను చిత్తుచేసింది. ఆ తర్వాత స్వదేశంలోగానీ, విదేశాల్లోగానీ ఆ జట్టును ఓడించిన దాఖలాలు లేవు. అలాగే ఇంగ్లండ్ గడ్డపై భారత మహిళలజట్టు సిరీస్‌ను చేజిక్కించుకున్నదీ లేదు. ఈ క్రమంలో తొలిసారి భారత్ తొలి రెండు టి20ల్లో విజయాలను నమోదు చేసుకొని చరిత్ర సృష్టించేందుకు చేరువైంది. మూడో టి20లోనూ ఇంగ్లండ్‌ను చిత్తుచేస్తే.. ఇంగ్లండ్ గడ్డపై సిరీస్ చేజిక్కించుకున్న భారత తొలి మహిళలజట్టుగా రికార్డు నెలకొల్పనుంది. ఇక తొలి టి20కి కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ దూరమైనా.. రెండో టి20లో ఆడి కేవలం ఒక్క పరుగుకే ఔటవ్వగా.. బౌలింగ్‌లో రేణుకా సింగ్, పూజా వస్త్రాకర్ గైర్హాజరీలో శ్రీచరాణి, అమన్‌జ్యోత్ కౌర్ సమర్ధవంతంగా బౌలింగ్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. బ్యాటింగ్‌లో వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, హర్లిన్ డియోల్, రోడ్రిగ్స్, అమన్‌జ్యోత్ కౌర్‌తోపాటు వికెట్ కీపర్ రీచా ఘోష్ ఫామ్‌లో ఉండడం కలిసొచ్చే అంశం. ఓపెనర్ షెఫాలీ వర్మ కూడా రాణిస్తే భారీస్కోర్ నమోదు కావడం ఖాయం. తొలి మ్యాచ్‌లో తెలుగమ్మాయి శ్రీచరాణి 5.11 రన్‌రేట్‌తో ఏకంగా నాలుగు వికెట్లు పడగొట్టి టీమిండియా గెలుపులో కీలకపాత్ర పోషించింది. ఇప్పటివకు జరిగిన రెండు టి20ల్లో టీమిండియా తొలిగా బ్యాటింగ్‌కు దిగి విజయం సాధించినవే కావడం గమనార్హం. మరోవైపు ఇంగ్లండ్ జట్టు బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో నిరాశపరుస్తోంది. ఆ జట్టు ఓపెనర్లు సోఫియా డంక్లే, వ్యాట్-హాడ్జ్ శుభారంభాన్ని అందించలేకపోతున్నారు. డంక్లే రాణించినా.. వ్యాట్-హాడ్జ్ గత ఐదు ఇన్నింగ్స్‌లో కేవలం 18పరుగులు మాత్రమే చేయగల్గింది. వాటిలో మూడు మ్యాచుల్లో వరుసగా డకౌటైంది. ఇక బౌలింగ్‌లో కూడా ఆమె ఆశించిన స్థాయిలో రాణించడం లేదు.

చంద్రబాబుకు దళితులంటే చులకన

- వైసిపి నాయకులు కొమ్మూరి కనకారావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి దళితులంటే చులకనని, వారిపట్ల నిరంతరం అహంకారపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని వైసిపి ఎస్‌సి సెల్ వర్కింగు ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు విమర్శించారు. గురువారం వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దళితుల శవాలతో సిఎం రాజకీయం చేయాలనుకోవడం దారుణమని అన్నారు. సింగయ్యను కుక్కతో పోల్చడానికి మనసెలా వచ్చిందని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే సింగయ్య భార్య అనుమానాలపై విచారణ జరిపించాలని డిమాండు చేశారు. దళిత కుటుంబంలో వ్యక్తి మరణిస్తే సానుభూతి చూపాల్సింది పోయి రాజకీయాలు వాడుకోవడం ఏమిటని ప్రశ్నించారు.

ఆప్షన్ హాలిడేను వ్యక్తిగతంగా వర్తింపజేయొద్దు: టిఎన్‌యుఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆప్షనల్ హాలీడేను వ్యక్తిగతంగా వరింపజేయవద్దని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం కోరింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మన్నం శ్రీనివాస్, శ్రీరామశెట్టి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో కోరారు. జిఒ 1205 ప్రకారం ఆప్షనల్ హాలిడే పాఠశాల మొత్తానికి వర్తిస్తుందని, వ్యక్తిగతంగా వినియోగించుకోవడానికి అవకాశం లేదని తెలిపారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు వ్యక్తిగతంగా చేయాలని ప్రయత్నిస్తుండటాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాల గురించి తెలుసుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. 45 ఏళ్ల నుంచి అనుసరిస్తున్న సంప్రదాయాన్ని కాదనడం సరికాదని పేర్కొన్నారు. పండుగను జరుపుకునే పిల్లల హక్కుల్ని కూడా కాలరాయడమేనని విమర్శించారు. ఈ అంశంపై పునరాలోచించి జివోను యథావిధిగా వర్తింపచేయాలని కోరారు.

అమెజాన్ ప్రైమ్‌డే డీల్స్ వెల్లడి

బెంగళూరు : అమెజాన్ ఇండియా ప్రైమ్ డే 2025ని జులై 12 నుండి 14 వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తోంది. స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, హోమ్, కిచెన్, కిరాణా ఇతర శ్రేణుల్లో సాటిలేని ఆదాలను పొందవచ్చని ఆ సంస్థ పేర్కొంది. టాబ్లెట్స్‌పై 40 శాతం వరకు డిస్కౌంట్లు ఉంటాయని తెలిపింది. పలు కార్డులపై 10 శాతం తగ్గింపును పొందవచ్చని పేర్కొంది.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No.31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

OA. NO.919/2024
Between
Union Bank of India (Erstwhile Andhra Bank), Krishna Lanka Branch, Vijayawada, Krishna District, Represented by its Chief Manager ......Applicant Bank
And
Mr. Buddha Lakshmi Narayana and an another....... Defendants
SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
D1: Mr. Buddha Lakshmi Narayana, S/o. Satyanarayana Murthy, Flat No.201, Aakruthi Apartment, Near Jagan Studios, Pragathi Nagar, Hyderabad, Telangana - 500090. And also, at: Mr. Buddha Lakshmi Narayana, S/o. Satyanarayana Murthy, D. No. 24-15-14, Arjavari Street, Gandhinagaram, Vijayawada Urban, NTR District, A.P-520003. And also, at:Mr. Buddha Lakshmi Narayana, S/o. Satyanarayana Murthy, Flat No. 302, 2nd Floor, Varalakshmi Nivas, Nandamuri Nagar, New Raja Rajeswari Peta Road, Vijayawada Urban, NTR District, A.P-520015.
D2:Mrs. Buddha Venkata Lakshmi Tayaru, W/o. Mr. Buddha Lakshmi Narayana, Flat No.201, Aakruthi Apartment, near: Jagan Studios, Pragathi Nagar, Hyderabad, Telangana-500090. And also, at:Mrs. Buddha Venkata Lakshmi Tayaru, W/o. Mr. Buddha Lakshmi Narayana, D.No.24-15-14, Arjavari Street, Gandhinagaram, Vijayawada Urban, NTR District, A.P-520003. And also, at:Mrs. Buddha Venkata Lakshmi Tayaru, W/o. Mr. Buddha Lakshmi Narayana, Flat No.302, 2nd Floor, Varalakshmi Nivas, Nandamuri Nagar, New Raja Rajeswari Peta Road, Vijayawada Urban, NTR District, A.P-520015.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of debts due to banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1 & 2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on 11/07/2025 to answered the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the da day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this 16th day of June, 2025 at Visakhapatnam.

Signature of the Officer
Authorized to issue summons

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No.31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

OA. NO.1067/2023
Between
Union Bank of India, Enikepadu Branch, Krishna District, Rep. by its Chief Manager......Applicant Bank
And
Sri Bhavya Ganapathi Cloth Stores & Another....... Defendants
SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
D1: M/s. Sri Bhavya Ganapathi Cloth Stores, Prop. Mrs. I. Sravani, 33-25-7, Bellapu Sobhanadri Street, Pushpa Hotel Center, Vijayawada, NTR District-520010.
D2: Mrs. I. Sravani, W/o. I. V. V. S. S. Sai, D.No.39-9-16, Chandra Towers, Moghalrajpuram, Vijayawada, NTR District-520010.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of debts due to banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1 & 2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on **20/08/2025** to answered the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this 16th day of June, 2025 at Visakhapatnam.

Signature of the Officer
Authorized to issue summons

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No.31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

OA. NO.689/2024
Between
Union Bank of India, Governorpet Branch, Beside: Congress Office, Congress Office Road, Governorpet, Vijayawada, Krishna District, Rep. by its Branch Manager.....Applicant Bank
And
Mrs. Jamuna Tummala and an another....... Defendants
SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
D1:Mr. Jamuna Tummala, W/o. P.S. Prakasa Rao, D.No.32-42-70, Ramalayam Street, Maruthinagar, Vijayawada-520004.
D2: Mr. Puthaboyna Surya Prakasa Rao, S/o. Late. Thathaiah, D.No.32-42-70, Ramalayam Street, Maruthinagar, Vijayawada-520004.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of debts due to banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1 & 2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on **06/08/2025** to answered the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this 16th day of June, 2025 at Visakhapatnam.

Signature of the Officer
Authorized to issue summons

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No.31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

OA. NO. 868/2024
Between
Union Bank of India (Erstwhile, Andhra Bank), Governor pet Branch, beside: Congress Office, Congress Office Road, Governor pet, Vijayawada, Krishna District. Rep. by its Branch manager..Applicant Bank
And
Mr. Khader Baig Mohammad....... Defendants
SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
D1:Mr. Khadeer Baig Mohammad, S/o. Md. Karimulla, Flat No. FF-2, Sneha Towers, Bharatha Matha Mandiram Road, Nandamuri Nagar, Vijayawada-520015.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of debts due to banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1 & 2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on **08/07/2025** to answered the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this 16th day of June, 2025 at Visakhapatnam.

Signature of the Officer
Authorized to issue summons

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No.31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

OA. NO. 978/2023
Between
Union Bank of India, Enikepadu Branch, Krishna District, Rep. by its Chief Manager. ......Applicant Bank
And
Mrs. Borra Lakshmi Manga Thayaru and an another....... Defendants
SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
D1: Mrs. Borra Lakshmi Manga Thayaru, W/o. Subba Rao, D.No. 5-35, Thotakura Vari Veedhi, Nidamanuru, Vijayawada Rural, Vijayawada-521104.
D2: Mr. Borra Subba Rao, S/o. Venkateswara Rao, D.No.5-35, Thotakura Vari Veedhi, Nidamanuru, Vijayawada-521104.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of debts due to banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1 & 2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on 10/07/2025 to answered the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you may file the same with a list along with the written statement
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this 16th day of June, 2025 at Visakhapatnam.

Signature of the Officer
Authorized to issue summons

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / భారత ప్రభుత్వ రంగ సంస్థ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయము, విజయవాడ

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారు నగలు **ది.11-07-2025, శుక్రవారం, సాయంత్రం 04.00 గంIIలకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.11-07-2025 మధ్యాహ్నం 02.00 గంIIలలోపు తమ గుర్తింపు కార్డును చూపి రూ.5,000/-** లు ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయి రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చులు కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలీన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్రమ. సం	లోన్ ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు	మొత్తం తూకం గ్రాముల్లో
		విజయవాడ మెయిన్ బ్రాంచి. ఫోన్: 8584884267	
1.	329706630000285	పలగాని శ్రీహరి ప్రకాష్	87.70
2.	329706540001664	పామర్తి పద్మ	93.30
3.	329706540001518	పలగాని నాగమణి	52.20
		నూజివీడు గాంధీనగర్ బ్రాంచి. ఫోన్: 7893956969	
1.	304816540001561	కాగితాల జోసఫ్ రాజా	15.00
2.	304816530000963	యండ్రపాటి అశ్విని	10.00
		విజయవాడ హోల్‌సేల్ మార్కెట్ బ్రాంచి. ఫోన్: 7093807999	
1.	127330100066438	గురజాడ సుజాత	10.0
		మొగల్‌రాజ్‌పురం బ్రాంచి. ఫోన్: 8495865343	
1.	260316540000376	ఎస్. శ్యామ్ సుందర్ గౌడ్	10.20
		ఎనికేపాడు బ్రాంచి. ఫోన్: 9703397666	
1.	329806630004122	విగ్నేశ్వరపు శ్రీనివాస్	19.90
		రెడ్డిగూడెం బ్రాంచి. ఫోన్: 9848435500	
1.	443706540058811	చింత్రాల రత్నకుమారి	12.00
2.	443706540057885	ప్రత్తిపాటి సౌజన్య	63.50
3.	443706540056456	ఎలిసా కాంతమ్మ	16.50
		ఇబ్రహీంపట్నం విటిపిఎస్ బ్రాంచి. ఫోన్: 9533212224	
1.	633106540007666	పాముల కృష్ణ	45.90
2.	633106540007665	పాముల కృష్ణ	74.60
		సిద్ధార్థనగర్ బ్రాంచి. ఫోన్: 9700774258	
1.	123416630000736	రేపాల రమేష్	4.00
		నూజివీడు టౌన్ రోడ్డు బ్రాంచి. ఫోన్: 8143879304	
1.	635006540030356	సుంకర నాగ వెంకట శివ కుమార్	38.70
		గన్నవరం మెయిన్ బ్రాంచి. ఫోన్: 9441420034	
1.	015416540006627	ఆరేపల్లి లక్ష్మి	20.00
		భవానీపురం బ్రాంచి. ఫోన్: 9490133259	
1.	124016540002825	గంపసంతల జయలక్ష్మి	54.00
1.	124016540003241	రెక్కా కుమారి	67.00

తేదీ.03-07-2025, స్థలం: విజయవాడ. అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,రీజనల్ ఆఫీస్, విజయవాడ

సంపాదకీయం

మళ్లీ సుంకాల గాండ్రింపు!

ఇంటా బయటా గట్టిగా మొట్టికాయలు పడుతున్నా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ధోరణిని వీడటం లేదు. రష్యాతో వాణిజ్యం జరిపే దేశాలపై 500 శాతం పన్నులు విధిస్తామని తాజాగా ప్రకటించి, తన తెంపరితనాన్ని చాటుకున్నాడు. రష్యా వద్ద ఇండియా, చైనా 70 శాతం చమురు కొంటున్నాయని, తద్వారా ఉక్రెయిన్‌తో యుద్ధం చేయటానికి సహాయం అందిస్తున్నాయని అనుచిత వ్యాఖ్యలు చేశాడు. అంతే కాదు; భారత్‌తో తమకు లాభసాటైన రీతిలో వాణిజ్య ఒప్పందం కుదరబోతుందని, తద్వారా భారత్‌లోకి ప్రవేశించి వ్యాపారం చేయొచ్చని విలేకరుల సమావేశంలో అన్నాడు. భారత్ వాణిజ్య వ్యవహారాలపై ట్రంప్ ఇంత బాహాటంగా మాట్లాడినా- మన ప్రధాని గానీ, విదేశాంగ మంత్రి గానీ చిన్నపాటి అభ్యంతరం కూడా వ్యక్తం చేయలేదు. చమురు అయినా, మరొక వస్తువైనా ఎక్కడ కొనాలన్నది పూర్తిగా భారత్ ఇష్టం. అందులో మరొక దేశపు జోక్యానికి, నిర్ణయ నిర్దేశాలకు తావు లేదు. చమురు కొనుగోళ్ళ విషయంలో మనం అమెరికా మాట వింటే - దాని తైనాతి కంపెనీలకు అధిక ధరలు చెల్లించాల్సి ఉంటుంది. అమెరికా ఆర్థిక ఆంక్షల నేపథ్యంలో మనకు రష్యా నుంచి గతం కన్నా తక్కువ ధరకే చమురు లభిస్తోంది. ఈ ప్రయోజనానికి పాడె కట్టేలా ట్రంప్ ఏకపక్ష వ్యాఖ్యానం చేయటం అమెరికా ఆధిపత్య ధోరణికి నిదర్శనం.

గత ఏప్రిల్‌లో ప్రకటించిన ప్రతీకార సుంకాలపై ట్రంప్ తనకు తానే వెనక్కు తగ్గి అమలుకు 90 రోజుల గడువు ప్రకటించాడు. ఆ గడువు ఈనెల తొమ్మిదితో తీరిపోతోంది. ఇకపై ఎలాంటి పొడిగింపూ ఉండబోదని పెడసరంగా బయటికి చెబుతున్నా- లోలోపల భయం గంట కొడుతూనే ఉందని పరిణామాలు పట్టి చూపిస్తున్నాయి. ట్రంప్ ఏకపక్షంగా ఊపుకున్న సుంకాల కొమ్మకు అమెరికాలోని కంపెనీలే అతలాకుతలమై, వేలాది కోట్లను నష్టపోయాయి. ప్రపంచంలోని అన్ని దేశాలతోనూ లావాదేవీలు ముడిపడి ఉన్న తరుణంలో - వెర్రి బుద్ధికి ఎక్కిందే తడవుగా నిర్ణయాలు తీసుకుంటే ఏమవుతుందో అనంతర పరిణామాలు కళ్లకు కట్టాయి. అమెరికాలోనే 20 లక్షల మంది వీధుల్లోకి వచ్చి ట్రంప్ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. 12 అమెరికా రాష్ట్రాలు ట్రంప్ సుంకాలపై అభ్యంతరం వ్యక్తం చేయటమే కాదు; ఇది చట్టసమ్మతం కాదని కోర్టుకెక్కాయి కూడా! ఈ నేపథ్యంలోనే అమెరికా ఫెడరల్ కోర్టు తెంపరి ట్రంప్‌కి గట్టిగా తలంటింది. ఇతర దేశాలతో వాణిజ్య సంబంధాలు ఎలా ఉండాలో ప్రతినిధి సభ నిర్ణయిస్తుందని, దానికి భిన్నంగా అధ్యక్షుడు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోరాదని చెక్ పెట్టింది. ట్రంప్ సుంకాలపై చైనా, కెనడా, మెక్సికో, వియత్నాం, దక్షిణ కొరియా వంటి దేశాలు ఎప్పటికప్పుడే తమ ప్రతిఘటనను స్పష్టం చేశాయి. 'మీ ఊరికి మా ఊరు ఎంత దూరమో- మా ఊరికి మీ ఊరూ అంతే దూరం' అన్న సహజ ఆత్మ గౌరవ సూత్రాన్ని ఆచరించి, చూపాయి. తమ దేశ ప్రయోజనాలే తమకు ముఖ్యమని, ఎలాంటి బెదిరింపులకు లొంగేది లేదని చైనా వెంటవెంటనే స్పష్టం చేసింది. దరిమిలా ట్రంప్ రకరకాల పిల్లిమొగ్గలతో వెనక్కు తగ్గక తప్పింది కాదు. గత నెలలో చైనాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొని, ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగ్గా ఉన్నాయని ప్రకటించుకున్నాడు.

ట్రంప్‌కు అనుంగు దోస్తులా భావించుకునే మోడీ ప్రభుత్వం మాత్రం భారత్ ఆత్మ గౌరవాన్ని తగు రీతిలో ప్రదర్శించకపోవటం విచారకరం. సుంకాల విషయంలో అమెరికా హూంకరించిన ప్రతిసారీ తమకు సంబంధం లేనట్టుగా తలొంచుకోవటం సమంజసం కాదు. చైనాతో అమెరికాకు చెడితే- ఆ వాణిజ్య అవకాశాలు మనకే వచ్చి పడతాయన్న ఉదారవాద సమర్థకుల వాదన కూడా వాస్తవంలో నిలబడేది కాదని తేలిపోయింది. అనేక దేశాలతో తనకున్న వాణిజ్యలోటును పూడ్చుకోవటానికి అదనపు సుంకాల విధింపునే ఒక అస్త్రంగా అమెరికా భావిస్తోంది. కానీ, అది ఆచరణలో అంత సులభమైన పని కాదనేది జరుగుతున్న పరిణామాలే చెబుతున్నాయి. ఈ పరిస్థితుల్లో భారత్ తన ప్రజల ఆదాయాలను పెంచి, రూపాయి విలువను పెంచుకునే అంతర్గత చర్యలకు పూనుకోవాలి. అమెరికా ఒత్తిడికి లొంగిపోకుండా- తన సొంత వాణిజ్య, దౌత్య వ్యూహాలతో కూడిన విదేశాంగ విధానంతో ముందుకు సాగాలి.

మంచి మాట



ఊహాజనితమైన దైవభావాలు, మత మూఢనమ్మకాలను అధిగమించి ముందడుగు వేస్తేనే మానవజాతికి మహోజ్వల భవిష్యత్తు.

- థామస్ అల్వా ఎడిసన్, ప్రసిద్ధ అమెరికన్ శాస్త్రవేత్త.

పోరాటాలకు నిరంతర స్ఫూర్తి అల్లూరి

స్ఫూర్తి

బి. బలరాం

అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో ఆయన సహచరులు మల్లుదొర, గంటందొర, అగ్గిరాజు, ఎండుపడాల్ తదితరులు (1922 నుంచి 1924 వరకు రెండేళ్ల పాటు) పాత తూర్పు గోదావరి, విశాఖ మన్యంలో జరిపిన తిరుగుబాటు... భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఒక చారిత్రక అధ్యాయంగా నిలిచిపోతుందని చరిత్రకారులు పేర్కొన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల వలస దోపిడీ, అమాయక ఆదివాసీలు గిరిజనులపై దౌర్జన్యాలు, దమనకాండకు వ్యతిరేకంగా సాగిన మహత్తర మన్య విప్లవ పోరాటమది.

పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం మోగల్లు గ్రామ వాస్తవ్యుడైన అల్లూరి (తల్లి పుట్టిల్లు విశాఖ జిల్లా పద్మనాభం మండలం పాండ్రంకి) సమీప కొవ్వాడ, భీమవరం, నర్సాపురం, రాజమండ్రి, కాకినాడ, విజయనగరంలో విద్యాభ్యాసం సాగింది. స్వాతంత్ర్య పోరాటం, 1917 సోవియట్ విప్లవం, కార్మిక వర్గరాజ్య ఆవిర్భావం ఆయనపై బలమైన ముద్ర వేశాయి. దేశ భక్తి కుటుంబం కావడంతో సహజంగానే మాతృదేశ భక్తితో బ్రిటీష్ సామ్రాజ్య వాదుల్ని, వారి దోపిడీని నరనరాన జీర్ణించుకుని తీవ్రంగా ద్వేషించాడు. అఖిల భారత కాంగ్రెస్ సభలకు హాజరయ్యాడు. దేశ పర్యటన చేసి పరిస్థితుల్ని నిశితంగా అధ్యయనం చేశాడు. ప్రజల స్థితిగతుల్ని ఆకళింపు చేసుకున్నాడు. తొలి దశలో గాంధీకి, కాంగ్రెస్‌కు అభిమానిగా ఉన్నా ఆ పోరాట పద్ధతుల ద్వారా స్వాతంత్ర్యం సిద్ధించదని కృతనిశ్చయానికి వచ్చి సాయుధ ప్రజా తిరుగుబాటు పంథా చేపట్టాడు.

అత్యంత హీన స్థితిలో జీవనం గడుపుతూ బ్రిటీష్‌వారి దుర్మార్గాలకు, దౌర్జన్యాలకు బలౌతూ దోపిడీకి గురౌతున్న మన్య ప్రజల విముక్తికి కంకణం కట్టుకున్నాడు. మన్యం బాట పట్టాడు. వారితో అతి సామాన్యుడిగా, నిరాడంబరుడిగ, ఒకడుగ కలగలిసిపోయాడు. గిరిజనుల నివాస ప్రాంత జీవన సమస్యలకు పరిష్కారం చెప్పి విద్య, మూలికా వైద్య, సేవ, సహాయ కార్యక్రమాలు చేసి ఆకట్టుకున్నాడు. ప్రజాభిమానం పొంది వారి చెడు అలవాట్లు మాన్పించాడు. ప్రజాపంథా

> **అత్యంత హీన స్థితిలో జీవనం గడుపుతూ బ్రిటీష్‌వారి దుర్మార్గాలకు, దౌర్జన్యాలకు బలౌతూ దోపిడీకి గురౌతున్న మన్య ప్రజల విముక్తికి కంకణం కట్టుకున్నాడు. మన్యం బాట పట్టాడు. వారితో అతి సామాన్యుడిగా, నిరాడంబరుడిగ, ఒకడుగ కలగలిసిపోయాడు. గిరిజనుల నివాస ప్రాంత జీవన సమస్యలకు పరిష్కారం చెప్పి విద్య, మూలికా వైద్య, సేవ, సహాయ కార్యక్రమాలు చేసి ఆకట్టుకున్నాడు. ప్రజాభిమానం పొంది వారి చెడు అలవాట్లు మాన్పించాడు. ప్రజాపంథా పద్ధతిలో వారిని కూడగట్టి తిరుగుబాటుకు సమాయత్తం చేశాడు.**

నేడు అల్లూరి సీతారామరాజు జయంతి

పద్ధతిలో వారిని కూడగట్టి తిరుగుబాటుకు సమాయత్తం చేశాడు. కేవలం బాణాలు, ఉండేల్ రాళ్ళ దెబ్బల ద్వారా సాయుధులైన సామ్రాజ్యవాదుల పోలీసు, మిలటరీ బలగాలను ఎదుర్కోలేమన్న నిర్ణయానికి అనుభవ పూర్వకంగా వచ్చాడు. ప్రజా కార్యాచరణ ద్వారా ఆయుధాలు చేపట్టేలా చేశాడు. అవసరానికి ఆయుధాల కోసం పోలీస్ స్టేషన్లపై గిరిజన గెరిల్లా సైన్యంతో వరుస దాడులు (అడ్డతీగల, రాజ వొమ్మంగి, కృష్ణదేవి పేట, రంపచోడవరం) నిర్వహించి తుపాకులు, ఇతర ఆయుధాలు సమకూర్చుకున్నారు.

తొలి దశలో మన్య పోరాటం కొన్ని విజయాలు సాధించినా పరిమిత ప్రాంతంలో పరిమిత గెరిల్లా సైన్యంతో వందల, వేల బ్రిటీష్ సైన్యం అత్యాధునిక తుపాకులు, ట్యాంకులు, ఫిరంగుల ముందు నిలబడలేకపోయింది. గ్రామాలకు గ్రామాలు తగులబెట్టి ప్రజల్ని చిత్రహింసలపాలు చేసి కొందరు గెరిల్లా వీరుల్ని పొట్టన పెట్టుకుంది. క్రమంగా బ్రిటీష్ సైన్యం పైచేయి సాధించింది. రెండేళ్ళపాటు ప్రాణ త్యాగాలతో సాగిన ఈ వీరోచిత మహత్తర ప్రతిఘటన, పోరాటం... విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజును 1924 మే 7న చెట్టుకు కట్టి కాల్చి చంపిన కొద్దిరోజుల అనంతరం ముగిసింది. ఎన్ని చిత్ర హింసలు, బాధలు పెట్టినా సామాన్య జనం, గిరిజనులు లొంగిపోకుండా అసమాన ధైర్యసాహసాలు కనబరిచారు. పోరాటాన్ని నడిపిన నాయకునిగ అధ్యయనం, ఆచరణ, అతి సామాన్య, నిరాడంబర జీవితం, త్యాగం, ప్రజాపంథాతో...ఎలాంటి ఎరలకు లొంగక ప్రాణ త్యాగానికి సైతం సిద్ధపడటం అల్లూరిలో చూస్తాం. అల్లూరి త్యాగం అజరామరం.

అల్లూరిని పాలకులు కీర్తిస్తున్నారు. అల్లూరి ఆశయాలకు మాత్రం తూట్లు పొడుస్తున్నారు. స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటీష్ పాలకులకు, ఎమర్జెన్సీలో కాంగ్రెస్‌కు లొంగుబాటును ప్రదర్శించిన వారికి వారసుడైన మోడీ చర్యలు ఆశ్చర్యం కల్గించేవి కాదు. మోడీ పలు సభల్లో అల్లూరిని కీర్తిస్తూ ఉపన్యసించారు. ఆకాశానికెత్తారు. కాని అల్లూరి సామ్రాజ్యవాదుల్ని నరనరాన ద్వేషించారు. వారిపై యుద్ధంలో ప్రాణాన్ని సైతం అర్పించారు. గిరిజనులను దోచుకోవడానికి వ్యతిరేకంగా వారి అటవీ హక్కులు, రక్షణ కోసం పోరాడారు. కాని నేడు మోడీ చేస్తున్నదేమిటి? గిరిజనులు, గిరిజనేతర పేదలు పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. లక్షల ఎకరాల అడవులు, పోడు భూముల నుండి గిరిజనులను ప్రాజెక్టుల (నీటి, టైగర్, ఏనుగులు) పేరుతో తరిమివేస్తున్నారు. అత్యంత విలువైన అటవీ ఖనిజ సంపద ఇనుము, బొగ్గు, బాక్సైటు, లేటరైట్ లను అదాని, అంబానీ తదితర కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. ఆపరేషన్ ఖగార్ పేరుతో వందల మంది అమాయక గిరిజనులను కాల్చి చంపుతున్నారు. జైళ్ళు, చిత్రహింసలపాలు చేస్తున్నారు. తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారు. న్యాయ సహాయం అందక వేల మంది సంవత్సరాల తరబడి జైళ్ళలో మగ్గుతున్నారు. ప్రశ్నిస్తున్న వారి గొంతు నొక్కుతున్నారు. జైళ్ళపాలు చేస్తున్నారు. గోదావరి జిల్లాలు, విశాఖ, ఉత్తరాంధ్రకే కాకుండా రాష్ట్రానికి, దేశానికి తలమానికంగా ఉన్న తెలుగువారి హక్కు విశాఖ ఉక్కును అమ్మేస్తున్నారు. భారత దేశం దశాబ్దాలుగా అనుసరిస్తున్న అలీన విధానం నుండి మోడీ ప్రభుత్వం వైదొలుగుతూ సామ్రాజ్యవాదులకు ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్యవాదులకు లొంగిపోతోంది. వారికి జూనియర్ భాగస్వామిగా మారిపోయింది. క్యూబాపై అమెరికా ఆంక్షలను వ్యతిరేకించడం లేదు. అమెరికా వత్తాసుతో పాలస్తీనాపై ఇజ్రాయిల్ దుర్మార్గంగా దాడి చేస్తూ 60 వేల మంది పౌరులు, వృద్ధులు, మహిళలు, పసి పిల్లలను పొట్టన పెట్టుకున్నా పాలస్తీనాకు సంఘీభావం తెలపడం లేదు. సహాయం చేయడం లేదు. గతంలో పాలస్తీనాకు అండగా ఉండే వైఖరి నుండి వైదొలగింది. ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా విరుచుకుపడినా నోరు మెదపలేదు. అమెరికా మనపై పన్నుల యుద్ధం చేస్తున్నా, ఒత్తిడి తెస్తున్నా, మన రైతాంగాన్ని దేశీయ చిన్న పరిశ్రమలను దివాలా తీయిస్తున్నా మౌనమే. పైగా, పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసి సామ్రాజ్యవాద బహుళజాతి, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా లేబర్ కోడ్‌లు తెస్తున్నారు.

మాటల్లో అల్లూరిని ఆకాశానికి ఎత్తుతూ...చేతల్లో సామ్రాజ్యవాద, దోపిడీ విధానాలతో...అల్లూరి స్ఫూర్తిని పాతాళానికి తొక్కుతున్నారు, దెబ్బతీస్తున్నారు. రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, జగన్మోహన్ రెడ్డి కూడా ప్రజా, గిరిజన వ్యతిరేక మోడీ విధానాలనే సమర్థించటం సిగ్గుచేటు. అంటే ఆచరణలో వీరు కూడా అల్లూరి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నట్లే భావించాలి.

అల్లూరి స్ఫూర్తితో దేశాన్ని లూటీ చేస్తున్న సామ్రాజ్యవాదులకు, కార్పొరేట్లకు వ్యతిరేకంగా పోరాడాలి. దేశ సంపదను కాపాడుకోవాలి. విశాఖ ఉక్కును, అడవులను, ఖనిజ సంపదను కార్పొరేట్ల పరం కాకుండా సంరక్షించుకోవాలి. గిరిజనులు, పేదలు జీవించే హక్కుకు అందరం అండగా నిలవాలి. స్వాతంత్ర్య సమర యోధులు, వీరులు కలలుగన్న విధంగా ప్రజలందరికీ తిండి, బట్ట, ఇల్లు, విద్య, వైద్యం, ఉపాధి, సాంఘిక భద్రత, జీవించే హక్కు, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, అంతరాలు లేని సమాజం కోసం వారి స్ఫూర్తితో పోరాడాలి. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించాలి.

పార్లమెంటులో అల్లూరి విగ్రహం పెట్టి ఆయన కీర్తిని దేశానికి చాటాలి. పాఠ్యాంశాల్లో అల్లూరి జీవిత చరిత్రను చేర్చి విద్యార్థులకు స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి కల్గించాలి. మన్య పోరాట ప్రాంత చిహ్నాలను భద్రపరచి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలి.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, సెల్: 9490098551 /

> **స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటీష్ పాలకులకు, ఎమర్జెన్సీలో కాంగ్రెస్‌కు లొంగుబాటును ప్రదర్శించిన వారికి వారసుడైన మోడీ చర్యలు ఆశ్చర్యం కల్గించేవి కాదు. మోడీ పలు సభల్లో అల్లూరిని కీర్తిస్తూ ఉపన్యసించారు. ఆకాశానికెత్తారు. కాని అల్లూరి సామ్రాజ్యవాదుల్ని నరనరాన ద్వేషించారు. వారిపై యుద్ధంలో ప్రాణాన్ని సైతం అర్పించారు. గిరిజనులను దోచుకోవడానికి వ్యతిరేకంగా వారి అటవీ హక్కులు, రక్షణ కోసం పోరాడారు. కాని నేడు మోడీ చేస్తున్నదేమిటి? గిరిజనులు, గిరిజనేతర పేదలు పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. లక్షల ఎకరాల అడవులు, పోడు భూముల నుండి గిరిజనులను ప్రాజెక్టుల (నీటి, టైగర్, ఏనుగులు) పేరుతో తరిమివేస్తున్నారు. అత్యంత విలువైన అటవీ ఖనిజ సంపద ఇనుము, బొగ్గు, బాక్సైటు, లేటరైట్ లను అదాని, అంబానీ తదితర కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. ఆపరేషన్ ఖగార్ పేరుతో వందల మంది అమాయక గిరిజనులను కాల్చి చంపుతున్నారు. జైళ్ళు, చిత్రహింసలపాలు చేస్తున్నారు. తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారు. న్యాయ సహాయం అందక వేల మంది సంవత్సరాల తరబడి జైళ్ళలో మగ్గుతున్నారు.**

అభిప్రాయం

అదానీ ప్రయోజనాల కోసమే

స్మార్ట్ మీటర్లు

స్మార్ట్ మీటర్ల దారిదోపిడి విధానంపై రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మడమ తిప్పింది. ప్రతిపక్షంలో వుండగా స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఇప్పుడు మాట మార్చి పని చేస్తున్న డిజిటల్ మీటర్లను తొలగించి ప్రజల కళ్ళుగప్పి స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు.

అదానీ కంపెనీకి స్మార్ట్ మీటర్ల నిర్వహణ కాంట్రాక్టును పదేళ్ల పాటు చంద్రబాబు ప్రభుత్వం కట్టబెట్టింది. విద్యుత్ రంగాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే ప్రైవేటీకరణకు ఇది ఒక మెట్టు. దీని పేరే ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్. సెల్‌ఫోన్ తరహాలో ముందుగానే డబ్బు చెల్లించి చార్జింగ్ చేయించుకుంటేనే కరెంటు వస్తుంది. అలానే ఏనాడూ మనం చూడని విధంగా పగలు ఒక రేటు, రాత్రి ఒక రేటు, వేసవి కాలం ఒక రేటు, చలికాలం మరొక రేటు వసూలు చేస్తారు. సాయంత్రం 6 గంటల నుండి 10 గంటల మధ్య ఎక్కువ కరెంటు వినియోగిస్తారు కాబట్టి, ఆ సమయంలో మరింత ఎక్కువ చార్జీలు వసూలు చేయటానికే ఈ మోసపూరిత విధానం.

విద్యుత్ రంగాన్ని పూర్తిగా ప్రైవేటు శక్తులకు అప్పగించటానికి మోడీ ప్రభుత్వం 2003 నాటి ఎలక్ట్రిసిటీ చట్టాన్ని మార్చి విద్యుత్ సవరణ బిల్లును ఆర్డినెన్స్ రూపంలో 2020న సంపూర్ణ లాక్‌డౌన్ సమయంలో తీసుకొచ్చింది. దీన్ని అడ్డం పెట్టుకొని దేశంలోని వినియోగదారులందరికీ స్మార్ట్ మీటర్లు మూడు సంవత్సరాల్లో బిగించాలని 2021 ఆగస్టు 17న కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీచేసింది. అయితే స్మార్ట్ మీటర్లను వినియోగదారులు అంగీకరిస్తేనే బిగించాలనే నిబంధనను అదానీ సంస్థ అధికారులు గాలికి వదిలేసి విద్యుత్ అధికారుల అండతో బిగించి వెళుతున్నారు. విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణ, ఉచిత విద్యుత్ పథకాల తొలగింపు, పేదలకు తక్కువ రేటుకి విద్యుత్ అందించే క్రాస్ సబ్సిడీ విధానం రద్దు, అందరికీ ఒకటే శ్లాబ్, స్మార్ట్ మీటర్లు బిగించాలని కేంద్రం తాఖీదులు ఇచ్చింది. అందుకు ఆర్.డి.ఎస్.ఎస్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం అమలులో భాగంగా ఆనాటి వైసిపి, కేంద్రంలోని మోడీ ప్రభుత్వ అండతో 18 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగింపునకు రంగం సిద్ధం చేశారు. ఒక్కొక్క మీటరు ఖర్చు, నిర్వహణ కలిపి రూ.35 వేలు నిర్ణయించారు. ఇదొక భారీ కుంభకోణం. అదానీకి, తమ బినామీ కంపెనీ షిరిడీ సాయి ఎలక్ట్రికల్ సంస్థలకు రూ.13,252 కోట్ల కాంట్రాక్టులు కట్టబెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా పంపుసెట్లకు మీటర్లు బిగించటంపై రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు. బిగించిన మీటర్లను పీకివేశారు. ఇక గత్యంతరం లేని స్థితిలో పంపు సెట్లకు మీటర్ల బిగింపు తాత్కాలికంగా ఆగినా ఈ ప్రమాదం పొంచే ఉంది.

కరెంటు చార్జీలు పెంచేది లేదని, బాదుడు ఆపుతామని గద్దెనెక్కిన టిడిపి కూటమి ప్రజలను మోసం చేసింది. అధికారంలో ఉన్న 9 నెలల్లోనే వినియోగదారులపై రూ.15,485 కోట్ల సర్దుబాటు చార్జీల భారం మోపింది. ఇదికాక 4 రకాల అదనపు సర్దుబాటు చార్జీలు 2019, 22, 23, 25 సంవత్సరాల్లో ట్రూ అప్, ఎఫ్.పి.పి.సి.ఎ చార్జీల కింద ప్రభుత్వం భరించాల్సిన చార్జీలను వినియోగదారులపై అదనంగా కోట్ల రూపాయలలో బాదుతున్నారు. ఆ విధంగా అసలు బిల్లు కంటే కొసరు బిల్లు ఎక్కువై వినియోగదారులు లబోదిబోమంటున్నారు. ఈ బాదుడుకి స్మార్ట్ మీటర్ల దోపిడీ తోడయ్యింది.

మోడీ ప్రభుత్వ విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలను కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ లాంటి మెజారిటీ రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ, రాష్ట్రంలోని డబుల్ ఇంజన్ సర్కార్ మోడీ మెప్పు కోసం, అదానీ సామ్రాజ్యాన్ని కాపాడటానికి రెట్టించిన ఉత్సాహంతో అమలు చేసే పనిలో తల మునకలై ఉంది. కేరళలో లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పథకాన్ని అమలు చేయటానికి నిరాకరించగా, పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయటానికి చేసిన ప్రయత్నాలను వామపక్ష సిపిఎం నాయకత్వాన విద్యుత్ ఉద్యోగుల సంఘాలు అంచలవారీ ప్రతిఘటన పోరాటాన్ని సాగించి చివరికి ఈ పథకాన్ని విరమించుకునేలా చేయగలిగారు. విద్యుత్ రంగంలో ఈ ప్రైవేటీకరణ విధానాలు అదానీ లాంటి బడా కార్పొరేట్ వర్గాలకు లాభాలు చేకూర్చటానికేనని స్మార్ట్ మీటర్ల పథకం తేటతెల్లం చేస్తున్నది. విద్యుత్ రంగంలో స్మార్ట్ మీటర్ల దారి దోపిడీ విధానాలను ఓడించటానికి...2000 సంవత్సరంలో చంద్రబాబు పాలనలో విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ సమన్వయం చేసుకొని సాగించిన గొప్ప పోరాటం అనుభవాల వెలుగులో... తాజాగా పశ్చిమ బెంగాల్‌లో ఈ పథకాన్ని తిప్పి కొట్టిన విలువైన అనుభవాలను అందిపుచ్చుకొని మరో బషీర్‌బాగ్ తరహా పోరాటానికి ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు నడుం బిగించాలి.

- ముప్పాళ్ళ భార్గవశ్రీ, సిపిఐ ఎంఎల్ నాయకులు, సెల్: 98481 20105.

సెక్యులర్, సోషలిస్టు పదాలు మన జీవన విధానాలు

వ్యాఖ్య

వి. ఆర్

సెక్యులర్, సోషలిస్టు, అనేవి రెండు పదాలు కాదు, చేరాల్సిన గమ్యం వైపు ఐక్యమత్యంగా సాగాల్సిన జీవన విధానాలు. వీటిని రాజ్యాంగ పీఠిక నుండి తొలగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆర్‌ఎస్‌ఎస్ డిమాండ్ చేస్తుంది. యజమాని ఆజ్ఞను అమలు చేయడం 'సేవకుల' విధి. అందుకే ఉపరాష్ట్రపతి ధన్‌ఖర్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తో పాటు అనుచర మీడియా బృందం రంగంలోకి దిగింది. ఇందిరా గాంధీ 21 నెలల ఎమర్జెన్సీని 'సంవిధాన్ హత్య' (రాజ్యాంగ హత్య గా) చెబుతున్న ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి నాయకులు రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని శాశ్వతంగా హత్య చేసేందుకు సిద్ధమవుతున్నారు. జాతీయోద్యమంలో భాగస్వాములు కాని వారు, బ్రిటిష్ పాలకులకు అరడజనుసార్లు క్షమాభిక్ష వేడుకున్న వారు, స్వాతంత్ర్య సమరంలో పురుడుపోసుకున్న సోషలిస్టు, సెక్యుర్ భావాలను రద్దు చేయాలని కోరుతుండడం తీవ్ర అభ్యంతరకరం.

తరాల నాటి మత రాజ్యాన్ని ఆధునిక కాలంలో నిర్మించాలనే లక్ష్యంతో పనిచేసే ఆర్‌ఎస్‌ఎస్ భారత రాజ్యాంగాన్ని గుర్తించడానికే చాలకాలంగా నిరాకరించింది. వాజ్‌పేయి ప్రధానిగా వున్న కాలంలోనే రాజ్యాంగ సమీక్ష పేరుతో మార్చడానికి ప్రయత్నించింది. మొన్నటి ఎన్నికల్లో 400 స్థానాలు సాధించి మొత్తం రాజ్యాంగాన్నే చుట్టచుట్టేయాలని ఆశించారు. దేశ ప్రజలు విజ్ఞతతో గత స్థానాల్లోనే 60 సీట్లు కోత కోసేశారు. అయినా బీహార్ నితీష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ల ఊతకర్రలతో రాజ్యాధికారాన్ని నిలబెట్టుకున్నారు. బిజెపి సంఖ్యా బలం బలహీనపడినా, దాని తీరు మారకపోగా మరింత ఉధృతంగా హిందూత్వ రాజ్య నిర్మాణం వైపు పరుగులు తీస్తున్నది. రాజ్యాంగం మొత్తాన్ని తక్షణం మార్చడం సాధ్యం కాదు కాబట్టి ముక్కముక్కగా మార్చుకుంటూ వస్తున్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఒకే పన్ను, ఒకే భాష, ఒకే ఎన్నిక, ఒకే విద్య ఇలా అనేక బహుళత్వాలు ఒకే విధానంగా మారిపోతున్నాయి. ఇప్పుడు ఏకంగా రాజ్యాంగ పీఠిక మీద దాడికి సిద్ధమయ్యారు.

సోషలిజం- సెక్యులరిజం

సోషలిజం, సెక్యులరిజం భావాలు జాతీయో ద్యమంలో పురుడు పోసుకున్నాయి. విజ్ఞప్తులు, విన్నపాలతో సాగుతున్న జాతీయోద్యమం 1905 తర్వాత క్రమంగా వేగం పుంజుకుంది. దీన్ని గమనించిన బ్రిటీష్ పాలకులు మత విభజన ద్వారా ప్రజల ఐక్యతను దెబ్బతీసి, తమ దోపిడి పాలన కొనసాగించుకోవడం కోసం 1905లో బెంగాల్ ను మత ప్రాతిపదికన విభజన చేశారు. సామ్రాజ్యవాదుల కపటత్వాన్ని కుల, మత, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలు ప్రతిఘటించారు. బుద్ధి మారని బ్రిటీష్ పాలకులు ఎనిమిది సంవత్సరాల వ్యవధిలో ముస్లిం లీగ్, హిందూ మహాసభ అనే మత సంస్థలకు ఊపిరి పోశారు. మత విద్వేషాలకు అంకుర్పారణ చేశారు. ఈ మత సంస్థలు మతం చాటున ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తుంటే దేశ ప్రజలు మాత్రం హిందూ, ముస్లిం, సిక్కు భాయి భాయి అంటూ నలుదిక్కులూ పిక్కటిల్లేలా నినదిస్తూ స్వాతంత్ర్యం కొరకు పోరాడారు.

స్వాతంత్ర్యం సాధించిన తర్వాత మనం నిర్మించబోయే వ్యవస్థ ఎలా వుండాలనే చర్చ జాతీయోద్యమంలో చాలా కాలంగా జరుగుతూ వచ్చింది. 1857 తిరుగుబాటు లక్ష్యం పాత భూస్వామ్య రాజరిక వ్యవస్థను పునరుద్ధరించడం. 1885 తర్వాత బ్రిటీష్ పాలన కింద ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం డిమాండ్, 1921 తర్వాత సంపూర్ణ స్వాతంత్ర్య సాధన అంతిమ లక్ష్యంగా మారింది. సంపూర్ణ స్వాతంత్ర్యం అంటే ఏమిటీ అనేదానికి భారత కమ్యూనిస్టు పార్టీ స్పష్టమైన, శాస్త్రీయమైన మార్గాన్ని చూపింది. 1922లో గయలో జరిగిన జాతీయ కాంగ్రెసు 37వ వార్షిక మహాసభలో 17 అంశాలతో కూడిన సామాజిక, ఆర్థిక ప్రణాళికను కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. ఆ అంశాలు నేటికీ ఆచరణీయమే.

మన దేశంలోని భిన్న మతాలు, జాతులు వాటి ఆచారాలు, విశ్వాసాలు, సంప్రదాయాలు, సాంస్కృతిక జీవన విధానాలకు చట్టబద్ధమైన రక్షణ కల్పించకుండా ప్రజల మధ్య ఐక్యతను సాధించలేమని జాతీయోద్యమ నాయకులు గుర్తించారు. అందుకే హిందూ-ముస్లిం-సిక్కు భాయి భాయి లాంటి నినాదాలు వచ్చాయి. జీవన విధానంలో సెక్యులరిజం అంతర్భాగమైంది. సెక్యులరిజం అనే పదాన్ని రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఎందుకు ప్రస్తావించలేదని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను ఓ జర్నలిస్టు ప్రశ్నిస్తే 'రాజ్యాంగంలోని ప్రతి పదంలో సెక్యులరిజం వుందని, రాజ్యాంగానికి అదే ఆత్మ అని' జవాబిచ్చారు.

భూస్వామ్య ప్రతినిధులు, సంస్థానాధీశులు రాజరికాన్ని కోరుతుంటే, నూతన వ్యాపార ధనాఢ్య వర్గాలు పెట్టుబడిదారీ వ్యవస్థను డిమాండ్ చేస్తుంటే, స్వాతంత్ర్యం కోసం సర్వం త్యాగం చేసిన ప్రజలు మాత్రం సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని కోరుకున్నారు. అందుకే తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తమ ప్రభుత్వ మార్గం సోషలిస్టు మార్గం అనాల్సి వచ్చింది.

రాజ్యాంగ మౌలిక స్వభావంపై మరింత స్పష్టత ఇవ్వడానికి రాజ్యాంగ పీఠికలో వున్న సార్వభౌమ, ప్రజాస్వామ్య, గణతంత్ర పదాలకు తోడుగా 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 'సామ్యవాద, లౌకిక, సమగ్రత' అనే పదాలను చేర్చారు. దీనిని సవాల్ చేస్తూ నాటి రాజ్యసభ ఎంపీ సుబ్రమణ్యస్వామి, అడ్వకేట్ అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ, బలరామ్ సింగ్ సుప్రీం కోర్టులో పిటిషన్లు వేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ తో కూడిన డివిజన్ బెంచ్ ఈ పిటషన్లను కొట్టి వేస్తూ "రాజ్యాంగ పీఠిక నుండి సోషలిస్టు, సెక్యులర్ పదాలను తొలగించాల్సిన అవసరం లేద"ని చెప్పింది. 1994లో ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా మధ్య జరిగిన కేసులో "లౌకిక స్వభావం మన రాజ్యాంగ మౌలిక స్వరూపం అని" మరోసారి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయినా ఆర్‌ఎస్‌ఎస్ తీరు మారలేదు.

మత ప్రాతిపదికన ఏర్పడిన పాకిస్తాన్ పరిస్థితి ఏమిటో కళ్ల ముందు కనిపిస్తున్నా, మత రాజ్యాన్ని దేశంలో నిర్మించాలనుకోవడం ఏ మాత్రం విజ్ఞత అనిపించుకోదు. ప్రజలను విభజించి పాలించాలనుకున్న బ్రిటీష్ సామ్రాజ్యవాదులు, జాతి రాజ్య నిర్మాణం పేర ఉన్మాదులుగా మారిన హిట్లర్, ముస్సోలినీలు చరిత్ర గర్భంలో కలిసిపోయిన విషయం మరువరానిది.

> **మన దేశంలోని భిన్న మతాలు, జాతులు వాటి ఆచారాలు, విశ్వాసాలు, సంప్రదాయాలు, సాంస్కృతిక జీవన విధానాలకు చట్టబద్ధమైన రక్షణ కల్పించకుండా ప్రజల మధ్య ఐక్యతను సాధించలేమని జాతీయోద్యమ నాయకులు గుర్తించారు. అందుకే హిందూ-ముస్లిం-సిక్కు భాయి భాయి లాంటి నినాదాలు వచ్చాయి. జీవన విధానంలో సెక్యులరిజం అంతర్భాగమైంది. సెక్యులరిజం అనే పదాన్ని రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఎందుకు ప్రస్తావించలేదని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను ఓ జర్నలిస్టు ప్రశ్నిస్తే 'రాజ్యాంగంలోని ప్రతి పదంలో సెక్యులరిజం వుందని, రాజ్యాంగానికి అదే ఆత్మ అని' జవాబిచ్చారు. రాజ్యాంగ మౌలిక స్వభావంపై మరింత స్పష్టత ఇవ్వడానికి రాజ్యాంగ పీఠికలో వున్న సార్వభౌమ, ప్రజాస్వామ్య, గణతంత్ర పదాలకు తోడుగా 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 'సామ్యవాద, లౌకిక, సమగ్రత' అనే పదాలను చేర్చారు.**

'పోలవరం' నిర్వాసితుల్లో వరద భయం!

- గోదావరికి పెరుగుతున్న వరద పోటు
- కొండలు, గుట్టలపై రోజులు గడపాల్సిందేనా?

పోలవరం స్పిల్ వే వద్ద దిగువకు వదులుతున్న వరద నీరు

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి

పోలవరం నిర్వాసితులను వరద భయం మళ్లీ వెంటాడుతోంది. జులై నెల రావడంతో గత వరద అనుభవాలను గుర్తు చేసుకుని తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఏటా జులై, ఆగస్టులో వరదలు వస్తున్నాయి. వరదలొచ్చే సమయానికి పూర్తి స్థాయిలో పరిహారం ఇచ్చి తొలిదశ ముంపునకు గురయ్యే గ్రామాలను ఖాళీ చేయిస్తామని టిడిపి కూటమి ప్రభుత్వం ఏడాది క్రితం ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదు. ఇప్పటికీ ఇంటి స్ట్రక్చర్ వాల్యూ, 18 ఏళ్లు నిండిన యువతకు పరిహారం, నిర్వాసితుల కాలనీల నిర్మాణం పూర్తి కాలేదు. దీంతో, నిర్వాసితుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గడిచిన రెండు, మూడు రోజులుగా గోదావరికి వరద ఉధృతి పెరుగుతోంది. పోలవరం స్పిల్‌వే వద్ద 48 గేట్ల నుంచి లక్షకుపైగా క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. గోదావరికి వరద మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో, ముంపు గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. పోలవరం ముంపు మండలాలుగా ఏలూరు జిల్లాలోని కుక్కునూరు, వేలేరుపాడు ఉన్నాయి. 41.15 కాంటూరులో కుక్కునూరు మండలంలో తొమ్మిది, వేలేరుపాడు మండలంలో 31 గ్రామాలు ముంపు బారిన పడతాయని లెక్కించారు. కాంటూరు లెక్కలపైనా విమర్శలు ఉన్నాయి. 2022లో వచ్చిన గోదావరి వరదకు కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా ఈ రెండు మండలాల్లోని అన్ని గ్రామాలూ మునిగిపోయాయి. 45.72 కాంటూరు పరిధిలో ఉన్నట్లు చెబుతున్న గ్రామాలు సైతం ఓ మోస్తరు వరదకే మునకకు గురయ్యాయి. దీనిపై నిర్వాసితులు పోరాడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం గుర్తించిన 41.15 కాంటూరు పరిధిలోని గ్రామాలకైనా పూర్తి స్థాయిలో పరిహారం ఇచ్చి ఖాళీ చేయించారా? అంటే అదీ లేదు. ప్రభుత్వం గుర్తించిన తొలిదశ ముంపునకు గురవుతున్నట్లు చెబుతున్న కుక్కునూరు మండలంలోని పది గ్రామాల పరిధిలో 3,168 కుటుంబాలు, వేలేరుపాడు మండలంలో 5,581 కుటుంబాలు ఉన్నాయి. వరద పెరుగుతుండడంతో ఈ రెండు మండలాల్లోని 8,749 కుటుంబాల పరిస్థితి అయోమయంగా మారింది. వరదలొచ్చినప్పుడు ప్రభుత్వం తీసుకుంటున్న తూతూమంత్రపు చర్యలతో అక్కడి జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రుద్రమ్మకోటతోపాటు అనేక గ్రామాలు కొండలు, గుట్టలపైనే నెలలు తరబడి కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. సరైన వసతులు లేక అనారోగ్యం పాలవుతున్నారు. ఆహారం కోసం అలమటిస్తున్నారు. రాష్ట్ర విభజన జరిగి 11 సంవత్సరాలు దాటినా పోలవరం నిర్వాసితులకు నేటికీ న్యాయం జరగలేదు. పోలవరం నిర్వాసితుల పరిహారానికి రూ.30 వేల కోట్లకుపైగా ఖర్చవుతుందని రాష్ట్ర ప్రభుత్వం తేల్చింది. పోలవరం కేంద్ర పరిధిలోని ప్రాజెక్టు. కేంద్ర ప్రభుత్వం సక్రమంగా నిధులు ఇవ్వడం లేదు. పోలవరం నిర్వాసితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు.

ఇంటి నిర్మాణం పూర్తి కాలేదు

నాకు ఆర్ అండ్ ఆర్ పరిహారమే ఇచ్చారు. ఇంటికి సంబంధించిన స్ట్రక్చర్ వాల్యూ ఇవ్వలేదు. చల్లావారిగూడెం కాలనీలో నిర్మిస్తామని చెప్పిన ఇంటి నిర్మాణం పూర్తి కాలేదు. నా ఇద్దరు పిల్లలకు 20 ఏళ్లు దాటేశాయి. 18 ఏళ్లు నిండిన యువతకు ఇవ్వాల్సిన పరిహారం ఇవ్వలేదు. వరద వస్తే ఎ బ్లాక్ ముందుగానే మునిగిపోతోంది. ఏంచేయాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది.

-షేక్ ఖాసీం, కుక్కునూరు ఎ బ్లాక్

ఆందోళనగా ఉంది

వరద పెరుగుతుండటంతో తీవ్ర ఆందోళనగా ఉంది. ఏటా వరదకు పునరావాస కాలనీలకు తరలిపోవాల్సి, అక్కడే నెలలు తరబడి ఉండాల్సి వస్తోంది. ఇప్పటికీ ఇంటి స్ట్రక్చర్ సొమ్ము అందలేదు. చల్లావారిగూడెం నిర్వాసితుల కాలనీలో కరెంటు, రోడ్లు ఏవీ పూర్తి కాలేదు. ఇంటి స్లాబ్ నుంచి వర్షపు నీరు లీకవుతోంది. మాకు ఇవ్వాల్సినవి ఇచ్చేస్తే వెళ్లిపోతాం. ఏటా ఈ బాధలు పడలేం.

-గుమ్మల నర్సయ్య, రాపాకగొమ్మి, వేలేరుపాడు మండలం

కల్తీ మద్యం తయారీ కేంద్రంపై దాడి

ప్రజాశక్తి - పరవాడ (అనకాపల్లి)

పరవాడ మండల కేంద్రంలో గుట్టుచప్పుడు కాకుండా నడుస్తున్న కల్తీ మద్యం తయారీ కేంద్రంపై ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అధికారులు బుధవారం రాత్రి దాడులు జరిపారు. స్పిరిట్‌తో నకిలీ మద్యం తయారు చేసి, ఖాళీ బాటిళ్లలో నింపి, ఆపై బాటిల్‌కు సీల్ వేసి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల అమలాపురంలో

జరిపిన దాడుల్లో పట్టుబడిన వారిచ్చిన సమాచారంతో ఈ సోదాలు చేశారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు. కల్తీ మద్యం తయారీ వెనుక టిడిపి కూటమి నాయకుల అండదండలు ఉన్నాయని, మండలంలోని మద్యం దుకాణాలు సిండికేట్‌గా ఏర్పడి ఈ మాఫియాను కొనసాగిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

ఐద్వా ఆందోళన

కల్తీ మద్యం తయారీదారులపై చర్యలు తీసుకోవాలంటూ మండలంలోని సబ్ స్టేషన్ జంక్షన్‌లో ఐద్వా ఆధ్వర్యాన రాస్తారోకో నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు మాణిక్యం మాట్లాడుతూ కల్తీ మద్యం తయారు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

వ్యక్తి దారుణ హత్య

ప్రజాశక్తి - అనంతపురం

శ్రీసత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలంలో వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నల్లచెరువు మండలం టి. ఎర్రగుంటి పల్లికి చెందిన విశ్వనాథ్ ఓబుళదేవరచెరువు మండలంలో వివాహం చేసుకున్నారు.

ముదిగుబ్బ మండలంలోని బైపాస్ దగ్గర అటవీ ప్రాంతంలో ఆయనను గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. తల, మొండెం వేరు చేశారు. సమాచారం అందుకున్న ధర్మవరం డిఎస్‌పి హేమంత్‌కుమార్, ముదిగుబ్బ టౌన్ సిఐ శివరాముడు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. పోలీసుల దర్యాప్తులో వివరాలు తెలియాల్సి ఉంది.

గంట్యాడ, రాజాం మండల సమాఖ్యలకు 'ఆత్మనిర్బర్' అవార్డులు

ప్రజాశక్తి- గంట్యాడ, రాజాం (విజయనగరం)

విజయనగరం జిల్లాలోని గంట్యాడ, రాజాం మండల సమాఖ్యలకు జాతీయ స్థాయిలో ఆత్మ నిర్బర్ సంఘటన్ అవార్డులు లభించాయి. రాష్ట్రంలో జిల్లాలోని రెండు మండల మహిళా సమాఖ్యలు ఎంపిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ, భారత ప్రభుత్వం అమలు చేస్తున్న దీన్ దయాళ్ అంత్యోదయ యోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా ఈ అవార్డులు ప్రకటించారని అన్నారు. స్వయం సహాయక సంఘాలు, గ్రామ సమాఖ్యలు, క్లస్టర్ స్థాయి సమాఖ్యలు గ్రామీణ మహిళల జీవనోపాధిని మెరుగుపరిచిన విధానాన్ని గుర్తించి ఉత్తమ సమాఖ్యలను ప్రోత్సహించడమే ఈ అవార్డుల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. దేశవ్యాప్తంగా నాలుగు ప్రాంతాల నుండి మొత్తం 22 సిఎల్‌యఫ్‌లను (మండల మహిళా సమాఖ్యలు /క్లస్టర్ మహిళా సమాఖ్యలు) ఎంపిక చేయగా, ఐదేళ్లు పైబడిన కేటగిరీలో విజయనగరం జిల్లా గంట్యాడ మండల మహిళా సమాఖ్య ప్రథమ బహుమతి, రాజాం మండల మహిళా సమాఖ్య తృతీయ బహుమతిని సాధించాయని వెల్లడించారు. ఈ అవార్డుల ప్రదానోత్సవం ఈనెల 10న న్యూ ఢిల్లీలో జరుగుతుందని, ఎంపికైన సమాఖ్యల కార్యవర్గ సభ్యులకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి స్వయంగా అవార్డులు ప్రదానం చేయనున్నారని తెలిపారు.

నేడు అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ మాడ్యుల్ విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అన్నదాత సుఖీభవ పథకానికి గ్రీవెన్స్ మాడ్యుల్‌ను శుక్రవారం విడదల చేయనున్నట్లు వ్యవసాయ శాఖ డైరెక్టర్ డిల్లీరావు తెలిపారు. రెవెన్యూ అంశాలపైనా క్షేత్ర స్థాయి వ్యవసాయ అధికారులు కొంత మేర అవగాహన కలిగి ఉండాలని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రధానంగా ఉండే సమస్యలను గురించి వివరిస్తూ.. గ్రామం మొత్తానికి పరిష్కారం కాని ఆర్ఓఆర్ రెవెన్యూ రికార్డులు, 1బి లేని గ్రామాలు, మున్సిపాలిటీల్లో కలవడం వల్ల వెబ్ ల్యాండ్ లేని గ్రామాలు, భూముల రీసర్వే వల్ల సమస్యలు పరిష్కారం కాని గ్రామాలు, ఎస్టేట్, ఇనామ్ భూముల రద్దు చట్టం పరధిలోని గ్రామాలు, సొసైటీ భూములు, నోషనల్ ఖాతాలు తదితర అంశాలపై వెబ్ ల్యాండ్ లో ప్రతిబంధకాలు ఎదురవుతున్నట్లు చెప్పారు.

చెంచుల కదలికలపై నిషేధం లేదు

- వారికి ఇబ్బందులు కలగనివ్వం : శాంతిప్రియ పాండే

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

నల్లమల అటవీ ప్రాంతంలో జనసంచారంపై నిషేధం పర్యాటకులను దృష్టిలో ఉంచుకుని తీసుకుంటున్న చర్య మాత్రమేనని అటవీశాఖ అధికారులు తెలిపారు. చెంచుల కదలికలపై కూడా నిషేధం విధించారంటూ జరుగుతున్న ప్రచారంపై స్పందించిన ఆ శాఖ అధికారులు చెంచుల కదలికలపై ఎటువంటి నిషేధం విధించలేదని చెప్పారు. ఈ నెల నుండి మూడు నెలల పాటు పులులు సంతానోత్పత్తిలో పాల్గొంటాయని దానిని దృష్టిలో ఉంచుకుని ఈ చర్యను తీసుకున్నట్లు తెలిపారు. చేపల సంతానోత్పత్తి సమయంలో సముద్రంలో వేటను నిషేధిస్తున్న విషయాన్ని వారు ప్రస్తావిస్తున్నారు. ఈ సీజన్ అంతా పులులు సంతానోత్పత్తికి ప్రయత్నిస్తాయని, అందుకే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామే తప్ప చెంచుల జీవన విధానంపై ప్రభావం ఉండదని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. అటవీశాఖ అదనపు పిసిసిఎఫ్ శాంతిప్రియ పాండే ఇదే విషయమై మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలో పులులు. చెంచుల సంక్షేమం కోసం పటిష్టచర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దేశంలోని మరే ప్రాతంలోనూ ఈ తరహా చర్యలు అమలు కావడం లేదన్నారు. చెంచుల అభివృద్ధికి, సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇదే సమయంలో పులల సంఖ్యను పెంచేందుకు, వాటిని కాపాడేందుకు కూడా గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తాజాగా జనసంచారంపై నిషేధంపై స్పందిస్తూ చెంచుల నుంచి దీనిపై కొత్తగా డిమాండ్లు కూడా ఏమీ లేవని ఆమె వివరించారు.అలాగే నిషేదం నేపథ్యంలో ఇప్పటివరకు ఎవరిని నల్లమల నుంచి బయటకు తరలించలేదని, అలా తరలించడం సాధ్యం కాదని శాంతిప్రియ చెప్పారు. ప్రస్తుతం అటువంటి ఆలోచన కూడా చేయడం లేదని ఆమె వివరించారు. అక్కడి వారిలో చాలామంది అటవీశాఖలో పనిచేస్తుండగా, ఇతరులు చిన్నచిన్న పనులు చేసుకుంటున్నారని ఆమె వివరించారు. ఇదే సమయంలో సంక్షేమ కార్యక్రమాలు మరింతగా అమలు చేయడమే తమ లక్ష్యమని ఆమె వ్యాఖ్యానించారు.

మాట్లాడుతున్న నాగేశ్వరరావు

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

- ముఠా కార్మికుల సమావేశంలో ఎవి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-విజయవాడ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తోన్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. విజయవాడ గవర్నర్ పేటలోని అంబికా ప్లే వుడ్ ముఠా సెంటర్ వద్ద గురువారం ముఠా కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి బడా కంపెనీల యజమానులకు అనుకూలంగా మారుస్తుందని అన్నారు. దీని వల్ల కార్మికుల శ్రమ దోపిడీ విపరీతంగా జరుగుతుందని, యజమానులు కోట్లకు పగడలెత్తుతున్నారని పేర్కొన్నారు. ఉద్యోగ, కార్మిక శ్రమ శక్తిని దోచుకుతినే విధంగా చట్టాలను మారుస్తున్నారని ఇది ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేసి, దేశంలో ప్రభుత్వ ఆస్తులన్నీ ఆదాని, అంబాని లాంటి కుబేరులకు కట్టబెట్టే కార్యక్రమంలో మోడీ ప్రభుత్వం బిజీ అయ్యిందని విమర్శించారు. కార్మికులకు పోరాడే హక్కు లేకుండా చేసి ఉద్యమాలను నిర్వీర్యం చేయాలని చేస్తున్న కుట్రలను కార్మిక వర్గం ఐక్యంగా తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమ్మెలో విజయవాడలోని ముఠా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మెకు దేశవ్యాప్తంగా అన్ని ఉద్యోగ, కార్మిక, రైతు, వ్యవసాయ ఇతర అనేక సంఘాలు సంపూర్ణ మద్దతునిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంటర్ సిటీ అధ్యక్షులు కె దుర్గారావు, ముఠా వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు ఎం బ్రహ్మయ్య, నాయకులు సిహెచ్ నరసింహులు జి వెంకటేశ్వరరావు (కొండ), నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ఈగల్ టీమ్ డిఐజి రవికృష్ణ

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దడమే ఈగల్ టీమ్ ముఖ్య ఉద్దేశమని ఆ టీమ్ డిఐజి రవికృష్ణ చెప్పారు. ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్‌లో ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్, ఈగల్ టీమ్ ఎస్‌పి నాగేశ్వరరావుతో కలిసి ఆయన గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలులో తనిఖీలు నిర్వహించారు. అనంతరం రవికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈగల్ టీమ్ ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు 21,736 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించామని, డ్రోన్ సహాయంతో పంటను గుర్తించి వాటిని నాశనం చేస్తున్నామని తెలిపారు. ఈగల్ టీమ్ 370 గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచిందన్నారు. గంజాయి అక్రమ రవాణా నిర్మూలనకు ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ 1972 ఏర్పాటు చేసిందన్నారు. ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ మాట్లాడుతూ ఏలూరును మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేసేందుకు తాము పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామని తెలిపారు.

సెమినార్‌లో మాట్లాడుతున్న లక్ష్మణరావు

అల్లూరి జీవితం యువతకు ఆదర్శనీయం

- మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - భీమవరం

అల్లూరి సీతారామరాజు జీవితం యువతకు ఆదర్శనీయమని, ఆయన అడుగుజాడల్లో నడిచి అల్లూరి ఆశయ సాధనకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యాన అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. తొలుత ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తితో కలిసి లక్ష్మణరావు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'అల్లూరి త్యాగం-నేటి యువత కర్తవ్యం' అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ముఖ్య వక్తగా లక్ష్మణరావు హాజరై మాట్లాడారు. అసమానతలు లేని సమాజమే లక్ష్యంగా అల్లూరి, భగత్‌సింగ్‌లు తమ జీవితాలను అర్పించారని తెలిపారు. ప్రభుత్వాలు అనుసరిస్తోన్న విద్య, ప్రజా వ్యతిరేక విధానాలపై వారి స్ఫూర్తితో యువత పోరాడాలని పిలుపునిచ్చారు. కుల, మత విభేదాలు, ఆర్థిక అసమానతలు, దోపిడీ లేని సమాజం కోసం పోరాడటమే అల్లూరికి మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటమే మార్గమన్నారు. అల్లూరి స్ఫూర్తితో సమాజంలో జరుగుతున్న దోపిడీ, అన్యాయంపై ప్రశ్నించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ పట్టణాధ్యక్షులు బి.గణేష్ అధ్యక్షతన జరిగిన సదస్సులో రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ వాణిశ్రీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రసాద్, ఎస్ఎఫ్ఐ పూర్వపు నేతలు కె.సూర్య, శ్రీనివాసరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

బడుగులను బలితీసుకోవడమే సామాజిక న్యాయమా?

టిడిపి ఎమ్మెల్యే బండారు శ్రావణి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ సిఎం జగన్ ఐదేళ్ల నుంచి దళితులను అణగదొక్కడమే పనిగా పెట్టుకున్నారని టిడిపి ఎమ్మెల్యే బండారు శ్రావణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిఎం పదవి కోసం జనుపల్లి శ్రీనివాస్‌ను కోడికత్తి శ్రీనుగా మార్చి ఐదేళ్లు జైల్లో పెట్టారని, విజయవాడలో గులకరాయి డ్రామా, ఇప్పుడు అంబులెన్స్ డ్రామా చేస్తున్నారని ఆరోపించారు. చనిపోయిన వ్యక్తి దళితుడు కాబట్టే కేసు పక్కదారి పట్టించేందుకు ఎన్నో కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. జగన్‌కు మానవత్వం ఉంటే కారు ఆపి కార్యకర్తను పరామర్శించి, వెంటనే ఆసుపత్రికి పంపించేవారని తెలిపారు. సింగయ్య భార్యను ఇంటికి పిలిపించి బెదిరించి లోకేష్ మనుషులు బెదిరించారని ఆమెతో స్క్రిప్టు చదివించారని ఆరోపించారు. దళితులపై అంత ప్రేమ ఉంటే సింగయ్య ఇంటికి జగన్ వెళ్లాలని పేర్కొన్నారు.

డాలర్ డీలా

బలపడుతోన్న యూరో, స్విస్ కరెన్సీలు

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక విధానాలు, సుంకాలు, ఫెడరల్ రిజర్వ్‌పై ఒత్తిడి తదితర అంశాలు డాలర్‌ను బలహీనపర్చుతున్నాయి. ట్రంప్ దెబ్బకు ఈ ఏడాదిలో డాలర్ సురక్షిత ఆస్తి స్థితిని దెబ్బతీసిందని.. ఇది రికార్డు స్థాయిలో క్షీణతకు దారి తీస్తోందని రిపోర్టులు వస్తోన్నాయి. అయినప్పటికీ డాలర్ ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా కొనసాగుతుంది. మరోవైపు యూరో, స్విస్ ఫ్రాంక్ వంటి ఇతర కరెన్సీలు బలపడుతున్నాయి. ట్రంప్ రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత 2025 తొలి అరు మాసాల్లో డాలర్ విలువ 10.8 శాతం క్షీణించింది. ఇది 1973 తర్వాత అత్యంత కనిష్ట స్థాయి కావడం విశేషం. 2025 ఏప్రిల్ 2న ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల నుండి దిగుమతులపై కఠినమైన సుంకాలను ప్రకటించారు. ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీసింది. ఈ సుంకాలు ఆ దేశంలోని వినియోగదారులకు అధిక ఖర్చుల రూపంలో భారంగా మారాయి. ఈ పరిణామాలు యుఎస్ కరెన్సీపై ప్రతికూల ప్రభావం చూపిందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

ట్రంప్ అస్థిర ఆర్థిక విధానాలతో రాబోయే దశాబ్దంలో యూఎస్ అప్పులను ట్రిలియన్ల డాలర్ల మేరకు పెంచే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది వాషింగ్టన్ రుణ స్థిరత్వంపై ఆందోళనలను పెంచింది. యుఎస్ ట్రెజరీ మార్కెట్ నుండి పెట్టుబడిదారుల విముఖతకు దారి తీసింది. ఫెడరల్ రిజర్వ్ స్వాతంత్ర్యంపై ట్రంప్ దాడులు డాలర్ సురక్షిత ఆస్తి స్థితిని బలహీనపరిచాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవలి కాలంలో డాలర్‌తో పోల్చితే యూరో విలువ 13 శాతం పెరిగింది.

పెరుగుతున్న గోదావరి, శబరి

ప్రజాశక్తి - చింతూరు, దేవీపట్నం (అల్లూరి జిల్లా)



గండి పోచమ్మ ఆలయంలోకి చేరిన గోదావరి నీరు

వారం రోజులుగా ఎగువన కురుస్తోన్న భారీ వర్షాలకు తోడు స్థానికంగానూ వానలు పడుతుండటంతో గోదావరి, శబరి నదుల ప్రవాహం స్వల్పంగా పెరుగుతూ వస్తోంది. అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గండి పోచమ్మతల్లి అమ్మవారి ఆలయ మండపంలోకి గోదావరి వరద నీరు ప్రవేశించింది. గురువారం సాయంత్రానికి అమ్మవారి ఆలయ మండపంలోకి వరద నీరు వచ్చి చేరిందని దేవస్థానం ఇఒ లక్ష్మీ కుమార్ తెలిపారు. అమ్మవారి ఆలయ కింది భాగంలోని సిమెంటు రోడ్డు పూర్తిగా మునిగిపోయిందని పేర్కొన్నారు. వర్షంతో చింతూరు మండలంలోని వాగులు, వంకలు క్రమేపీ పెరుగుతున్నాయి. శబరి నదిలో నీరు ఎర్రగా మారి క్రమంగా నీటిమట్టం పెరుగుతోంది. సోకిలేరు, సీలేరు నదుల్లో ప్రవాహం పెరిగింది. పొల్లూరు జలపాతంలో నీటి ఉధృతి అధికమైంది. మరో రెండు రోజులపాటు వర్షాలు ఇలాగే కొనసాగితే సోకులేరు వాగు పొంగి విఆర్.పురం, చింతూరు మండలాలకు వెళ్లే రహదారులు మూసుకుపోయే అవకాశముంది. గోదావరి పెరుగుతూ వస్తుండటంతో పోలవరం నిర్వాసితుల్లో ముంపు భయం నెలకొంది.

పతంజలి ప్రకటనలపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ : ఇతర పోటీ కంపెనీలపై విషం చిమ్మే యోగా గురు రాందేవ్ బాబాకు చెందిన పతంజలి గ్రూపుపై మరోమారు కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. డాబర్ చ్యవన్‌ప్రాశ్‌కు వ్యతిరేకంగా పతంజలి ఆయుర్వేద్ జారీ చేసిన ప్రకటలన్నింటినీ నిలిపివేయాలని ఢిల్లీ హైకోర్టు గురువారం ఆదేశాలు జారీ చేసింది. ఆ ప్రకటనలను ప్రసారం చేయకుండా జస్టిస్ పుష్కర్ణ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తమ కంపెనీ ఉత్పత్తులను పతంజలి కంపెనీ అవమానిస్తోందంటూ డాబర్ కంపెనీ ఇటీవల ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన న్యాయమూర్తి ఆ కంపెనీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయుర్వేద గ్రంథాల్లో పేర్కొన్నట్లుగా తాము మాత్రమే చ్యవన్‌ప్రాశ్ తయారు చేస్తున్నామని పతంజలి సంస్థ ప్రకటనల్లో క్లెయిం చేసుకోవడాన్ని డాబర్ కంపెనీ తప్పుబట్టింది. చ్యవన్‌ప్రాశ్ ఉత్పత్తులు తయారు చేసే పరిజ్ఞానం ఇతర కంపెనీలకు లేదని పతంజలి పేర్కొనడంపై డాబర్ హైకోర్టును ఆశ్రయించింది. పతంజాలి ప్రకటనలను నిలిపివేయడంతో పాటు తమ పరువుకు భంగం కలిగించినందుకు రూ.2కోట్ల పరిహారాన్ని సైతం ఇప్పించాలని దావాలో కోరింది. ఈ కేసును జులై 14న మరోసారి కోర్టు విచారించనుంది. ఇటీవల హమ్‌దార్డ్ కంపెనీపై రామ్‌దేవ్ బాబా విద్వేష ప్రకటన చేశారు. ఆ కంపెనీ ఉత్పత్తి షర్బత్ జిహాద్ అంటూ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంతక్రితం కోవిడ్ ఔషధాలపైనా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రకటనలపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వేసిన కేసులోనూ రాందేవ్ బాబా ఏకంగా కోర్టుకు క్షమాపణాలు చెప్పిన విషయం తెలిసిందే.

బ్లూ ఫ్లాగ్ ప్రమాణాలు కొనసాగిస్తాం

- రుషికొండ బీచ్ సందర్శనలో మంత్రి దుర్గేష్

ఆర్‌కె బీచ్‌లో పర్యటిస్తున్న మంత్రి దుర్గేష్

ప్రజాశక్తి - మధురవాడ (విశాఖపట్నం)

రుషికొండ బీచ్‌లో బ్లూ ఫ్లాగ్ ప్రమాణాల స్థాయిని కొనసాగించడమే కాకుండా తీరం సుందరీకరణకు మరిన్ని చర్యలు చేపడతామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గురువారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్‌లతో కలిసి విశాఖలోని రుషికొండ బీచ్‌లో ఆయన పర్యటించారు. అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణాలు నడుపుతున్న వాళ్లు, లైఫ్ గార్డులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం బీచ్ రోడ్డులో తిరగనున్న డబుల్ డెక్కర్ ఇవి బస్సులను పరిశీలించారు. పర్యాటక ఆకర్షణగా నిలవబోతున్న హప్ ఆన్, హప్ ఆఫ్ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు త్వరలోనే విశాఖ నగరంలో సేవలందించనున్నాయని తెలిపారు. బ్లూఫాగ్ బీచ్ సర్టిఫికేషన్ అంటే ఎన్నో పారామీటర్స్ చూసి అందించే అంతర్జాతీయ స్థాయి గుర్తింపు అని, దీంతో ప్రభుత్వానికి ఆదాయ వనరులు పెరిగి, స్థానికంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు.

ఈ సర్టిఫికెట్ ఉన్న బీచ్‌లను విదేశీ పర్యాటకులు ఎక్కువగా సందర్శించే వీలుందన్నారు. ఈ క్రమంలో డెన్మార్క్‌కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్ఇఇ) సంస్థ అందించిన బ్లూఫాగ్ సర్టిఫికేషన్‌ను నిర్ణీత ప్రమాణాలు పాటించి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాష్ట్రంలో మరిన్ని బీచ్‌లకు బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ వచ్చేందుకు చర్యలు తీసకుంటామని తెలిపారు.

స్విమ్స్ డైరెక్టర్ అభ్యర్థన మేరకు...

తాత్కాలికంగా సమ్మె వాయిదా

రిలే నిరాహార దీక్షలు కొనసాగింపు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

స్విమ్స్ కాంట్రాక్టు కార్మికులు రోజుకు గంటపాటు వినూత్నంగా నిరసనలు తెలపాలని నిర్ణయించడంతో... యాజమాన్యం వారిపై 'ఎస్మా' ప్రయోగించింది. దీంతో ఆగ్రహించిన కాంట్రాక్టు కార్మికులు గురువారం ఉదయం 'సమ్మెకు సై' అన్నారు. యాజమాన్యం చేసిన తప్పిదాన్ని సరిచేసేంత వరకూ, రాతపూర్వక హామీ నెరవేర్చే వరకూ సమ్మెను విరమించేది లేదని ప్రతినబూనారు. దీంతో కార్మికులను స్విమ్స్ డైరెక్టర్ ఆర్వి కుమార్ చర్చలకు పిలిపించారు. డైరెక్టర్, ఆర్‌డిఒ రామ్మోహన్, ఎఎస్‌బి మనోహర్ ఆచారి సమక్షంలో మధ్యాహ్నం 12.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకూ చర్చలు జరిగాయి. స్విమ్స్ డైరెక్టర్ అభ్యర్థన మేరకు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేయాలని, యథావిధిగా రిలే నిరాహారదీక్ష కొనసాగించాలని స్విమ్స్ కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు తీర్మానించినట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి తెలిపారు. ఎఎస్‌పి, ఆర్‌డిఒలు స్పందిస్తూ సమ్మె చట్టబద్ధమైనదేనని, వారి డిమాండ్లు న్యాయమైనవేనని, పరిష్కరించాల్సిన బాధ్యత తమదేనని, వెంటనే ఈ సమస్యను టిటిడి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

కార్మికుల సమక్షంలో మాట్లాడుతున్న స్విమ్స్ డైరెక్టర్ ఆర్వి కుమార్

లక్ష మంది టెకీలపై వేటు



- ఆరు నెలల్లోనే కోతలు
- ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన

వాషింగ్టన్ : టెక్నాలజీ రంగంలోని కంపెనీలు భారీ లాభాలను గడిస్తున్నప్పటికీ.. మరింత ఆదాయాల కోసం పొదుపు చర్యలకు దిగుతున్నాయి. ఈ క్రమంలోనే వేలాది మంది ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి. కేవలం ఆరు నెలల సమయంలోనే లక్ష మంది పైగా ఉద్యోగులపై వేటు వేశాయని రిపోర్టులు వచ్చాయి. గతేడాది ఆర్థిక మాంద్యం భయాలతో వేలాది మందిని రోడ్డున పడేసిన కంపెనీలు.. తాజాగా కృత్రిమ మేధను బూచీగా చూపి, అదే విధంగా పునర్ వ్యవస్థీకరణ పేరుతో వేటు వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది తొలి అర్ధభాగంలో ఇప్పటికే లక్ష మందికి పైగా ఉద్యోగులను తొలగించాయి. అత్యధికంగా సిబ్బందిపై వేటు వేసిన వాటిలో మైక్రోసాఫ్ట్, అమెజాన్, మెటా, ఇంటెల్ వంటి సంస్థలున్నాయి.

టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 4 శాతానికి సమానమైన 9,100 మందిని తొలగిస్తున్నట్లు ఈ వారంలోనే తెలిపింది. ఈ ఏడాదిలో తొలగింపులు నాలుగో సారి కావడం ఆందోళనకరం. జనవరిలో 1 శాతం మందిని తొలగించగా.. మేలో 6,000 మందిని, జూన్‌లోనూ 300 మంది సిబ్బందిపై వేటు వేసింది. గతేడాది కూడా ఈ కంపెనీ దాదాపు 10,000 మందిని అర్ధంతరంగా తొలగించింది.

ఎలక్ట్రానిక్ చిప్‌ల తయారీ సంస్థ ఇంటెల్ ఇప్పటికే జర్మనీలోని ఆటోమోటివ్ చిప్ యూనిట్‌ను మూసేసి అందులోని మొత్తం సిబ్బందిని తొలగించింది. కంపెనీ హెడ్ క్వార్టర్స్‌లోనూ దాదాపు 100 మందికి ఎసరు పెట్టింది. జులై మధ్యలో కంపెనీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న మొత్తం సిబ్బందిలో 20శాతం మందిని ఇంటికి పంపించే పనిలో ఉంది. అమెజాన్ ఈ ఏడాదిలో ఇప్పటి వరకు నాలుగు సార్లు ఉద్వాసనలు చేపట్టింది. ఆయా దశల్లో మొత్తంగా 14,000 మంది పైగా సిబ్బందిపై వేటు వేసింది. రానున్న రోజుల్లోనూ మరింత ఎక్కువ తొలగింపులు ఉండొచ్చని సంకేతాలు ఇచ్చింది. ఐబిఎం ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 8.000 మందిని తొలగించింది. భారత్‌కు చెందిన ఇన్ఫోసిస్ ఇటీవల 240 మంది ఎంట్రీ లెవల్ ఉద్యోగులను తొలగించింది. ఫిబ్రవరిలోనూ 300 మంది ఫ్రెషర్స్‌ను ఇంటికి పంపించింది. గూగుల్ వరుస ఉద్వాసనలకు పాల్పడినప్పటికీ స్పష్టమైన సంఖ్య బయటికి రాలేదు. మెటా దాదాపు 3600 మంది సిబ్బందిని రోడ్డున పడేసింది. హెచ్‌పి 2000 మందిని తొలగించింది. టిక్‌టాక్ తన డబ్లిన్ కార్యాలయంలో 300 మందిపై వేటు వేసింది. ఓలా ఎలక్ట్రిక్ వెయ్యి మందికి పైగా ఉద్యోగులకు కోత పెట్టింది. సేల్స్‌ఫోర్స్, బ్లూఆర్జిన్ సంస్థలు 1000 మంది చొప్పున తొలగించాయి. ఈ పరిణామాలు టెకీలను బెంబేలెత్తిస్తున్నాయి. తమ ఉద్యోగం ఎప్పుడు ఊడుతోందోననే భయాందోళనలో ఉన్నారు.

నేటి ధర్నా యథాతథం

- సమ్మె ఆగదు
- నిర్దిష్టమైన జీతం ప్రకటిస్తేనే పునరాలోచన
- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు (జులై 4వ తేది) విజయవాడలో తలపెట్టిన ధర్నా

యదావిధిగా కొనసాగుతుందని, సమస్యలు పరిష్కరించకపోతే తలపెట్టిన సమ్మె కూడా ఆగదని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ప్రకటించింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు గురువారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. డిఎంఎం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు నిర్ధిష్టమైన జీతం ప్రకటించకుండా, కేటగిరిలలో జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దే అంశాన్ని పేర్కొనలేదని తెలిపారు. ఆ విషయాలపై ఎటువంటి ప్రస్తావన కూడా చేయకుండానే సమ్మె విరమించడానికి తాము చేసిన విజ్ఞప్తికి నాయకులు సానుకూలంగా స్పందించారంటూ ప్రకటించడం సబబు కావదని ఆయన పేర్కొన్నారు. ఇదే విషయాన్ని తాము డిఎంఎకు కూడా స్పష్టం చేసినట్లు తెలిపారు. 'నిర్దిష్టమైన జీతం ప్రకటించి, కేటగిరిలలో జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దే ప్రక్రియ పూర్తి చేసి, న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకున్నప్పుడు మాత్రమే సమ్మె విరమణ గురించి ఆలోచిస్తాం' అని ఆయన పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో శుక్రవాంర భవిష్యత్తు కార్యాచరణఖు ప్రకటిస్తామని పేర్కొన్నారు. అంతకు ముందు ఫెడరేషన్ నాయకులు పురపాలక శాఖ మంత్రి పి.నారాయణను విజయవాడలోని సిఆర్‌డిఎ కార్యాలయంలో కలసి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం జీతాలు పెంచడానికి సానుకూలంగా ఉన్నప్పుడు సమ్మెలు చేయడం మంచిది కాదన్నారు. త్వరలో మంత్రుల ఉపసంఘం సమావేశమై జీతాలను ప్రకటిస్తామని తెలిపారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. గత ఏడేళ్లుగా జీతాలు పెరగక ఇంజనీరింగ్ కార్మికులు అవస్థలు పడుతున్నారని, ఏడేళ్ల కిందట కేటగిరీలు నిర్ణయించడంలోను కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని చెప్పారు. వెంటనే కార్మిక సంఘాలతో సంయుక్త సమావేశం నిర్వహించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. 4వ తేదీలోపు సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు, పోరాటాలు ఉధృతం చేయాల్సి వస్తోందని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఇంజనీరింగ్ సెక్షన్ నాయకులు టి.చిన్ని, నల్ల శ్రీను, ఎం.వెంకట్రావు, రవి తదితరులు ఉన్నారు.

సార్వత్రిక సమ్మెకు మద్దతు

- ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జులై 9న సార్వత్రిక సమ్మెకు వ్యవసాయ కార్మికులు మద్దతు ఉంటుందని ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ తెలిపారు. గురువారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ జులై 9న సమ్మె కార్పొరేట్ దోపిడీ, గ్రామీణ ధనిక వర్గాలకు వ్యతిరేకంగా అన్ని రకాల ఉత్పత్తి వర్గాలు తిరుగుబాటు అని అన్నారు. హిందుత్వ శక్తుల విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా సమిష్టి పోరాటమని అన్నారు. సార్వత్రిక సమ్మెకు మద్దతు వెల్లువెత్తుతోందని, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ఉద్యోగులు, రైతులు, కౌలుదారులు, వృత్తిదారులతో సహా ఉత్పత్తి వర్గాలన్నీ ఒకే వేదికపై ఐక్యంగా పోరాటానికి దిగుతున్నాయని అన్నారు. మోడీ మోడల్ దోపిడీ పాలనకు గట్టి సమాధానం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. "భారత రాజ్యాంగం చెప్పేది సమానత్వం, మోడీ పాలన అమలుపరిచేది అసమానత్వం," అని ఎద్దేవా చేశారు. "ఉపాధి హామీపై మోడీ ప్రభుత్వం పగ తీర్చుకుంటోంది. బడ్జెట్ కుదింపు, ఆధార్ అనుసంధానం పేరుతో ఏకంగా 7 కోట్ల కూలీలను తొలగించారు. ఇప్పుడు ఏడాది మొదటి ఆరు నెలలు బడ్జెట్‌లో 60 శాతం మాత్రమే ఖర్చు చేయాలని ఆదేశించడం చట్ట విరుద్ధం. 70-80 శాతం పని దినాలు ఏప్రిల్ నుండి జూలై వరకూ ఉంటాయి. పట్టణాల్లోనూ ఉపాధి హామీ చట్టం ప్రవేశపెట్టాలి. కనీసం రూ.2.5 లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాలి" అని అన్నారు.

పురిటి బిడ్డల పాలిట ప్రాణ సంకటం

- పెను ముప్పుగా వాయు కాలుష్యం
- తక్కువ బరువుతో పుడుతున్న 17 శాతం శిశువులు
- నెలలు నిండకుండానే 13 శాతం పిల్లల జననం
- ఐఐటి-ఢిల్లీ, అంతర్జాతీయ జనగణన శాస్త్ర సంస్థ అధ్యయనంలో వెల్లడి



తక్కువ బరువుతో నెలలు నిండకుంటూనే జన్మించి ప్రాణాపాయ స్థితిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న శిశువు (ఫైల్ ఫొటో)

న్యూఢిల్లీ : పురిటి బిడ్డల పాలిట వాయు కాలుష్యం, దానికి తోడు అధిక ఉష్ణోగ్రతలు వంటి పర్యావరణ సమస్యలు ప్రాణ సంకటంగా మారుతున్నాయి. దేశంలో వైద్య సదుపాయాలు లేకపోవడం, పోషకాహార లేమి వంటి సమస్యలతో ప్రసవ సమయంలో తల్లులు, చిన్నారుల మరణిస్తున్న ఘటనలు తరుచూ వింటూనే ఉన్నాం. కేంద్రంలో మోడీ నేతృత్వంలోని బిజెపి పాలనలో అంగన్‌వాడీ కేంద్రాలను నిర్లక్ష్యం చేయడం, మహిళ, శిశువుల ఆరోగ్యానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం వల్ల ఇప్పటికే పేద కుటుంబాలకు అనేక సమస్యలు ఎదురౌతున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు పేద గర్భిణీలు, శిశువుల పాలిట పర్యావరణ సమస్యలు కూడా పెనుముప్పుగా పరిణిమిస్తున్నాయని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) - ఢిల్లీ, అంతర్జాతీయ జనగణన శాస్త్రాల సంస్థ (ఐఐపిఎస్) నిర్వహించిన హెల్త్ సర్వేలో వెల్లడైంది. 2019-21 మధ్య కాలంలో దేశంలో నిర్వహించిన ఈ సర్వేలో అనేక విషయాలు వెల్లడయ్యాయి. వర్షపాతం, ఉష్ణోగ్రతలు వంటి వాతావరణ పరిస్థితులు, వాయు కాలుష్యం వంటి అంశాలు జనన సమయంలో తీవ్ర ప్రతికూలతలకు దోహదపడుతున్నాయని తేలింది. దాదాపు 13 శాతం మంది పిల్లలు నెలలు నిండకుండానే జన్మిస్తున్నారని, 17 శాతం మంది పిల్లలు తగిన బరువుతో పుట్టడం లేదని సర్వేలో తేలింది. సర్వే వివరాలను పిఎల్‌ఓఎస్ గ్లోబల్ పబ్లిక్ హెల్త్ అనే జర్నల్‌లో ప్రచురించారు. దేశంలో ఉత్తర ప్రాంత జిల్లాల్లో జీవించే పిల్లలు ఎక్కువగా వాయు కాలుష్యానికి గురవుతున్నట్లు గుర్తించారు. పిఎం 2.5 వుంటే అది అత్యంత ప్రమాదకరమైన వాయు కాలుష్యంగా పరిగణిస్తారు. శిలాజ ఇంధనాలు, జీవ వ్యర్థాలు వంటి వాటిని మండించడం వల్ల ఈ వాయువులు వస్తాయి. ఎగువ గంగా నదీ పరీవాహక ప్రాంతంలో అంటే ఉత్తరప్రదేశ్, బీహార్, ఢిల్లీ, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో పిఎం 2.5 కన్నా ఎక్కువగా వుందని, అదే దేశంలోని దక్షిణ, ఈశాన్య ప్రాంతాల్లో తక్కువ స్థాయిలో వాయు కాలుష్యం వుందని పరిశోధకులు కనుగొన్నారు.

ఉత్తరాది రాష్ట్రాల్లో నెలలు నిండకుండా పుట్టే జననాలు ప్రధానంగా హిమాచల్ ప్రదేశ్‌లో 39 శాతం కాగా ఉత్తరాఖండ్-27, రాజస్థాన్-18, ఢిల్లీ 17 శాతంగా వున్నాయి. మిజోరాం, మణిపూర్, త్రిపురల్లో ఈ ధోరణి చాలా తక్కువగా నమోదైంది. అత్యంత తక్కువ బరువుతో పుట్టే పిల్లల శాతం పంజాబ్‌లో అత్యంత ఎక్కువగా 22శాతం నమోదైంది. ఆ తర్వాత స్థానాల్లో ఢిల్లీ, దాద్రా నాగర్‌హవేలీ, మధ్యప్రదేశ్, హర్యానా, యుపిలు వున్నాయి. ఈశాన్య ప్రాంత రాష్ట్రాలు అన్నింటికంటే మెరుగ్గా వున్నాయని అధ్యయనకర్తలు పేర్కొన్నారు.

గర్భాశయం వాయు కాలుష్యానికి గురి కావడానికి, జనన ఫలితాలకు మధ్య గల సంబంధాన్ని విశ్లేషించడానికి జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే డేటాను ఉపయోగించుకున్నారు. దాదాపు 13శాతం మంది పిల్లలు నెలలు నిండకుండానే పుడుతుంటే, 17 శాతం మంది పిల్లలు తక్కువ బరువుతో పుడుతున్నారని వారు పేర్కొన్నారు. పైగా పిం 2.5 ఎక్స్‌పోజర్‌లో క్యూబిక్ మీటర్‌కు 10 మైక్రోగ్రాముల పెరుగుదల వల్ల తక్కువ బరువుతో పుట్టేవారి సంఖ్య 5శాతం, నెలలు నిండకుండా పుట్టేవారి సంఖ్య 12శాతం పెరిగింది.

లక్ష్యిత ప్రాంతాల్లో తక్షణమే జోక్యం చేసుకుని వాయు కాలుష్యం తగ్గేలా చర్యలు తీసుకోవాలని అధ్యయనకర్తలు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఉత్తరాది జిల్లాల్లో జాతీయ వాయు శుద్ధి కార్యక్రమం ముమ్మరం చేయాలని కోరుతున్నారు. 2019లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పిఎం స్థాయిలను తగ్గించడం ద్వారా గాలి నాణ్యతను మెరుగుపరచడం దీన్ని ఉద్దేశం. ప్రజారోగ్య ప్రణాళికల్లో వాతావరణ మార్పులకు సంబంధించిన వ్యూహాలు అనుసరించాలని పరిశోధకులు కోరుతున్నారు. అలాగే వాయు కాలుష్యం, వాతావరణ మార్పుల వల్ల తలెత్తే ముప్పుల గురించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరుతున్నారు.

తెలంగాణలో అంగన్‌వాడీ హెల్పర్లకు శుభవార్త

- ప్రమోషన్లకు వయోపరిమితి పెంపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అంగన్‌వాడీ హెల్పర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. అంగన్‌వాడీ టీచర్లుగా ప్రమోషన్ పొందే గరిష్ట వయోపరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) సంబంధిత ఫైల్‌పై గురువారం సంతకం చేశారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4322 మంది అంగన్‌వాడీ హెల్పర్లకు టీచర్లుగా ఉద్యోగోన్నతి పొందే అవకాశం ఏర్పడనుంది. గతంలో 45 ఏళ్లు దాటిన తర్వాత ప్రమోషన్ కోసం అవకాశాలు లేకపోయినా, ఇప్పుడు వారికీ మళ్లీ అవకాశం లభించనుంది. గరిష్ట వయో పరిమితిని పెంచాలని అంగన్‌వాడీ హెల్పర్ యూనియన్ల విజ్ఞప్తి మేరకు సాధ్యసాధ్యాలను పరిశీలించాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. అర్హతలు ఉన్న 50 ఏళ్ల లోపు హెల్పర్లకు టీచర్ పదోన్నతి ఇవ్వడంలో ఎలాంటి అడ్డంకులూ లేవని అధికారులు నివేదిక సమర్పించారు. ఇటీవలే అంగన్‌వాడీ టీచర్ల రిటైర్మెంట్ వయస్సును 60 నుంచి 65 ఏళ్లకు పెంచిన నేపథ్యంలో.. 50 ఏళ్ల వయస్సులో టీచర్‌గా ఉద్యోగోన్నతి పొందే హెల్పర్లు.. ఇంకా 15 ఏళ్లు విధులు నిర్వర్తించవచ్చని సూచించారు. 45 సంవత్సరాల వయస్సు దాటిన అర్హులైన హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వడంలో ఎలాంటి ఇబ్బంది లేదని అధికారులు స్పష్టం చేయడంతో ఫైల్‌పై మంత్రి సీతక్క సంతకం చేశారు. దీంతో త్వరలో అధికారిక ఉత్తర్వులు విడుదల కానున్నాయి.

21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. ఆగస్టు 21 వరకు నెల రోజుల పాటు సభా కార్యకలాపాలు జరగనున్నాయి. ఈ మేరకు పార్లమెంట్ సమావేశాల షెడ్యూల్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలినట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దిన వేడుకలు ఉన్నందున 13, 14 తేదీల్లో సమావేశాలు ఉండవని తెలిపారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రవాద దాడిపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. ఈ సమావేశాల్లోనే బీమా సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశముంది. బీమా రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని 100 శాతానికి పెంచుతున్నట్లు తెలుస్తోంది. బిల్లు ముసాయిదా సిద్ధంగా ఉంది. పహల్గాం ఉగ్రదాడి, ఆ తరువాత చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన విషయాలపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో చర్చించాలని ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్-పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై కూడా ఈ సందర్భంగా చర్చించాలని పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో వర్షాకాలపు సమావేశాలు వాడి వేడిగా జరిగే అవకాశముంది. గతలో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు రెండు భాగాలుగా జరిగాయి. మొదటి సమావేశం జనవరి 31న ప్రారంభమై ఫిబ్రవరి 13 వరకూ కొనసాగింది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల రెండవ భాగం మార్చి 10న ప్రారంభమై ఏప్రిల్ 4న ముగిసింది.

సంపన్నులకు వరాలు-సామాన్యులకు వాతలు !

- ట్రంప్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ ఆమోదం

వాషింగ్టన్ : అమెరికా ప్రభుత్వం తీసుకొస్తున్న 'బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్' పూర్తిగా బడా పెట్టుబడిదారులకే ప్రయోజనం చేకూర్చనున్నట్లు విమర్శలొస్తున్నాయి. దీనిని స్వల్ప మెజారిటీ 51-50 ఓట్ల తేడాతో సెనెట్ బుధవారం ఆమోదించిన సంగతి తెలిసిందే. దీని ద్వారా 975 బిలియన్ల డాలర్ల మేరకు వుండే పన్ను ప్రయోజనాలను కేవలం ఒక్క శాతం మంది కుబేరులు అనుభవించనున్నారు. అదే సమయంలో 0.2 శాతం మంది సంపన్నులు 211 బిలియన్ల డాలర్లను అందుకోనున్నారు. మరోవైపు ఖర్చులను తగ్గించేందుకు ఈ బిల్లు మెడికెయిడ్, అఫర్డబుల్ కేర్ యాక్ట్ వంటి సామాజిక కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున కోతలు విధించాలని కోరుతోంది. దీనివల్ల కోటి 60లక్షల మందికి పైగా ప్రజలకు ఆరోగ్య బీమా లేకుండా పోతుంది. ఈ పరిస్థితి ప్రతి ఏటా 50వేలకు పైగా నివారించదగ్గ మరణాలకు దారి తీస్తుందని ఒక అధ్యయనంలోకూడా వెల్లడైంది. ఇప్పటికే సామాన్యులు ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన పరస్పర సుంకాల భారాన్ని మోస్తున్నారు. అమెరికన్ వర్కర్లను పరిరక్షించడం, సక్రమ వాణిజ్యం అన్న నినాదాలతో ఈ సుంకాల యుద్ధాన్ని ట్రంప్ మొదలు పెట్టినా వాస్తవానికి దిగుమతుల ధరలు పెరగడానికి మాత్రమే దారి తీసింది. సంపన్నులకు పన్నుల్లో కోతలు విధించడం, సామాన్యులకు సంక్షేమ కార్యక్రమాలను కుదించడం ద్వారా ఈ బిగ్ బ్యూటిఫుల్ బిల్ అమెరికాలో ఆదాయ అసమానతలను మరింత అధ్వాన్నం చేస్తుందని, సామాజిక ఉద్రిక్తతలను పెచ్చరిల్లేలా చేస్తుందని విమర్శకులు పేర్కొంటున్నారు. ఇటీవల కాలం వరకు అధ్యక్షుడు ట్రంప్‌కు అత్యంత సన్నిహితుడిగా వున్న ఎలాన్ మస్క్ కూడా ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అమెరికాను దివాలా తీయించేందుకే కాంగ్రెస్ ఇటువంటి చర్యలు తీసుకుంటోందని విమర్శించారు.

ఇజ్రాయిల్ ఉన్మాద ఘాతుకం

- మరోమారు గాజాలో భీకర దాడులు
- 48 గంటల్లో గాజాలో 300 మంది మృతి

గాజా : ఇజ్రాయిల్ రక్తదాహానికి అంతులేకుండా పోతోంది. అమెరికా అండదండలతో యుద్ధోన్మాదంతో ఊగిపోతున్న ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ ప్రభుత్వం పాలస్తీనియన్లను లక్ష్యంగా చేసుకొని మరోమారు గాజాలో భీకరదాడులకు పాల్పడింది. గురువారం సాయంత్రానికి గడిచిన 48 గంటల్లో ఇజ్రాయిల్ ఉన్మాద దాడుల కారణంగా 300 మందికి పైగా మరణించారు. వీరిలో చిన్నారులు, మహిళలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఈ విషయాన్ని గాజా ప్రభుత్వ మీడియా కార్యాలయం తెలిపింది. 48 గంటల వ్యవధిలో ఇజ్రాయిల్ 26 రక్తపాత మారణహోమాలకు పాల్పడిందని పేర్కొంది. గత 24 గంటల్లో గాజా స్ట్రిప్ అంతటా ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 118 మంది పాలస్తీనీయన్లు మరణించగా, మరో 581 మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది. వీరిలో 73 మంది గురువారం తెల్లవారు జామున జరిపిన దాడుల్లోనే మరణించారని పేర్కొంది. సహాయ పంపిణి కేంద్రాల వద్ద జరిపిన దాడుల్లో 33 మంది ఉన్నారని వెల్లడించారు. అల్-మవాసిపై జరిపిన దాడిలో 13 మంది, ముస్తఫా హాఫీజ్ పాఠశాలపై జరిగిన దాడిలో 16 మంది మరణించారు. ఈ దాడుల గురించి ప్రత్యక్ష సాక్షి అహ్మద్ మన్సూర్ అనే వ్యక్తి మాట్లాడుతూ 'మేం భీకరమైన వైమానిక దాడులను ఎదుర్కొన్నాం. అవి భూకంపంలా అనిపించింది. డ్రోన్ దాడి అని కొందరు చెబుతున్నా.. కానీ నిజానికి అవి షెల్లింగ్, క్షిపణుల దాడుల్లా విధ్వంసకరంగా ఉన్నాయి. ప్రతీ దాన్ని అవి దగ్ధం చేశాయి. ఎలాంటి సహాయం లభించకపోవడం బాధితులు గంటల కొద్దీ మంటల్లో చిక్కుకునిపోయారు. మమ్మల్ని రక్షించడానికి ఎవ్వరూ లేరు' అని తెలిపారు.

ఉక్రెయిన్ దాడిలో రష్యన్ నేవీ డిప్యూటీ హెడ్ మృతి



మాస్కో : రష్యాలోని కుర్స్క్ ప్రాంత నావికాదళానికి చెందిన డిప్యూటీ హెడ్ మిఖాయిల్ గుడ్కోవ్ (42) మరణించారని ఆ దేశ రక్షణ శాఖ ధృవీకరించింది. మూడేళ్ళకు పైగా ఉక్రెయిన్‌పై సాగిస్తున్న యుద్ధంలో మరణించిన రష్యన్ సీనియర్ కమాండర్లలో ఆయన ఒకరు. మార్చిలోనే ఆయనను నేవీ డిప్యూటీ హెడ్‌గా పుతిన్ నియమించారు. సరిహద్దు ప్రాంతంలో యుద్ధ కార్యకలాపాల్లో ఆయన చనిపోయారని ప్రభుత్వ మీడియా సంస్థ రియా తెలిపింది. కుర్స్క్‌లోని కమాండ్ పోస్ట్‌పై ఉక్రెయిన్ జరిపిన క్షిపణి దాడిలో గుడ్కోవ్‌తో సహా పలువురు రష్యా అధికారులు మరణించారని సమాచారం. కమాండర్‌గా తన బాధ్యతలు నిర్వహిస్తూ గుడ్కోవ్ కన్నుమూశారని దేశ పసిఫిక్ ఫ్లీట్ ఒక ప్రకటనలో పేర్కొంది. కాగా ఉక్రెయిన్ ఆర్మీ దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదు.

కొల్లేరుకు శాశ్వత పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వైఖరి మార్చుకోవాలని కోరారు. ఈ సమస్యపై 2007లో అప్పటి పర్యావరణ శాఖ మంత్రి జైరాం రమేష్‌ను కలిసి సమస్యను విన్నవించినట్లు చెప్పారు. 5వ కాంటూరుకు పెంచడం వల్ల అనేక వేలమంది జీవనోపాధి కోల్పోవాల్సి వస్తుందన్నారు. 3వ కాంటూరుకు కుదిస్తే ప్రజలకు జీవనోపాధి సమస్య ఉందని, పర్యావరణంతో పాటు కొల్లేరు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని ధైర్యంగా సిపిఎం మాత్రమే ప్రకటించిందన్నారు. సిఎం కూడా ఈ మధ్య మానవతాధృక్పదంతో వ్యవహరిస్తామన్నారే తప్ప 3వ కాంటూరుకు కుదిస్తామని చెప్పలేదన్నారు. ఎగువన ఉన్న పరిశ్రమల వ్యర్థాలు కొల్లేరులో చేరడంతో కొన్ని చోట్ల చేపలు చనిపోతున్నాయని అన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ. కొల్లేరు పరిధిలో 10 మండలాలు ఉంటే, పెద్ద రైతులు ఉన్న నందివాడ మండలాన్ని మినహాయించి, మండవల్లి, కైకలూరు మండలాల్లో పేదల భూములను కొల్లేరులో కలిపారన్నారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎ.రవి, కౌలు రైతుల సంఘం రాష్ట్ర నాయకులు బి.బలరాం, కార్యదర్శి ఎం.హరిబాబు, జాతీయ మత్స్యకారుల సంఘం అధ్యక్షురాలు వెంకటలక్ష్మీ, కొల్లేరు వడ్డీ కుల సంఘం అధ్యక్షులు ఎం.సంజీవ్‌కుమార్, కొల్లేరు సాధికారిక సంఘం కన్వీనర్ బలే ఏసురాజు, చేపల రైతుల సంఘం రాష్ట్ర నాయకులు నంబూరి వెంకటరామరాజు (తాడినాడ బాబు), పత్తికోళ్లంక మాజీ సర్పంచి మహాలక్ష్మీరాజు, ఎపి మత్స్యకారులు, మత్స్యకార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు, కొల్లేరు నాయకులు మోరు రామరాజులు ప్రసంగించారు. ఏలూరు ఎంపిపి పెన్మత్స శ్రీనివాసరాజు, కొల్లేరు జిరాయితి రైతుల సంఘం నాయకులు ఎంఎన్‌ఎస్ గంగాధరరావు, కొల్లేరు నాయకులు బలే బలరామయ్య, సముద్రుడు, తిమోతి, మోరు కొండలరావు, పల్లెం రాజు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు శివ నాగరాణి, పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

థాయిలాండ్‌లో కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం

బ్యాంకాక్ : ఈ వారం ప్రారంభంలో కొత్త మంత్రివర్గానికి రాజరిక ఆమోద ముద్ర లభించిన నేపథ్యంలో గురువారం థాయిలాండ్ రాజు మహా వజిరలాంగ్‌కార్న్ కొత్త మంత్రివర్గంలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాని షినవత్రను విధుల నుండి సస్పెండ్ చేస్తూ రాజ్యాంగ కోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో డిప్యూటీ ప్రధాని సూరియా జుయాన్ గ్రూన్ గ్రుయాన్‌కిట్ నేతృత్వంలో 14 మంది కొత్తగా నియమితులైన మంత్రులు రాజు ఎదురుగా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రులు తమ విధులను చేపట్టడానికి ముందుగా పాటించాల్సిన రాజ లాంఛనం ఇది. ప్రధానిగా వైదొలగినా షినవత్ర సాంస్కృతిక శాఖ మంత్రిగా మంత్రివర్గంలో కొనసాగుతారు. కంబోడియాతో గల సరిహద్దు సమస్యలపై ఆ దేశ నేతతో టెలిఫోన్‌లో సంభాషణలు జరిపినందుకు గానూ ఆమె నైతిక ప్రమాణాలు ఉల్లంఘించిదని ఆరోపిస్తూ, విధుల నుండి తొలగించాలని కోరుతూ 36మంది సెనెటర్లు గత నెల్లో పిటిషన్ దాఖలు చేశారు.

ఫ్రాన్స్‌లో ఎయిర్ ట్రాఫిక్ సిబ్బంది సమ్మె

- వందలాది విమానాల రద్దు
- పరిష్కరించడంలో ఏవియేషన్ అధికారుల వైఫల్యం

ఎయిర్ ట్రాఫిక్ సిబ్బంది సమ్మెతో పారిస్‌లోని రోసీ చార్లెస్ డిగౌల్ విమానాశ్రయంలో నిలిచిపోయిన విమానాలు.

పారిస్ : ఫ్రాన్స్ ఎయిర్ ట్రాఫిక్ సిబ్బంది గురువారం సమ్మె నిర్వహించారు . దీంతో వందలాది విమానాలు రద్దయ్యాయి. యూరప్‌లోనే అత్యంత రద్దీగా ఉండే పారిస్‌లోని రోసీ చార్లెస్ డిగౌల్ విమానాశ్రయంతో సహా పలు ప్రాంతాల్లో సమ్మె ప్రభావం కనబడింది. ఈ సమ్మె వల్ల లక్షలాది మంది ప్రయాణాలను రద్దు చేసుకున్నారు.

విమాన సంస్థలు తమ షెడ్యూల్‌ను సవరించుకోవాల్సి వచ్చిందని, విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిందని ఫ్రాన్స్ సివిల్ ఏవియేషన్ అథారిటీ (డీజీఏసీ) ప్రకటించింది.

సమ్మెను ఖండించిన విమాన సంస్థలు :

యూరప్‌లో అతిపెద్ద విమాన సంస్థ ర్యాన్‌ఎయిర్ రెండు రోజుల్లో 170 విమానాలను రద్దు చేయాల్సి వచ్చిందని, దీని వల్ల 30 వేల మంది ప్రయాణికులు ఇబ్బంది పడ్డారని, సమ్మె వల్ల యూరోపియన్ కుటుంబాలు మరోసారి ఇబ్బందులు పడుతున్నాయి. ఇది అర్థంలేని, అన్యాయమైన చర్య అని ర్యాన్‌ఎయిర్ సీఈఓ మైకేల్ ఓలియరీ అన్నారు.మరో విమాన సంస్థ ఈజీజెట్ 274 విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఎయిర్‌లైన్స్ ఫర్ యూరప్ సంఘం ఈ సమ్మెను "సహించరానిది" అని విమర్శించింది. ఫ్రాన్స్ రవాణా మంత్రి ఫిలిప్ టబారోట్ సెలవు కాలం ప్రారంభంలో సమ్మె చేయడం సరికాదని , యూనియన్ల డిమాండ్లు ఆమోదయోగ్యం కాదన్నారు.

సమ్మెకు కారణం ఏమిటి?

సిబ్బంది కొరత వల్ల పని భారం పెరుగుతుందని , పాతబడిన పరికరాలతో ప్రమాదకర పరిస్థితుల్లో పని చేస్తున్నాం , తక్కువ వేతనాలతో బ్రతుకుతున్నామని , పని ఒత్తిడి భరించలేక సమ్మె చేపట్టామని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ల సంఘాలు (యూఎన్‌ఎస్‌ఎ, ఐసీఎన్‌ఎ ప్రకటించాయి. ఫ్రాన్స్ సివిల్ ఏవియేషన్ అథారిటీ (డీజీఏసీ) తమ డిమాండ్లను పరిష్కరించడం లేదని, ఆధునిక పరికరాలు, నూతన టెక్నాలజీ అందించాలని ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా అధికారులు సానుకూలంగా స్పందిండం లేదని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సమ్మె నివారించడంలో ఏవియేషన్ అధికారులు వైఫల్యం చెందారని, ఇది ఫ్రాన్స్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని సూచిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

వెలువడినవి

వక్ఫ్ చట్ట సవరణ మైనారిటీలపై దాడి
- హన్నన్ మొల్లా
రూ. 5/-

మత విద్వేషాన్ని ఓడించండి ఉగ్రవాదాన్ని మట్టుబెట్టండి
రూ. 5/-



కేంద్ర ఎన్నికల కమీషన్‌కు సిపిఐ(ఎం) విజ్ఞాపన
రూ. 5/-

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్ విజయవాడ. ఫోన్ : 9490099061, 9490099057

కౌలు రైతుకు అందని రుణాలు

- గతేడాది లక్ష్యం రూ.300 కోట్లు
- ఇచ్చింది కేవలం రూ.79.48 కోట్లు
- ఎదురు చూస్తున్న కౌలుదారులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

తమ కష్టాలు ఏనాడూ ప్రభుత్వానికి పట్టడం లేదంటూ కౌలు రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో పలు సౌకర్యాలు కోల్పోగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతైనా తమ పరిస్థితుల్లో మార్పులు వస్తాయని ఆశించినా ఫలితం లేదు. అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు రూ.20 వేలు ప్రతి ఏటా ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల ముందు ఓట్ల కోసం కూటమి పెద్దలు హామీలు ఇచ్చారు.అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా నేటికీ రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లేదని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో కౌలు రైతులందరికీ పూర్తిస్థాయిలో సిసిఆర్ కార్డులు జారీ చేయకపోగా చేసిన వారికి సైతం పూర్తి స్థాయిలో రుణాలు అందించడం లేదు. జిల్లాలో ఈ ఏడాది 2.19 లక్షల ఎకరాల్లో వివిధ పంటలను రైతులు సాగు చేస్తున్నారు. ఇప్పటికే ఖరీఫ్ ప్రణాళికలు సిద్ధం చేశారు. ఎక్కువమంది వెదజల్లు సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాది కూడా సుమారు 2.12 లక్షల ఎకరాల్లో వరి సాగు జరుగనుంది. 1.50 లక్షల మంది రైతులు ఉండగా వీరిలో లక్ష మందికి పైగా కౌలు రైతులే వాస్తవ సాగుదారులుగా ఉన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం వాస్తవ సాగుదారులను కౌలు రైతులుగా పరిగణించడం లేదు. గతేడాది 68,890 సిసిఆర్ కార్డులివ్వాలని లక్ష్యంగా తీసుకోగా 60,198 కార్డులు జారీ చేశారు. ప్రతి సంవత్సరం జూన్ నుంచి ఈ కార్డులను మంజూరు చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియ ప్రస్తుతం నత్తనడకన సాగుతోందనే విమర్శలు రైతుల నుంచి వినిపిస్తున్నాయి. ఏడాది సిసిఆర్ కార్డులు 69 వేలు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకోగా ఇప్పటివరకు సుమారు 15 వేల మందికి అందజేయగలిగారు. మిగిలిన వారికి ఎప్పటిలోగా పూర్తిస్థాయిలో కార్డులు ఇస్తారనేది వ్యవసాయ శాఖ అధికారులే రైతులకు సమాధానం చెప్పాల్సి ఉంది.

పూర్తిస్థాయిలో మంజూరు కాని రుణాలు

ఖరీఫ్ సాగు మొదలైన వెంటనే రుణాలు మంజూరు చేయాల్సి ఉంది. ఇప్పటికే జిల్లాలో సాగు పనులు అనేక చోట్ల మొదలైపోయాయి. సిసిఆర్ కార్డుల జారీలో జాప్యం వల్ల రుణాల మంజూరు సైతం ఆలస్యమవుతుంది. గతేడాది రూ.300 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకోగా 20,495 మందికి కేవలం రూ.79.48 కోట్లు మాత్రమే ఇవ్వగలిగారు. అంటే లక్ష్యంలో 26 శాతం మాత్రమే ఇవ్వగలిగారు. రుణాల కోసం ఆశగా ఎదురుచూసిన పలువురు కౌలు రైతులకు నిరాశ తప్పలేదు. పూర్తిస్థాయిలో రుణాలు అందించాలని కోరుతున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వెంటాడుతోందనే అపోహలు రైతుల్లో ఉన్నాయి. ఈ ఏడాది కూడా లక్ష్యాలను ఘనంగానే తీసుకున్నప్పటికీ ఇప్పటివరకు కేవలం 461 మంది రైతులకు 1.96 కోట్లు మాత్రమే రుణం అందించారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిబంధనల ప్రకారం ఎకరాకు రూ.35 నుంచి 38 వేలు రుణాలు ఇవ్వాలని జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో ప్రతి సంవత్సరం నిర్ణయిస్తున్నారు. ఇప్పటి వరకు 8 వేల మంది రైతులు పంట రుణాల కోసం బ్యాంకులకు దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికీ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పూర్తి పరిమితి మేరకు రుణాలు కల్పించాలని గత నెల 24న బ్యాంకులు, వివిధ శాఖల అధికారులతో జిల్లా కన్సల్టేటివ్ కమిటీ, జిల్లా స్థాయి రుణాల లక్ష్య సాధన ప్రగతి సమీక్ష కమిటీ సమావేశాల్లో కలెక్టర్ కోరారు. కార్డులున్నా అనేకమందికి రుణాలు అందడం లేదు. దీంతో ప్రభుత్వం ప్రతి ఐదుగురు కౌలు రైతులతో జాయింట్ లయబులిటీ గ్రూప్స్ (జెఎల్‌జి) ద్వారా రుణాలు కల్పించాలని లక్ష్యంగా తీసుకున్నారు.

యూనియన్ బ్యాంక్ Union Bank of India
అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002
Email: arb.vijayawada@unionbankofindia.bank
స్థలం : విజయవాడ, తేది : 26-06-2025 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com
ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE
తేది: 30.06.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద REDEMPTION NOTICE

టు:

1. శ్రీ బొర్రా శ్రీనివాసరావు, తండ్రి: వెంకట సుబ్బారావు, డి.నెం. 1-214/1, విశ్వనాధపల్లి, మొవ్వ మండలం, కృష్ణా - 521329. (తనఖాదారు & ఋణగ్రహీత)
2. శ్రీ బొర్రా శ్రీనివాసరావు, తండ్రి: వెంకట సుబ్బారావు, స్కంధ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 305, వలివర్తిపాడు, గుడివాడ, కృష్ణా జిల్లా. (తనఖాదారు & ఋణగ్రహీత)

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.

1.	1) పువ్వాడ సత్యనారాయణ, 2) పువ్వాడ సునీత, చిరునామా: డి.నెం.311-8, పాత డోర్ నెం.5-93, కొత్త డోర్ నెం.4-185, అంగలకుదురు గ్రామం, అంగలకుదురు గ్రామ పంచాయతీ, తెనాలి మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522211.	నోటీసు తేది: 16 ఏప్రిల్ 2025 ఎన్‌పిఏ తేది: 03 జనవరి 2025	రుణ ఖాతా నెం: 4021060000257660 (PR01260377). రుణ మొత్తం: రూ.2000000.00/- (రూపాయలు ఇరవై లక్షలు మాత్రమే) బాకీపడిన మొత్తం: 16 ఏప్రిల్, 2025 నాటికి రూ.21,57,703/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల యాభై ఏడువేల ఏడు వందల మరియు మూడు మాత్రమే)	గుంటూరు జిల్లా, తెనాలి, పశ్చిమ ఉప జిల్లా, తెనాలి మండలం, అంగలకుదురు గ్రామ పంచాయతీ ఏరియా, అంగలకుదురు గ్రామం, డి.నెం.311/8, పాత డోర్ నెం.5-93, ప్రస్తుత డోర్ నెం.4-185 మరియు అసెస్‌మెంట్ నెం.684 కలిగిన ఆస్తి మొత్తం. ఆస్తి సరిహద్దులుగా ఈ క్రింది విధంగా: **తూర్పు:** ఎస్.లక్ష్మీనారాయణ ఆస్తి-43'06", **పడమర:** బి. సత్యనార్య ఆస్తి-43'-08", **ఉత్తరం:** పంచాయతీ బజార్-36'-03", **దక్షిణం:** వై. పద్మావతి రావు ఆస్తి కొంత విస్తీర్ణం, ఎస్. శివకుమారి ఆస్తి కొంత విస్తీర్ణం-34'-03". ఈ సరిహద్దులలో 171.50 చ.గ.లు లేదా 143.40చ.మీ.ల విస్తీర్ణపు స్థలం మరియు మొదటి అంతస్తు డాబాలో 1394 చ.అ.ల విస్తీర్ణమున్న విభజించబడని మరియు పేర్కొనబడని 85.75 చదరపు గజాల స్థలం, ఇతర సదుపాయాలతో సహా.

పై పేర్కొన్న పరిస్థితుల్లో, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపు తదుపరి మరియు వర్తించు చార్జీలతో పైన పేర్కొన్న బాకీపడిన బకాయిలను చెల్లించమనీ పై పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వబడుతున్నది విఫలం చెందినచో, సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు అందులోని వర్తించు రూల్స్ క్రింద రుణగ్రహీతలు & తాకట్టుదారుల సెక్యూర్డు అసెట్స్ స్వాధీనం తీసుకొనుటతోపాటుగా సెక్యూర్డు అసెట్స్ పై ఈ నోటీసు 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడును.
సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డు క్రెడిటర్ వ్రాతపూర్వక అనుమతి లేకుండా నోటీసులో సూచించిన అతని సెక్యూర్డు అసెట్స్‌లో బదిలీ, లీజు లేదా ఇతరత్రా రూపంలో రుణగ్రహీత బదిలీ చేయలేరని దయచేసి గమనించగలరు.

తేది: 04-07-2025
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి, ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
రికవరీ సెక్షన్, గురునానక్ కాలనీ,
విజయవాడ. ఫోన్: 0866-2468600

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలవబడును) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: లేటు శ్రీ ప్రొద్దుటూరి చిన్న శ్రీనివాస్‌కు చట్టపరమైన వారసులు: 1) శ్రీమతి పి. మయూన్ (భార్య), 2) పి. చిన్న స్వామి (కుమారుడు)** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ. 15,98,295.00 (అక్షరాల పదిహేను లక్షల తొంభై ఎనిమిది వేల రెండు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **19.04.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు పైన తెలిపిన బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ తెలిపిన ఆస్తిని **30.06.2025వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత, హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్, రామలింగేశ్వరనగర్ బ్రాంచ్** వారికి తేది. 18.06.2025 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.16,31,763.43 (అక్షరాల పదహారు లక్షల ముప్పై ఒక వేల ఏడు వందల అరవై మూడు రూపాయలు మరియు నలభై మూడు పైసలు మాత్రమే)** + భవిష్యత్తు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి. సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, విజయవాడ, పటమట ఎస్ఆర్ఓ, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామ పంచాయితీ, డి.నెం. 20-450, ఆర్.ఎస్. నెం. 5/2 నందు మొత్తం 71.05 చ॥గ॥ లేదా 59.4 చ॥మీ॥ స్థలం మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్, 1వ అంతస్తు, 2వ అంతస్తు కలిగిన బిల్డింగ్. **హద్దులు: తూర్పు:** షేక్ మస్తాన్ బీ ఆస్తి - 13.8 అ॥, **దక్షిణం:** వేట వెంకట లక్ష్మీ ఆస్తి - 46.8 అ॥, **పడమర :** 15.0 వెడల్పు రోడ్డు - 13.8 అ॥, **ఉత్తరం :** పాణెం గలీబ్ సాహెబ్ ఆస్తి - 46.11 అ॥.

తేది : 30.06.2025 — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్
ప్రదేశం : విజయవాడ

48 గంటల్లో మధ్యంతర వాణిజ్య ఒప్పందం ?

- తుది దశకు చేరిన చర్చలు
- వ్యవసాయం, డెయిరీ రంగాల్లో అమెరికా ప్రవేశంపై భారత్ అభ్యంతరాలు

వాషింగ్టన్ : భారత్, అమెరికా మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయి. 48 గంటల్లో 'మధ్యంతర' ఒప్పందం కుదరవచ్చునని సంబంధిత అధికారులు తెలిపారు. వ్యవసాయం, డెయిరీ రంగాలలోకి అమెరికా ఉత్పత్తులను పూర్తి స్థాయిలో అనుమతించే విషయంపై భారత్‌లో ప్రజల నుండి తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది. ప్రతీకార సుంకాల విధింపునకు ఇచ్చిన 90 రోజుల విరామ సమయం ఈ నెల 9వ తదీతో ముగుస్తుండడంతో ఈ లోగానే ఏదోలా ఒప్పందం కుదుర్చుకోవాలని భారత్ భావిస్తోంది. ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం వాషింగ్టన్‌లో మకాం వేసి సంప్రదింపులు కొనసాగిస్తోంది. భారత వ్యవసాయ రంగంలోకి అమెరికా ఉత్పత్తులను విస్తృత స్థాయిలో

అనుమతించాలని ట్రంప్ ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. ప్రధానంగా అమెరికాలో జన్యుపరంగా అభివృద్ధి చేసి పండిస్తున్న మొక్కజొన్న, సోయాబీన్, బియ్యం, గోధుమలపై సుంకాలు తగ్గించాలని ట్రంప్ సర్కార్ ఒత్తిడి చేస్తోంది. అమెరికాలో వ్యవసాయ రంగానికి భారీ సబ్సిడీలు అందుతున్నాయి. మన దేశంలో ఒక్కో రైతు ఏడాదికి 282 డాలర్ల సబ్సిడీ మాత్రమే పొందుతుండగా అమెరికాలో 61,000 డాలర్లు పొందుతున్నాడు. తమ వ్యవసాయ, డెయిరీ ఉత్పత్తులను భారత్ అనుమతిస్తే ఇరువురికీ ప్రయోజనం చేకూరుతుందని అమెరికా చెబుతోంది. అయితే ఎక్కువ లబ్ది పొందేది అమెరికాయే. దేశంలోని కార్మికులలో దాదాపు సగం మంది వ్యవసాయం పైనే ఆధారపడి ఉన్నందున ట్రంప్ ప్రభుత్వ డిమాండ్‌కు అంగీకరిస్తే వారి జీవనోపాధి దెబ్బతినే ప్రమాదం ఉంది. అధిక సబ్సిడీతో కూడిన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు భారత మార్కెట్‌లోకి కుప్పలు తెప్పలుగా వచ్చి పడితే ఆహార భద్రతా ప్రమాణాలు దెబ్బతింటాయి. అదీకాక జన్యుపరంగా అభివృద్ధి చేసిన పంటలు కాలుష్యానికి కారణమవుతాయి. అవి మన స్థానిక విత్తన రకాలకు హాని కలిగిస్తాయి. వ్యవసాయ ఉత్పత్తి, ఆ రంగం కల్పిస్తున్న ఉపాధి, డిమాండ్-సరఫరాల విషయంలో కూడా చాలా వ్యత్యాసం ఉంది.

మోడీకి ఘనా జాతీయ గౌరవ పురస్కారం

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీకి ఘనా జాతీయ గౌరవ పురస్కారం 'ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' లభించింది. మోడీ రాజనీతిజ్ఞత, ప్రభావవంతమైన ప్రపంచ నాయకత్వాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ పురస్కారాన్ని అందజేశామని ఘనా తెలిపింది. ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామనీ మహామా బుధవారం మోడీకి ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ విషయాన్ని మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా తెలియజేశారు. ఈ పురస్కారం పొందడం గౌరవంగా, గర్వంగా భావిస్తున్నానని మోడీ తెలిపారు.

అణ్వస్త్ర నిరోధక ఒప్పందానికి కట్టుబడి వున్నాం

- ఇరాన్ స్పష్టీకరణ

టెహరాన్ : అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందానికి (ఎన్‌పిటి) తాము కట్టుబడి వున్నామని ఇరాన్ గురువారం పేర్కొంది. తమ అణు కేంద్రాలు, స్థావరాలపై అమెరికా, ఇజ్రాయిల్ దాడులు చేసినందుకు గానూ తాము ఆ ఒప్పందాన్ని గాలికి వదిలివేస్తామన్న వదంతులను తోసిపుచ్చింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగ్చి సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన చేశారు. ఐక్యరాజ్య సమితి అణు పర్యవేక్షక సంస్థ, అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఎఇఎ)తో తమ అణు పరిరక్షణ ఒప్పందాన్ని ఇరాన్ ఎప్పటికీ గౌరవిస్తుందని అరగ్చి చెప్పారు. ఐఎఇఎతో సహకారాన్ని రద్దు చేస్తూ ఇటీవల ఒక చట్టాన్ని ఆమోదించినప్పటికీ ఒప్పందాన్ని గౌరవిస్తామని తెలిపారు. అయితే ఐఎఇఎతో సహకారం ఎలా ముందుకు సాగుతుంది, ఐఎఇఎ ఇనస్పెక్టర్లను ఎప్పుడ ఇరాన్ అణు స్థావరాల తనిఖీకి అనుమతిస్తారనే విషయమై ఎలాంటి స్పష్టత లేదు. ఐఎఇఎకు వ్యతిరేకంగా ఇరాన్ వినాశకరమైన చర్యను తీసుకుందంటూ జర్మనీ ఫెడరల్ విదేశాంగ కార్యాలయం ఒక ప్రకటన చేసింది. దానిపై ప్రతిస్పందిస్తూ ఇరాన్ పై వివరణ ఇచ్చింది. పైగా గత నెల్లో తమ దేశంపై ఇజ్రాయిల్ జరిపిన దాడులకు జర్మనీ మద్దతునివ్వడంపై ఇరాన్ తీవ్రంగా విమర్శించింది. ఇజ్రాయిల్ చట్ట విరుద్ధమైన దాడులకు జర్మనీ తోడ్పాటునివ్వడం అత్యంత చెత్త పని విమర్శించారు.

హమాస్‌ను సమూలంగా నిర్మూలిస్తాం

- నెతన్యాహూ

జెరూసలేం : యుద్ధానంతరం నిర్మించే గాజాలో హమాస్‌కు ఎలాంటి పాత్ర వుండదని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు స్పష్టం చేశారు. ఇదిలావుండగా, అమెరికా ప్రకటించిన కొత్త కాల్పుల విరమణ ప్రతిపాదనను తాము సమీక్షిస్తున్నామని పాలస్తీనా గ్రూపు తెలిపింది. హమాస్‌ను పునాదులను సమూలంగా నిర్మూలిస్తామని నెతన్యాహు దక్షిణ ఇజ్రాయిల్‌లో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ చెప్పారు. హమాస్‌కు ఇక ఎలాంటి పాత్ర లేదు, వుండదు, ఇక దాని పని అయిపోయిందని అన్నారు. హమాస్ చెరలో వున్న బందీలందరినీ విడుదల చేయిస్తామని కూడా ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికీ ఇంకా 50 మంది బందీలు చెరలో వున్నట్లు అంచనా. అయితే అందులో 20 మందే సజీవంగా వున్నారని ఇజ్రాయిల్ అంచనా వేస్తోంది. మంగళవారం ట్రంప్ ప్రకటించిన కొత్త కాల్పుల విరమణ ప్రతిపాదనను అటు ఇజ్రాయిల్ గానీ ఇటు హమాస్ గానీ ఆమోదించలేదు. ఆ ప్రతిపాదన వివరాలేంటనేది కూడా వెంటనే తెలియరాలేదు. ట్రంప్ తన సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని ప్రకటించారు. తొలుత 60 రోజుల కాల్పుల విరమణ ప్రకటిస్తామని, ఈలోగా పదిమంది బందీలను విడుదల చేయాలని ఆ తర్వాత శాశ్వత కాల్పుల విరమణ గురించి చర్చలు జరపాలన్నది కొత్త ప్రతిపాదనగా వుందని ఇజ్రాయిల్ దౌత్య అధికారి ఒకరు తెలిపారు.

నేడు జెఎన్‌టియుకె 11వ స్నాతకోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్‌టియుకె 11వ స్నాతకోత్సవ వేడుకలు శుక్రవారం సాయంత్రం 3 గంటల నుంచి జెఎన్‌టియులోని అలుమ్ని ఆడిటోరియంలో జరగనున్నట్లు వైస్ ఛాన్సలర్ సిఎస్‌ఆర్‌కె.ప్రసాద్ తెలిపారు. గురువారం తన తన ఛాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ పాల్గొననున్నారని తెలిపారు. స్నాతకోత్సవంలో 2023-2024 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేస్తామన్నారు. అమెరికాలో బోస్టన్ గ్రూప్ ఛైర్మన్ కోట సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరవుతారని వెల్లడించారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు,
డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు,
లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ,
రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:

...ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డిస్ట్రిక్ట్, సత్తెనపల్లి సబ్-డిస్ట్రిక్ట్ & మున్సిపాలిటీ, వార్డు నెం.5, క్రొత్త డోర్ నెం. 20-03-64, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4212/1996 తేది 19.12.1996 ప్రకారం శ్రీమతి గుడిపూడి రమాదేవి, భర్త: ఆంజనేయులు పేరున గల **125 చ॥గ॥ల స్థలంతో ఒక్కో అంతస్తుకు 880 చ॥అ॥లు కలిగిన ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు. హద్దులు డీడ్ ప్రకారం.**

తేది: 30.06.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు,
డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు,
లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ,
రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:

...

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, పటమట సబ్-రిజిస్ట్రీ, యనమలకుదురు పంచాయితీ ఏరియా, యనమలకుదురు గ్రామం, ఆర్.ఎస్. నెం. 57/6, మొత్తం 158.44 చ॥గ॥ లేదా 132.94 చ॥మీ॥ లలో అవిభాజ్యపు 1/5వ ఉమ్మడి వాటా 31.68 చ॥గ॥ లేదా 26.48 చ॥మీ॥. **హద్దులు డీడ్ ప్రకారం.**
మరియు మొత్తం స్థలంలో నిర్మించిన ''సాయి చైతన్య టవర్స్'' గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లింత్ ఏరియా 800 చ॥అ॥ విస్తీర్ణం గల **ఫ్లాట్ నెం.GF-1** అన్ని సౌకర్యాలతో. **హద్దులు డీడ్ ప్రకారం.**
టైటిల్ హోల్డర్: శ్రీ పులివర్తి లక్ష్మీచెంచు నాగేశ్వరరావు, తండ్రి: వెంకట రత్నచారి.

తేది: 30.06.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు,
డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు,
లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ,
రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:

...

తేది: 30.06.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | Union Bank of India A Government of India Undertaking
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, కోఠి, హైదరాబాద్.

బంగారు ఆభరణాల బహిరంగ వేలం

కింద పేర్కొన్న వ్యక్తులు రుణ ఖాతాలలోనిబకాయిలను చెల్లించడంలోవిఫలమయ్యారని ఇందుమూలంగా తెలియజేస్తున్నాము. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వారికిపంపిన నోటీసులు డెలివరీ కాకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల వారిని బకాయిలు మరియు ఇతర ఛార్జీలను చెల్లించి, తాకట్టుపెట్టిన సెక్యూరిటీలను **11-07-2025న లేదా అంతకు ముందు మ.03:00 గంటలకు ముందు** విడిపించుకోవాలని అభ్యర్థించారు. లేని పక్షంలో, బ్యాంక్ యొక్క పూర్తి అభీష్టానుసారం తదుపరి నోటీసు లేకుండా ఈ సెక్యూరిటీలను బహిరంగ వేలంలో **11-07-2025న సా.04:00 గం.లకు** బ్యాంకు ఆవరణలో రుణగ్రహీత ఖర్చుతో బ్యాంకు విక్రయిస్తుంది. **అమ్మకపు ధరపై 3% జిఎస్టీ వర్తిస్తుంది.**

ఇబ్రహీంపట్నం బ్రాంచ్, హైదరాబాద్. సంప్రదించు ఫోన్ నెం.9618008000

క్ర.సం	రుణం తేదీ	రుణ నెంబరు	రుణగ్రహీత పేరు & చిరునామా
1	05.06.2023	138916630001356	శ్రీ నరసింహారావు దేవూరి, తండ్రి దేవూరి వెంకటేశ్వర్లు, 14-3-4/1, వార్డు 26, లకరాజువారి వీధి, బాపట్ల, గుంటూరు-522101, ఆంధ్రప్రదేశ్.

తేదీ: 04-07-2025 — సం/- అధికారి/ మేనేజర్

equitas SMALL FINANCE BANK LTD
ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో ఈక్విటస్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరుగలది)
రిజిస్టర్డు ఆఫీసు: నం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-2, అన్నా శాలై, చెన్నై, టిఎన్-600 002.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువబడే, షార్ఫసీ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినది, వేటినైతే **ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచేత భౌతిక స్వాధీనంచేసుకోబడినది, దిగువ రుణగ్రహీతల నుండి ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు గల దిగువ పేర్కొన్న బకాయి మొత్తాలను రికవరీచేయుట కొరకు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన **21.07.2025**న విక్రయించబడుతుంది.

రుణగ్రహీత/ల & హామీదారు/ల పేరు& చిరునామా, నుండి పూర్తి బకాయి + వడ్డీ	స్థిరాస్తి వివరణ
1. శ్రీమతి కోసాన లావణ్య భర్త వెంకతార మణికంఠ, తెకె బ్లాక్ ఫ్లాట్ నం.309, ఐజెఎం అపార్టుమెంట్, కంతేరు నంబూరు రేయిన్ ట్రీ పార్క్, గుంటూరు-52236, ఆం.ప్ర. **మరియు:** డోర్ నం.2-3, కొత్తరెడ్డి పాలెం, చేబ్రోలు, గుంటూరు, ఆం.ప్ర-522212. **2. శ్రీ కోసాన వెంకతార మణికంఠ భర్త లావణ్య,** తెకె బ్లాక్ ఫ్లాట్ నం.309, ఐజెఎం అపార్టుమెంట్, కంతేరు నంబూరు రేయిన్ ట్రీ పార్క్, గుంటూరు-52236, ఆం.ప్ర. **మరియు:** డోర్ నం.9-142/2, మున్నగివారిపాలెం, టి. సుందర్, గుంటూరు, ఆం.ప్ర-522318. **రుణ ఖాతా నం. ఎస్ఇజిఎన్‌టియుఆర్0323381. క్లెయించేయు బకాయి మొత్తాలు: 03.07.2023 నాటకి రూ. 6,35,533/-** నెలవారీ వడ్డీ, చార్జీలు మరియు ఖర్చులు మొ॥వాటితో 04.07.2023 నుండి తదుపరి వడ్డీతో (పూర్తి బకాయి 25.06.2025 నాటికి రూ.10,94,758/-)	ఐటెం-1: గుంటూరు రిజిస్ట్రేషన్, ఎస్ఆర్ఓ చేబ్రోలు, పాతరెడ్డిపాలెం శివారు, కొత్తారెడ్డిపాలెం, పాత బ్లాక్ నం.1, కొత్త బ్లాక్ నం.13 వద్దగల డోర్ నం.401/5 లో విస్తీర్ణం: 230చ.గ.లు లేదా 193.2చ.మీ.లు, పాత బ్లాక్ నం.1, కొత్త బ్లాక్ నం.13 వద్ద అసెస్మెంట్ నం. 65తో పాత డోర్ నం.1-68 గల నివాసిత ఇల్లు, సరిహద్దులు: ఉత్తరం: పంచాయతి బాజారు, దక్షిణం: కుంచల శ్రీనివాస రావు ఆస్తి సరిహద్దు, తూర్పు: అచ్చి ఆదినారాయణ ఆస్తి సరిహద్దు, పడమర: బందరుపల్లి సుబ్రమణ్యం ఆస్తి సరిహద్దు. కొలతలు: గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, చేబ్రోలు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో విస్తీర్ణం: 230చ.గ.లు లేదా 193.2 చ.మీ.లు. దానిపై అనుబంధ అన్ని ఈజిమెంటరీ/ మామూల్ హక్కులతో రెండు ప్రస్తుత& తదుపరి, నేలకు అటాచ్‌చేయబడిన ఏవేని పర్మినెంట్లీ ఫాస్టెనెడ్ లేదా నేలకు అటాచ్‌చేయబడిన భవనాలు& నిర్మాణలన్నింటితోసహా. **రిజర్వు ధర: రూ.3,75,000/- ధరావత్తు: రూ.37,5,000/- అధీకృత అధికారి పేరు& సంప్రదించాల్సిన వ్యక్తి:** సతీష్: 9940286237, కిషోర్: 7386369698, జిదుగు గోపి: 7981477118.

వేలం తేది: 21.07.2025

వివరాలు మరియు కొనుగోలు & అమ్మకం పై సందేహాల కొరకు: ఆసక్తిగల బిడ్డరుదారులు/ కొనుగోలుదారులు ఇఎస్ఎఫ్‌బి బ్రాంచిని దర్శించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది మరియు వేలం ఆస్తులు మరియు అసెర్టిన్ అదనపు చార్జీలు, రుణభారాలు మరియు ఏవేని థర్డ్-పార్టీ ఆసక్తి పై అతని స్వంత విచారణ మరియు బిడ్ దాఖలుచేయుటకు ముందే తమంతట తాముగా సంతృప్తిచెందవలెను. ఏవేని చట్టబద్ధ బకాయిలు అనగా ఆస్తిపన్ను, ఎలక్ట్రిసిటీ/వాటర్ బకాయిలు మరియు ఏవేని ఇతర బకాయలు, ఏవేని ఉన్నా ఆస్తితోపాటు జతపరచియుంటాయి మరియు గెలుపొందిన బిడ్డరుచేత చెల్లించవలసి ఉంటుంది. ఆసక్తిగల బిడ్డరుదారులు పోర్టల్‌తో తమంతట తాముగా రిజిస్టరుచేసుకొని మరియు లాగిన్ ఐడి అదే విధంగా పాస్‌వర్డ్‌ను ముందుగానే పొందవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.
ఆసక్తిగల కొనుగోలుదారు/ బిడ్డరుదారు, **'ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్'' ఖాతాపై, ఖాతా నం-** 200000807725 & **ఐఎఫ్ఎస్‌సి కోడ్-** ESFB0001001, , భాగ్యం గల్లేరియా, కొత్త నం.18, బజుల్లా రోడ్, టి.నగర్, చెన్నై-600 017 వారిపేరున 19.07.2025న లేదా ముందుగా ఏదేని జాతీయ లేదా షెడ్యూలు బ్యాంకు పై తీసిన ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్/డిడి రూపేనా ధరావత్తు డిపాజిట్ (ఇఎండి) మొత్తాలను దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నది.
ఇ-వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి **www.equitasbank.com & https://www.bankeauctions.com** .లో ఇవ్వబడిన లింకును పరిశీలించండి.

తేది: 04.07.2025, ప్రదేశం: గుంటూరు, ఆం.ప్ర. — **అధీకృత అధికారి, ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
ఉయ్యూరు బ్రాంచ్, 8-133-3, కాటూరు రోడ్, ఉయ్యూరు, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521165.
ఫోన్: 08676-236333, E-Mail : iob3510@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఉయ్యూరు బ్రాంచ్** వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు **తేది: 27-06-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.21,68,169.34/-** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల అరవై ఎనిమిది వేల నూట అరవై తొమ్మిది రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఉయ్యూరు బ్రాంచి** యొక్క అధీకృత అధికారి వారిచే **స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి** పై **తేది.06-08-2025**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది"** అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ **https://baanknet.com** నందు గల ఇ-వేలం ఫ్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేర్లు మరియు చిరునామా: నక్కా శ్రీనివాసరావు (ఋణగ్రహీత మరియు తనఖాదారు), తండ్రి : రామస్వామి, డోర్ నెం.49-3-81/2, వినాయక గుడి దగ్గర, గాంధీజీ కాలనీ, గుణదల, విజయవాడ (అర్బన్) - 520004. **శ్రీమతి నక్కా రాజ్యలక్ష్మి (సహ-ఋణగ్రహీత),** భర్త: నక్కా శ్రీనివాసరావు, డోర్ నెం.49-3-81/2, వినాయక గుడి దగ్గర, గాంధీజీ కాలనీ, గుణదల, విజయవాడ (అర్బన్) - 520004. **హామీదారు: శ్రీమతి తాడిశెట్టి పార్వతి,** భర్త: బుచ్చయ్య, డి.నెం.2-66, గుర్రాల వారి వీధి, యాకమూరు, ఉయ్యూరు, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521165.

NPA తేది. 20-10-2024, డిమాండ్ నోటీసు తేది : 28-11-2024, ఎక్నాలెడ్జ్‌మెంట్ డిమాండ్ నోటీసు తేది : 30-11-2024

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.26-11-2024 నాటికి రూ.20,31,074.72/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 12-02-2025, స్వాధీనత నోటీసు పత్రికా ప్రకటన తేది: 14-02-2025

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.12-02-2025 నాటికి రూ.20,73,506.24/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

ముందస్తు అమ్మకం ప్రకటన తేది : తేది.25-02-2025

స్థిరాస్తి వివరములు:
షెడ్యూలు-ఎ : కృష్ణాజిల్లా, ఉయ్యూరు గ్రామం, ఆర్.ఎస్.నెం. 1052/1 లోని 733.16 చ॥గ॥ల స్థలం మొత్తంలో 20.36 చ॥గ॥ల అవిభాజ్యపు విస్తీర్ణం గల ఆస్తి. **హద్దులు : తూర్పు:** 4 అ॥ల వెడల్పు బజారు, **దక్షిణం :** డి.వి. కృష్ణ కిశోర్ బాబు గారి ఆస్తి, **పడమర:** పంచాయితీ రోడ్డు, **ఉత్తరం:** సుధీర్ బిల్డర్స్ & డెవలపర్స్ & ఇతరుల ఆస్తి మరియు 12 అ॥ల వెడల్పు బజారు కొంతమేర.
షెడ్యూలు-బి : ఎ-షెడ్యూలు ఆస్తిలో నిర్మించిన మెస్సర్స్ ప్రమీలా రెసిడెన్సీ బ్లాక్ నెం.1 అపార్ట్‌మెంట్స్ 3వ అంతస్తు నందు 800 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 170 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 30 చ॥అ॥ల టు వీలర్ పార్కింగ్ మరియు అన్నీ సాధారణ సౌకర్యాలతో గల ఫ్లాట్ నెం.306 యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర:** మెట్లు మరియు ఉమ్మడి దారి, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

రిజర్వ్‌ధర: రూ.22,50,000/- ధరావత్తు ధర : రూ.2,25,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-

ఇ- వేలం తేది మరియు సమయం: తేది.06-08-2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు మరియు **https://baanknet.com** ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి **https://baanknet.com** పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని **05-08-2025, సాయంత్రం 4.00** గంటలలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి జంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.04-07-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:04-07-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.05-08-2025, సా॥ 4.00 గం॥ల వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబందించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : URL: https://baanknet.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఉయ్యూరు బ్రాంచ్, 8-133-3, కాటూరు రోడ్, ఉయ్యూరు, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521165. ఫోన్: 8925953510, E-Mail : iob3510@iob.in లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network, రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com (Website: https://baanknet.com) (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 03-07-2025, ప్రదేశం : ఉయ్యూరు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

అక్షరాల కచేరీ

టింగ్ టింగ్ మంటూ మోగింది బడి గంట
తరగతి గది స్నేహితునిలా పిలుస్తోంది
రంగురంగుల చొక్కాలు తొడిగిన
కొత్త పుస్తకాల ఘుమఘుమలు

ఒకటి, రెండు, మూడు అంకెలతో
పేజీలు పూలరెక్కల లాగా ఊగుతూ
ఎ, బి, సి, డి అంటూ పలకరించాయి
అ, ఆ, ఇ, ఈ ల పాటలు పాడాయి

పాఠాలు నల్లబల్ల మీద ఆడుకుంటున్నాయి
చిత్రమైన బొమ్మలు మాట్లాడుతున్నాయి
అక్షరాలు పదాలుగా కచేరీ చేస్తున్నాయి
ప్రతి పుటా ఓ విజ్ఞాన భాండాగారమే

మెదడును పదునుపెట్టే చిక్కులెక్కలెన్నో
టీచరమ్మ 'అక్షర' పాత్రతో వచ్చింది
సుద్దముక్క మంత్రదండంలా
ఎన్నో విన్యాసాలు చేసింది

సందేహాలన్నీ మాయమయ్యాయి
నడిచే పుస్తకంలా టీచర్
రెక్కలు విచ్చుకున్న పక్షులలాగా
ఉరకలు వేస్తూ ఇంటిబాట పట్టాము

- డా.నీరజ అమరవాది,
98491 60055.

రంగులు

పిల్లల్లారా రారండి
నే చెప్పేవి వినండి

టమాటా నేనండి
ఎరుపు రంగు నాదండి

క్యారెట్ నేనండి
నారింజ రంగు నాదండి

ముల్లంగి నేనండి
తెలుపు రంగు నాదండి

మునక్కాయ నేనండి
పచ్చ రంగు నాదండి

రంగులన్నీ తెలుసుకోండి
ఆహారంగా నన్ను తీసుకోండి!

- కయ్యూరు బాలసుబ్రమణ్యం,
77802 77240.

నేను గీసిన బొమ్మ

పి.అన్విక,
2వ తరగతి,
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
అనంత సాగర్,
సిద్దిపేట జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

జీవన సౌరభం

భయంతో ఏ పనిచేసినా విజయాన్ని సాధించలేము. వివేకంతో చేసే పని సత్ఫలితాన్నిస్తుంది.

మీ కోసం

వెల్లుల్లిని బాగా నూరి గంటకోసారి వాసన పీలుస్తూ ఉంటే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం కలుగుతుంది.

JEEVANA జీవన the family

ప్రభుత్వ బడికి .. పదండి చదువుకు ...

అన్ని వసతులు ఉంటున్నాయ్.. అర్హత, అనుభవం, నిపుణులైన ఉపాధ్యాయులకు కొదవలేదు. మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందుతోంది. పుస్తకాలు ఉచితమే. స్కూల్ డ్రెస్‌లూ అంతే. అదనంగా సమయం కేటాయించి శ్రమిస్తూ మంచిగా పాఠాలు చెప్పే సీనియర్ ఉపాధ్యాయులున్నారు. ఏటేటా పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఫలితాలు అత్యుత్తమ స్థాయిలో వస్తున్నాయి. తల్లి దండ్రులకు కావాల్సింది ఇంకేముంటుంది? అందుకే వారిలో కొందరు తమ పిల్లలను ప్రయివేటు నుంచి ప్రభుత్వ బడుల్లో చేర్పించటానికి ముందుకొచ్చారు. ఇదెక్కడ అనుకుంటున్నారా? అదేనండి అనకాపల్లి జిల్లా మామిడిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల. వారికి ఉపాధ్యాయులు గులాబీ పూలతో ఘన స్వాగతం పలుకుతున్నారు.

అనకాపల్లి జిల్లా మామిడిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 650 విద్యార్థినీ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 2025-26 విద్యాసంవత్సరానికిగాను ఇప్పటివరకూ 165 మంది కొత్త విద్యార్థులు ఈ పాఠశాలలో ప్రవేశాలు పొందారు. వీరిలో ఏకంగా 49 మంది వివిధ ప్రయివేటు విద్యాసంస్థలను విడిచిపెట్టి ఈ పాఠశాలలో చేరారు. ఇంకా వరుసగా వచ్చి చేరిపోతున్నారు. అదీ ఈ పాఠశాల ప్రత్యేకత. ఇది అంత సాదాసీదాగా జరిగిన ప్రక్రియ కాదండోయ్. ఇక్కడి హెచ్‌ఎం శ్రీధర్, ఇతర ఉపాధ్యాయులు నిరంతరం చేసిన కృషితో సాధ్యమైంది.

ఫలితాల్లోనూ ప్రగతిపథం

ఈ ఏడాది పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు మొత్తం 138 మంది విద్యార్థులు హాజరవ్వగా 130 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 100 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. 27 మందికి 500కుపైగా మార్కులు వచ్చాయి. 94.2 శాతం ఉత్తీర్ణత నమోదైంది. 600 మార్కులకుగాను పీల భవిత 588, దండుపాటి యశోద574, వి.హరీష 570 మార్కులు వచ్చాయి. ఫలితాల్లో అనకాపల్లి మండలంలో మామిడి పాలెం హైస్కూల్ రెండోస్థానంలో నిలిచింది. ఎన్‌ఎంఎంఎస్ లాంటి పోటీ పరీక్షల్లో విద్యార్థులు ఏటేటా ఎంపికవుతున్నారు. ఈ ఏడాది ఇద్దరు విద్యార్థినులు ట్రిపుల్ ఐటీల్లో సీట్లు సాధించారు.

ఉపాధ్యాయుల కృషి అద్వితీయం

ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులంతా నిపుణులైన వారే. ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్లో తగ్గిపోతూ ప్రయివేటు పాఠశాలలకు వెళ్తున్న పరిస్థితుల్లో ఇక్కడ వీరి కృషితో అద్భుతాలు సృష్టిస్తున్నారు. ప్రతి విద్యార్థి పట్ల ఉపాధ్యాయుల కేంద్రీకరణ ఉంటుంది. చదువులో ఆసక్తులు తెలుసుకోవటం, ఆటల్లో ప్రోత్సహించటం, తల్లిదండ్రులతో నిరంతరం మమేకం కావటం ద్వారా పిల్లలతో మంచి స్నేహపూరితవాతావరణం ఉంటోంది. చదువులో వెనుకబడిన విద్యార్థులను సైతం ప్రత్యేక తరగతుల ద్వారా వారిని వెన్నంటి ముందుకు తీసుకొస్తారు. ఇది తమ విధిగా ఇక్కడి ఉపాధ్యాయులు భావిస్తారు.

వేసవి సెలవుల్లోనూ ప్రత్యేక తరగతులు

పదోతరగతిలో వచ్చే మార్కులే పిల్లల భావి జీవితానికి దోహదపడతాయి. అందుకే తల్లిదండ్రులు భయపడుతుంటారు. ఇలాంటి భయాన్ని వారి నుంచి తొలగించేందుకు ఇక్కడి ఉపాధ్యాయులు గతేడాది తొమ్మిదోతరగతి విద్యార్థులకు వేసవికాలంలో పూర్తిగా పదోతరగతి సిలబస్‌పై అవగాహన నిమిత్తం ప్రత్యేక తరగతులు నిర్వహించారు. అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రాథమిక అంశాలతోపాటుగా భాషాపరమైన తెలుగు, హిందీ, ఇంగ్లీషు సబ్జెక్టుల్లో గ్రామర్, గణితానికి సంబంధించిన సూత్రాలు, ప్రాథమిక అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు. తమ పిల్లల్లో ఊహించని ప్రజ్ఞను గమనించిన తల్లిదండ్రులు ఇదే పాఠశాలలో చదివించేందుకు నిర్ణయించుకుంటున్నారు.

ప్రవేశాల డ్రైవ్‌కు విశేష ఆదరణ

ఏటేటా వేసవిలో ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు పిల్లల ఇళ్లకు వెళ్లి తాము పనిచేసే పాఠశాలల్లో చేర్పించాలని కోరుతుండటం చూస్తుంటాం. ఇలా చేసిన వారికి ప్రయివేటు టీచర్లకు కొంతమేర డబ్బులు, జీతంలో కొంత మెరుగుదల ప్రయివేటు యాజమాన్యాలు చూపిస్తున్నాయి. కానీ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల మనుగడ కోసం కృషిచేస్తున్నారు. మామిడిపాలెం పాఠశాల ఉపాధ్యాయులు గతేడాది మార్చి నెల నుంచే ఎన్రోల్‌మెంట్ డ్రైవ్ చేపట్టారు. ప్రతిరోజూ సాయంత్రం గ్రామాలకు వెళ్లటం అక్కడి తల్లిదండ్రులతో మాట్లాడటం, సమావేశాలు ఏర్పాటుచేసి ప్రభుత్వ విద్య గురించిన విషయాలు తెలియజేశారు. మామిడిపాలెం, సంతపాలెం, పాపయ్య సంతపాలెం, అల్లికానుడుపాలెం, గంధవరం, దర్జీ కాలనీ, రిక్షా పుల్లర్స్ కాలనీ, ఆర్ వి ఎస్ నగర్, చిన్న మాకవరం, పెద్ద మాకవరం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. పాఠశాల విధులు పూర్తయిన తర్వాత రాత్రిళ్లు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడేవారు. ఇలా చేసిన కృషి వారికి మంచి ఫలితాలను తెచ్చిపెట్టింది. ప్రధానోపాధ్యాయులు హెచ్‌బి శ్రీధర్, ఉపాధ్యాయులు గొంది చిన్నబ్బాయ్, బాబు, నారాయణరావు, సుబ్రహ్మణ్యం, సుబ్బారావు, కరుణ జ్యోతి, వసంతరావు, లక్ష్మి, జి.లక్ష్మి, శ్రీను, వరప్రసాద్, ఈశ్వర్ బాబు, నాగమణి, కె.విజయలక్ష్మి, పువ్వుల స్వామి, కామేష్, పట్టాభి ఈ కృషిలో భాగస్వాములయ్యారు.

ఈ పాఠశాలలో డ్రాపౌట్లు ఉండవ్

ఈ పాఠశాలలో డ్రాపౌట్లు లేకుండా ఇక్కడి ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేస్తుంటారు. ఏదైనా కారణంతో పిల్లలు స్కూలుకు రాకపోతే తల్లిదండ్రులతో మాట్లాడతారు. చదువటం ద్వారానే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చునని తెలియజేస్తారు. హెచ్‌ఎం నుంచి ఉపాధ్యాయులు అంతా ఐకమత్యంగా పనిచేస్తూ పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటంలో నిరంతరం పునీతమవుతుంటారు.

- యడవల్లి శ్రీనివాసరావు

సమిష్టి కృషితోనే సాధ్యం

మేము చేసిన కృషితో ఈ ఏడాది 165 మందిని కొత్తగా చేర్పించ గలిగాం. ఇందులో 47 మంది ప్రయివేటు పాఠశాలలను విడిచి మా పాఠశాలకు వచ్చారు. వారందరికీ మేము గులాబీ పూలు ఇచ్చి స్వాగతం పలికాం. నాణ్యమైన విద్య, భోజనం, వసతులు కల్పిస్తున్నాం. మంచి ఫలితాలు సాధించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాం.

-హెచ్‌బి హెచ్‌బి శ్రీధర్,
పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మామిడిపాలెం

అవగాహన కల్పించాం

ప్రయివేటు పాఠశాలలూ, ప్రభుత్వ పాఠశాలల మధ్య వ్యత్యాసాన్ని తల్లిదండ్రులకు తెలియజేశాం. పిల్లల జీవితాల్లో వెలుగు రేఖలు వికసింపజేయాలనే లక్ష్యంతో చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక కేంద్రీకరణ పెట్టాం. తల్లిదండ్రులతో నిరంతరం మాట్లాడాం. వేసవి తరగతులు నిర్వహించాం. ఎన్రోల్‌మెంట్ ర్యాలీలు వంటివి నిర్వహించాం. అందుకే పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు ఇష్టపడ్డారు.

- గొంది చిన్నబ్బాయ్, యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా కార్యదర్శి

'హరిహర వీరమల్లు' తాజా ట్రైలర్

'హరిహర వీరమల్లు' సినిమా నుండి తాజాగా థియేట్రికల్ ట్రైలర్ విడుదలైంది. ఇది మూడు నిమిషాల నిడివితో ఉంది. పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ఏ.ఎం.రత్నం నిర్మిస్తున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందించారు. క్రిష్, జ్యోతికృష్ణ ఈ సినిమాని తెరకెక్కించారు. జులై 24న ఈ చిత్రం విడుదల కానుంది.

అరుదైన గౌరవం

బాలీవుడ్ నటి దీపికా పదుకొణెకు 'హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్' అవార్డు లభించింది. మోషన్ పిక్చర్స్ విభాగంలో ఆమెను హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎంపిక చేసింది. ఈ అవార్డుతో దీపికా పేరు హాలీవుడ్ బులేవార్డ్‌పై ఏర్పాటు చేయనున్న స్టార్ ప్లేట్‌పై కనిపించనుంది. ఇది ఒక ప్రముఖ గుర్తింపు మాత్రమే కాకుండా, ప్రపంచ సినీ రంగంలో భారతీయ నటీనటుల ప్రతిభను గుర్తించిన చారిత్రాత్మక ఘట్టం. ఇంతవరకూ బాలీవుడ్ నుంచి అగ్రతారలు అయిన షారుఖ్ ఖాన్, అమీర్ ఖాన్ వంటి నటులు కూడా ఈ జాబితాలో స్థానం పొందలేదు. దీపిక ఆ ఘనతను సాధించి, తొలిసారిగా ఈ గౌరవాన్ని అందుకున్న భారతీయ నటిగా రికార్డ్ సృష్టించారు. 2026లో 'హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్' కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో దీపికా పేరుతో ఏర్పాటు చేయబోయే ప్రత్యేక కార్యక్రమానికి బాలీవుడ్ సెలబ్రిటీలతో పాటు హాలీవుడ్ ప్రముఖులు కూడా హాజరయ్యే అవకాశం ఉంది.

రామాయణ 'గ్లింప్స్' విడుదల

నితేశ్ తివారీ దర్శకత్వంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ నటించిన 'రామాయణ' గ్లింప్స్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. 'ముల్లోకాలను త్రిమూర్తులు పరిపాలిస్తున్నారు. బ్రహ్మ.. సృష్టించే దేవుడు, విష్ణువు.. రక్షించే దేవుడు, శివుడు.. అంతం చేయగలిగే దేవుడు. కానీ, వారు సృష్టించిన మూడు లోకాలపై ఆధిపత్యం కోసం ఎదురు తిరిగినప్పుడు అన్ని యుద్ధాలను అంతం చేసే యుద్ధం ప్రారంభమైంది. 5 వేల సంవత్సరాల నుంచి 2500 కోట్ల మంది ప్రజలు ఆరాధించేది. ఇది ఒక అమరమైన ఇతిహాసగాథ' అంటూ గ్లింప్స్‌ను పంచుకుంది. ఈ సినిమాలో లక్ష్మణుడిగా రవి దుబే, హనుమంతుడిగా సన్నీ దేవోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఇప్పుడు పేరు మార్చలేం : ప్రవీణ్ నారాయణన్



కొన్ని రోజులుగా మలయాళ చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' పేరు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ నిరాకరించడం, పేరు మార్చుకోవాలని సూచించడం పలు వివాదాలకు దారి తీసింది. అత్యాచార బాధితురాలి నేపథ్యంలో తీసిన ఈ సినిమాకు జానకి అనే పేరు పెట్టడాన్ని బోర్డు తప్పు పట్టింది. తాజాగా ఈ అంశంపై ఆ చిత్ర దర్శకుడు ప్రవీణ్ నారాయణన్ స్పందించారు. చిత్రం చివరి దశలో ఉందని పేరు మార్చడం కష్టమని అన్నారు. 'జానకి అంటే సీతాదేవికి ఉన్న మరోపేరని అందరికీ తెలిసిన విషయమే. కానీ, ఈ పేరును ఎన్నో ప్రాంతాల్లో ఉపయోగిస్తారు. పైగా మేము ఈ సినిమాలో సీతాదేవిని ఎక్కడా కించపరచలేదు. ఎవరి మనోభావాలు దెబ్బతినే సన్నివేశాలు కూడా ఇందులో లేవు. బహుశా సెన్సార్ బోర్డు దీన్ని చూసే దృష్టికోణాన్ని మార్చుకోవాలని కోరుకుంటున్నాను. మేము ప్రస్తుతం దీని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్నాం. ఈ దశలో పేరు మార్చడం కష్టం' అని దర్శకుడు తెలిపారు. మరోవైపు దీనిపై అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ (ఎ.ఎం.ఎం.ఎ) కూడా స్పందించింది. ఈ సినిమా విషయంలో సెన్సార్ తీరు హాస్యాస్పదంగా ఉందని పేర్కొంది. ఆ పేరును చిత్రంలో ఎన్నో డైలాగుల్లో ఉపయోగిస్తారని ఇప్పుడు మార్చుకోవడం ఎలా కుదురుతుందంటూ సెన్సార్ తీరును ఖండించింది. థ్రిల్లర్ కథాంశంతో ఈ చిత్రం రూపొందింది. సత్యం ఎప్పటికైనా విజయం సాధిస్తుందనేది ఉప శీర్షిక. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహించారు. ఇందులో జానకిగా అనుపమ కనిపించనున్నారు. లాయర్‌గా ప్రముఖ నటుడు సురేశ్ గోపి నటించారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి సర్టిఫికెట్ జారీ చేయడంలో జాప్యాన్ని వ్యతిరేకిస్తూ నిర్మాతలు కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

'ఆ వ్యక్తితో మాకు సంబంధం లేదు..'

ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ తాజాగా ఓ ప్రకటన విడుదల చేసింది. దాని ప్రకారం, 'ఒక గుర్తు తెలియని వ్యక్తి మా కంపెనీ ప్రతినిధినని చెప్పుకుంటూ నటీమణులను వారి ప్రతినిధులను కలిసి ఫ్రాడ్ ఆఫర్లు ఇస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. మేము ఒకటే చెప్పాలనుకుంటున్నాం: సదరు వ్యక్తికి యూవీ క్రియేషన్స్ సంస్థకు ఎలాంటి సంబంధం లేదు. ఎలాంటి అధికారిక సమాచారం అయినా లేదా కాస్టింగ్ సంబంధిత ప్రక్రియ అయినా ఉంటే, కచ్చితంగా అధికారిక ఛానెల్ ద్వారా మాత్రమే చేస్తాం. నిజంగా మా సంస్థకు నటీమణులు అవసరమైతే, జెన్యూన్ ఇండస్ట్రీ సోర్సెస్ ద్వారా మాత్రమే ఆ సమాచారాన్ని షేర్ చేస్తాం. మా పేరును, బ్రాండ్‌ను మిస్యూజ్ చేస్తున్న ఈ వ్యవహారంపై మేము సీరియస్‌గా ఉన్నాం' అంటూ హెచ్చరిక జారీ చేసింది.

uv creations

PRESS NOTE

IT HAS COME TO OUR ATTENTION THAT AN UNKNOWN INDIVIDUAL IS FALSELY CLAIMING TO BE ASSOCIATED WITH UV CREATIONS & IS APPROACHING ACTRESSES AND THEIR REPRESENTATIVES WITH FRAUDULENT OFFERS UNDER OUR NAME.

WE WOULD LIKE TO CLARIFY THAT UV CREATIONS HAS NO CONNECTION WHAT SOEVER WITH THIS PERSON OR THEIR ACTIVITIES.ANY OFFICIAL COMMUNICATION OR CASTING-RELATED PROCESSES FROM UV CREATIONS WILL ONLY BE DONE THROUGH PROPER AND VERIFIABLE CHANNELS.

WE REQUEST EVERYONE IN THE INDUSTRY TO STAY CAUTIOUS AND VERIFY THE AUTHENTICITY OF SUCH CLAIMS BEFORE ENGAGING FURTHER. IF UV CREATIONS HAS ANY REQUIREMENTS OR CASTING CALLS, THEY WILL BE COMMUNICATED FORMALLY AND THROUGH TRUSTED INDUSTRY SOURCES ONLY.

WE STRONGLY CONDEMN THIS MISUSE OF OUR NAME AND BRAND AND ARE ACTIVELY LOOKING INTO THE MATTER.

TEAM UV CREATIONS

వారెవ్వా.. శుభ్‌మన్

శుభ్‌మన్(269; 387బంతుల్లో 30ఫోర్లు, 3సిక్సర్లు

ఇంగ్లండ్ గడ్డపై డబుల్ సెంచరీ కొట్టిన తొలి కెప్టెన్ • ఇండియా 587/10

బర్మింగ్‌హామ్: ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో భారత జట్టు భారీస్కోర్ నమోదు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(269) రికార్డు డబుల్ సెంచరీకి తోడు ఆల్‌రౌండర్లు జడేజా(89), సుందర్(42) బ్యాటింగ్‌లో రాణించారు. దీంతో భారతజట్టు తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగులకు ఆలౌటైంది. గురువారం రెండో సెషన్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌లో రాణించి 250 పరుగుల మార్క్ అందుకున్నాడు. లంచ్‌కు ముందు రవీంద్ర జడేజా(89) ఔటవ్వగా.. టీ విరామానికి ముందు వాషింగ్టన్ సుందర్ ఔటయ్యాడు. బషీర్, టంగ్ బౌలింగ్‌లో కళాత్మక షాట్లతో అలరించిన సుందర్.. అర్ధ శతకానికి ముందు జో-రూట్ ఓవర్లో బౌల్డ్ అయ్యాడు. దాంతో 558 పరుగుల వద్ద టీమిండియా ఏడో వికెట్ పడింది. రెండోరోజు టీ విరామ సమయానికి భారతజట్టు 7వికెట్ల నష్టానికి 565పరుగులు చేసింది. ఆ తర్వాత ఆకాశ్ దీప్ క్రీజులోకి వచ్చిన తర్వాత అంపైర్లు టీ బ్రేక్ ప్రకటించారు. ఏడో వికెట్‌కు అతడు సుందర్‌తో కలిసి విలువైన 144 పరుగులు జోడించాడు. టీ విరామ సమయానికి భారతజట్టు 141 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 565పరుగులు చేసింది. చివర్లో బషీర్ బౌలింగ్‌లో సిరాజ్ ఔటవ్వడంతో భారత ఇన్నింగ్స్ ముగిసింది. భారతజట్టు చివరి మూడు వికెట్లను 13పరుగుల్లో కోల్పోయింది. ఇంగ్లండ్ బౌలర్లు బషీర్‌కు మూడు, వోక్స్, టంగ్‌కు రెండేసి, కర్సే, స్టోక్స్, రూట్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ జట్టు రెండోరోజు ఆట నిలిచే సమయానికి 3వికెట్ల నష్టానికి 77 పరుగులు చేసింది. రూట్(18), బ్రూక్(30) క్రీజ్‌లో ఉన్నారు.

టెస్టుల్లో 250కు పైగా పరుగులు కొట్టిన భారత బ్యాటర్లు...

309 : వీరేంద్ర సెహ్వాగ్(పాకిస్తాన్‌పై, ముల్తాన్‌లో 2004)
270 : రాహుల్ ద్రావిడ్(పాకిస్తాన్‌పై, రావల్పిండిలో 2004)
269 : శుభ్‌మన్ గిల్(ఇంగ్లండ్‌పై, ఎడ్జ్‌బాస్టన్‌లో 2025)
254 : వీరేంద్ర సెహ్వాగ్(పాకిస్తాన్‌పై, లాహోర్‌లో 2006)

స్కోర్‌బోర్డు...

ఇండియా తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)స్మిత్ (బి)స్టోక్స్ 87, కెఎల్ రాహుల్ (బి)క్రిస్ వోక్స్ 2, కరణ్ నాయర్ (సి)బ్రూక్ (బి)కర్సే 31, శుభ్‌మన్ గిల్ (సి)పోప్ (బి)టంగ్ 269, పంత్ (సి)క్రాలే (బి)బషీర్ 25, నితీశ్ కుమార్ రెడ్డి (బి)క్రిస్ వోక్స్ 1, రవీంద్ర జడేజా (సి)స్మిత్ (బి)టంగ్ 89, వాషింగ్టన్ సుందర్ (బి)రూట్ 42, ఆకాశ్ దీప్ (సి)డకెట్ (బి)బషీర్ 6, సిరాజ్ (స్టంప్)స్మిత్ (బి)బషీర్ 8, ప్రసిధ్ కృష్ణ (నాటౌట్) 5, అదనం 22. (151ఓవర్లలో ఆలౌట్) 587పరుగులు. **వికెట్ల పతనం:** 1/15, 2/55, 3/161, 4/208, 5/211, 6/414, 7/558, 8/574, 9/574 **బౌలింగ్:** వోక్స్ 25-6-81-2, కర్సే 24-3-83-1, టంగ్ 28-2-119-2, స్టోక్స్ 19-0-74-1, బషీర్ 45-2-167-3, రూట్ 5-0-20-1, బ్రూక్ 5-0-31-0.

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: క్రాలే (సి)కరణ్ నాయర్ (బి)సిరాజ్ 19, డకెట్ (సి)గిల్ (బి)ఆకాశ్‌దీప్ 0, పోప్ (సి)రాహుల్ (బి)ఆకాశ్ దీప్ 0, రూట్ (బ్యాటింగ్) 18, బ్రూక్ (బ్యాటింగ్) 30, అదనం 10. (20 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 77 పరుగులు.

వికెట్ల పతనం: 1/13, 2/13, 3/25

బౌలింగ్: ఆకాశ్ 7-1-36-2, సిరాజ్ 7-2-21-1, ప్రసిధ్ 3-0-11-0, నితీశ్ 1-0-1-0, జడేజా 4-0-4-0.

మూడోరౌండ్‌కు జకోవిచ్, డి-మినర్

- వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

లండన్: వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో 24 గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల విజేత, సెర్బియాకు చెందిన నొవాక్ జకోవిచ్ మూడోరౌండ్‌లోకి దూసుకెళ్లాడు. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీలో జకోవిచ్ 6-3, 6-2, 6-0తో బ్రిటన్‌కు చెందిన ఇవాన్స్‌పై విజయం సాధించాడు. ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్ కేవలం రెండుగంటల్లోపే ముగిసింది. ఇక ఆస్ట్రేలియాకు చెందిన 11వ సీడ్ డి-మినర్ 4-6, 6-2, 6-4, 6-0తో కజక్(ఫ్రాన్స్)ను చిత్తుచేశాడు. ఇతర పోటీల్లో 15వ సీడ్, మెన్సిక్(చెక్) 6-3, 3-6, 6-4, 7-6(7-4)తో గోరిన్(అమెరికా)ను, 22వ సీడ్ కోబలి(ఇటలీ) 6-1, 7-6(8-6), 6-2తో స్థానిక ఆటగాడు పిన్నింగ్టన్‌ను చిత్తుచేసి మూడోరౌండ్‌కు చేరారు. ఇక స్పెయిన్‌కు చెందిన మార్టినేజ్7-5, 7-5, 7-6(8-6)తో నవానో(అర్జెంటీనా)పై గెలుపొందగా.. ఐదుసెట్ల హోరాహోరీ పోరులో 21వ సీడ్ చెక్ రిపబ్లిక్‌కు చెందిన మఛక్ పరాజయాన్ని చవిచూశాడు. రెండోరౌండ్‌లో మఛక్‌పై అన్‌సీడెడ్ డెన్మార్క్‌కు చెందిన హోల్మ్‌గ్రీన్ 6-7(5-7), 7-6(10-8), 7-6(7-5), 5-7, 6-7(5-10)తో విజయం సాధించాడు.

మూడోరౌండ్‌కు రైబకినా, అలెగ్జాండ్రోవా

ఇక మహిళల సింగిల్స్ మూడోరౌండ్‌లోకి 11వ సీడ్, కజకిస్తాన్‌కు చెందిన రైబకినా, రష్యాకు చెందిన అలెగ్జాండ్రోవా ప్రవేశించారు. రౌండోరౌండ్‌లో రైబకినా 6-3, 6-4తో గ్రీక్‌కు చెందిన సక్కారిపై, 18వ సీడ్, అలెగ్జాండ్రోవా 6-4, 6-2తో లామెన్స్(నెదర్లాండ్స్)పై విజయం సాధించారు. అమెరికాకు చెందిన 10వ సీడ్ ఎమ్మా నవార్రో ప్రవేశించింది. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీలో నవార్రో 6-1, 6-2తో కుడెమటోవా(రష్యా)పై వరుససెట్లలో విజయం సాధించింది. ఇక 7వ సీడ్ ఆండ్రీవా(రష్యా) 6-1, 7-6(7-4)తో ఇటలీకి చెందిన బ్రైంజెట్టిని ఓడించి మూడోరౌండ్‌కు చేరారు.

రెండోరౌండ్‌కు బాలాజీ జంట

పురుషుల డబుల్స్‌లో భారత్‌కు మరో శుభవార్త. ఎన్. బాలాజీ జంట తొలిరౌండ్‌లో విజయం సాధించి రెండోరౌండ్‌కు చేరారు. గురువారం జరిగిన తొలిరౌండ్ పోటీలో ఎన్. బాలాజీ-రెయాస్(మెక్సికో) జంట 6-4, 6-4తో అమెరికాకు చెందిన టియాన్-కొవెన్సివిక్‌ను ఓడించారు. బుధవారం జరిగిన డబుల్స్‌లో ఆర్.బొల్లిపల్లి, యూకీ బాంబ్రీ జోడీలు తొలిరౌండ్‌లో గెలిచి రెండోరౌండ్‌కు చేరగా.. రోహన్ బొప్పన్న తొలిరౌండ్‌లోనే ఓటమిపాలైన సంగతి తెలిసిందే.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68